అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :270 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ శుక్రవారం- 10 - ఏప్రిల్ - 2026

## మావిగన్ కామెడీ అయిపోయింది... ఆ పేరు చెప్పగానే జనాలు నవ్వుకుంటున్నారు



జగన్ ప్రతిపాదించిన 'మావిగన్' అంశంపై అనిత వ్యంగ్యంగా స్పందించారు.

గత ప్రభుత్వం అభివృద్ధి కంటే మాటలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చిందని, కనీసం ఒక ఫైర్ ఇంజిన్ కూడా కొనుగోలు చేయలేనంతగా ప్రజా భద్రతను నిర్లక్ష్యం చేశారని ఆమె ఆరోపించారు.

అమరావతి : ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత వైసీపీపై మరోసారి విమర్శనాస్త్రాలు సంధించారు. ఏలూరులో నూతనంగా నిర్మించిన మహిళా పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ, గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. జగన్ ప్రతిపాదించిన 'మావిగన్' అంశంపై అనిత వ్యంగ్యంగా స్పందించారు. మిగతా..2లో

## జీవన్ రెడ్డిపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అసహనం



భవిష్యత్తులో ఈ రెండు పార్టీలు కలిసిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు.

జీవన్ రెడ్డిపై ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అసహనం వ్యక్తం చేశారు.

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీకి కొన్నిరోజుల క్రితం రాజీనామా చేసిన సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డిపై ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు చేయడాన్ని తప్పుబట్టారు. ముఖ్యమంత్రిపై విమర్శలు జీవన్ రెడ్డికి సరికాదని అన్నారు. ఎమ్మెల్యేలందరూ మిగతా..2లో

## తమ మంత్రి కంపెనీలో అవినీతి జరిగిందని ముఖ్యమంత్రే చెప్పారు



2

- తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై హరీశ్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.
- నాదర్‌గుల్ భూముల వ్యవహారం గురించి మాట్లాడుతూ, రెండున్నరేళ్లుగా ఆ భూమిని ఎందుకు స్వాధీనం చేసుకోలేదని ప్రశ్నించారు.

హైదరాబాద్: తమ మంత్రి కంపెనీలో జరిగిన అవినీతిని తమ అధికారులే గుర్తుపట్టారని అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా చెప్పారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై హరీశ్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అనుమతులు లేకుండానే నడుపుతున్నారని రాఘవ కన్ స్ట్రక్షన్స్‌కు అధికారులు నోటీసులు ఇచ్చారని గుర్తు చేశారు.

## విద్యార్థులకు గుడ్ న్యూస్..
# మరో పథకానికి ప్రభుత్వం శ్రీకారం..!

- కేసీఆర్ హయాంలోని పదేళ్లు వనరులు దోపిడీకి గురికావటం వల్ల తెలంగాణలో అభివృద్ధి జరగలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు.
- విద్య ద్వారానే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు.



ఖమ్మం జిల్లా, ఏప్రిల్ 9 : కేసీఆర్ హయాంలోని పదేళ్లు వనరులు దోపిడీకి గురికావటం వల్ల తెలంగాణలో అభివృద్ధి జరగలేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. విద్య ద్వారానే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. ఈరోజు(గురువారం) ఎర్రుపాలెంలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు.

### అక్షరమే ఆయుధంగా ప్రతి విద్యార్థి ఎదగాలి..

ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. అక్షరమే ఆయుధంగా ప్రతి విద్యార్థి ఎదగాలని ఆకాంక్షించారు. జూన్ 2వ తేదీ నుంచి విద్యార్థులకు అల్పాహార పథకం అమల్లోకి తీసుకువస్తామని తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తామని వివరించారు. మిగతా..2లో

## ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన..
## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం..

- మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం సీతంపేటలో మంత్రి సీతక్క పర్యటించారు.
- అనంతరం స్థానిక రైతులతో మాట్లాడారు. వారి కోరిక మేరకు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.



2

మహబూబాబాద్: జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలపై ఏబీఎన్ ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనాలపై తెలంగాణ ప్రభుత్వం స్పందించింది. ఈ మేరకు గార్ల మండలం సీతంపేటలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంత్రి సీతక్క ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో రైతులు దోపిడీకి గురవుతున్నారని బుధవారం నాడు ఏబీఎన్ ఆంధ్రజ్యోతిలో కథనాలు ప్రసారం అయ్యాయి. విషయం కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి వెళ్లడంతో కొనుగోలు కేంద్రాలపై ఫోకస్ పెట్టారు. ఈ మేరకు మంత్రి సీతక్క రంగంలోకి దిగారు. ఇవాళ(గురువారం) మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం సీతంపేటలో సీతక్క పర్యటించారు. అనంతరం స్థానిక రైతులతో మాట్లాడారు. వారి కోరిక మేరకు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. మొక్కజొన్నలు ప్రైవేట్ దళారీలకు విక్రయించి మోసపోవద్దని ఈ సందర్భంగా రైతులకు మంత్రి సీతక్క వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం క్వింటాకు రూ.2,400 గిట్టుబాటు ధర కల్పించిందని తెలిపారు. మొక్కజొన్న రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని విజ్ఞప్తి చేశారు.

## నారీశక్తిని బలోపేతం చేద్దాం
## మహిళా రిజర్వేషన్ బిల్లుపై ప్రధాని మోదీ

- ఏప్రిల్ 16 నుంచి చారిత్రక పార్లమెంటు సెషన్
- లోక్‌సభ, అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు-బ్లాగ్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు
- ప్రభుత్వ, పార్టీలు, వ్యక్తులకు అతీతంగా సహకరించాలి



ఢిల్లి : నారీశక్తిని బలోపేతం చేద్దాం అంటూ తన అధికారిక వెబ్‌సైట్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ గురువారం ఒక బ్లాగ్ చేశారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే చట్టాన్ని త్వరితగతిన అమల్లోకి తెచ్చేందుకు ఉద్దేశించిన బిల్లు ఆమోదానికి ఏప్రిల్ 16 నుంచి చారిత్రక పార్లమెంటు సెషన్ జరగబోతోందని ఆయన తెలిపారు. మూడు రోజుల పాటు (ఏప్రిల్ 18 వరకు) ఈ సెషన్ వేదికగా చేయనున్న శాసనపరమైన ప్రక్రియల గురించి ఎంత చెప్పినా తక్కువేనన్నారు. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే నారీశక్తి వందన్ అధినియం (106వ రాజ్యాంగ సవరణ చట్టం - 2023) కోట్లాది భారతీయ వనితల ఆకాంక్షలకు ప్రతిరూపమని మోదీ అభివర్ణించారు. మహిళలు పురోగమిస్తేనే సమాజం పురోగమిస్తుందనే భారతీయ నాగరికతా స్ఫూర్తికి ఎప్పటినుంచో మార్గదర్శకంగా ఉన్న ఒక సూత్రానికి ఈ చట్టం ప్రతీకగా నిలుస్తుందన్నారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని త్వరితగతిన మిగతా..2లో

## ఎన్నికల బరిలో మమతా బెనర్జీ..



2

- ★ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భవానీ పూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న మమతా బెనర్జీ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు.
- ★ మమతా బెనర్జీ సమర్పించిన అఫిడవిట్‌లో ఆస్తి వివరాలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి.

ఢిల్లి :మమతా బెనర్జీ పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్ ముఖ్యమంత్రిగా దాదాపు పదిహేనేళ్లుగా కొనసాగుతున్నారు. పశ్చిమ బెంగాల్‌లో ఆమెను అందరూ 'దీదీ' అని పిలుస్తారు.

## సీట్లు పెంచకుండా మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి'
# కేంద్రానికి స్టాలిన్ డిమాండ్

- మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు కోసం 2011 జనాభా లెక్కల ఆధారంగా డీలిమిటేషన్ జరిగితే ఉత్తర భారత రాష్ట్రాల సీట్లు దాదాపు రెట్టింపు అవుతాయని ఆందోళన



ఢిల్లి : లోక్‌సభలో సీట్ల సంఖ్యను పెంచడానికి ప్రతిపాదించిన డీలిమిటేషన్ ప్రక్రియను తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీవ్రంగా ఖండించారు. దీనిని అధికార పునర్ నిర్మాణంగా అభివర్ణించిన ఆయన, నారీ శక్తి వందన అధినియంపైనా స్పందించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు కోసం 2011 జనాభా లెక్కల ఆధారంగా డీలిమిటేషన్ జరిగితే, ఉత్తర భారత రాష్ట్రాల సీట్లు దాదాపు రెట్టింపు అవుతాయని ఆరోపించారు. అయితే, అదే సమయంలో లోక్‌సభలో దక్షిణ భారత రాష్ట్రాల వాటా సుమారు 24 శాతంగా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. లోక్‌సభలో మహిళా రిజర్వేషన్‌కు డీఎంకే వ్యతిరేకం కాదని, అయితే సభలో సీట్లను పెంచకుండా ఈ చట్టాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. "ఇది సంస్కరణ కాదు, అధికారాన్ని పునర్నిర్మించడమే. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్ డీఏ ప్రభుత్వం పార్లమెంటు పునాదులను క్రమపద్ధతిలో నాశనం చేస్తోంది. చర్చలకు, జవాబుదారీతనానికి ఒక చైతన్యవంతమైన వేదికగా ఉండాల్సిన పార్లమెంటు, తమ ప్రజల తరఫున మాట్లాడటానికి సభ్యులకు కనీసం సరైన సమయం కూడా లభించడంలేదు. సీట్లను పెంచాలన్న ఈ ప్రతిపాదన ' మిగతా..2లో

## వైఎస్ మరణం వెనుక జగన్ హస్తం ఉందని అప్పట్లో బొత్సనే చెప్పారు



2

- వైఎస్ చనిపోయిన సమయానికి ఎక్కడున్నారో జగన్ చెప్పాలి
- వైఎస్ చనిపోయారని తెలియకముందే జగన్ సంతకాలు సేకరించారు
- వైఎస్ మరణంపై చాలామంది అనుమానాలు వ్యక్తం చేశారు
- జగన్ పై నిప్పులు చెరిగిన అచ్చెన్నాయుడు

## సామాన్య ప్రజల ఆస్తులకు భద్రతే లక్ష్యం
# అందుకే కొత్త పాసు పుస్తకాలు ఇస్తున్నాం

- జూలై నాటికి 9 లక్షల పాస్ పుస్తకాలు ఇస్తామన్న సీఎం
- అవినీతి లేకుండా పట్టాదారు పాస్ పుస్తకం ఇవ్వాలని, ఎవరూ ట్యాంపర్ చేయకుండా బ్లాక్ చైన్ టెక్నాలజీ తీసుకువచ్చామన్న సీఎం



అమరావతి : భూమి అనేది కేవలం ఆస్తి మాత్రమే కాదని అది జీవనాధారం, భద్రత, గౌరవమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సామాన్య ప్రజల ఆస్తులకు భద్రత ఇవ్వాలనే లక్ష్యంతోనే పట్టాదారు పాసు పుస్తకాలు ఇస్తున్నట్లు బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గంలోని సూరేపల్లిలో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికే ఇక్కడకు వచ్చినట్లు చంద్రబాబు తెలిపారు. మీ సంతోషంతో నా జన్మ ధన్యమైంది: పట్టాదారు పాస్‌పుస్తకం తమ చేతికందినప్పుడు ప్రజల్లో కలిగిన సంతోషం చూసి జన్మ ధన్యమైందని సీఎం అన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రం ఎంత విధ్వంసం అవ్వాలో అంత అయిందని, వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకండా పోయిందని ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. మిగతా..2లో

## దేశాన్ని నడిపించే వారే నిజమైన హీరోలు
## వ్యవస్థలను మార్చే శక్తిగా యువత ఎదగాలి

- ★ ఏయూ శతాబ్ది ఉత్సవ మెగాఫెస్ట్‌కు ముఖ్య అతిథిగా హాజరైన పవన్
- ★ వ్యవస్థలను మార్చే శక్తిగా యువత ఎదగాలని పిలుపు
- ★ విద్యార్థులను ఎదుర్కోవడం కష్టమన్న పవన్



అమరావతి : వ్యవస్థలను మార్చే శక్తిగా యువత ఎదగాలని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. ఏయూ శతాబ్ది ఉత్సవ మెగాఫెస్ట్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాజకీయంగా సరిగ్గా లేకపోతే తననైనా పక్కనపెట్టాలని సూచించారు. వైజ్ఞానికంగా, మేధోపరంగా దేశాన్ని అభివృద్ధిపథంలో నడిపించిన మహనీయులనే నిజమైన హీరోలుగా యువత గుర్తించాలని పవన్ కల్యాణ్ సూచించారు. మిగతా..2లో

విజేత



**మొదటి పేజి తరువాయి**

## సామాన్య ప్రజల ఆస్తులకు భద్రతే లక్ష్యం
# అందుకే కొత్త పాసు పుస్తకాలు ఇస్తున్నాం

రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులతో 23 లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. జగన్ పాలనలో వ్యవస్థలు గాడి తప్పాయన్న సీఎం వాటిని ఇప్పుడు కూటమి ప్రభుత్వం దారిలో పెడుతూ వస్తుందన్నారు. జూలై నాటికి 9 లక్షల పాస్ పుస్తకాలు: గత ప్రభుత్వంలో నాయకులు ప్రజల భూమిపై కన్నేశారని మండిపడ్డారు. ప్రతి గ్రామంలో, ప్రతి ఇంట్లో భూ వివాదాలకు తెరలేపారని, పట్టా పుస్తకంపైన జగన్ ఫొటో వేసుకున్నారని గుర్తు చేశారు. ఆస్తి మీదైతే- ఫొటో ఆయనది ఉండేదని అన్నారు. గత పాలకులు చేసిన అక్రమాలు, పాపాలు ఇప్పటికీ ఇంకా వెంటాడుతున్నాయని చంద్రబాబు పేర్కొన్నారు. గత పాలకులు చేసిన పనులు చూస్తే మతిపోయిందని, నూటికి 90 శాతం రెవెన్యూ సమస్యలపైనే అర్జీలు వచ్చేవని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మీకు భూ హక్కు ఇచ్చే బాధ్యత తీసుకోవాలని అప్పుడే సంకల్పించినట్లు చంద్రబాబు తెలిపారు. 1.12 కోట్ల పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చే బాధ్యత తీసుకుంటానన్నారు. 16,816 గ్రామాలు రీ సర్వే చేయాలన్నారు. ఇప్పటికే 21.23 లక్షల కొత్త పాస్ పుస్తకాలు ప్రజలకు ఇచ్చామని తెలిపారు. జూలై నాటికి 9 లక్షల పాస్ పుస్తకాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇంకా 80 లక్షల పాస్ పుస్తకాలు ఇవ్వాలని చంద్రబాబు వివరించారు. 'మీకు ఇచ్చే పాస్ పుస్తకాలను ఎవరూ తారుమారు చేయలేరు. కరెన్సీకి వాడే సాంకేతికతే పట్టాదారు పాస్ పుస్తకాలకు వాడాం. మీ ముందు సర్వే చేయించి రికార్డు చేస్తాం. ఈకేవైసీ చేశాకే పట్టాదారు పాస్ పుస్తకం ఇస్తాం. భూ యజమాని సమక్షంలో మొత్తం ప్రక్రియ నిర్వహిస్తున్నాం. రూపాయి కూడా అవినీతి లేకుండా పాస్ పుస్తకాలు ఇవ్వాలనేది నా ఆలోచన. రికార్డులు ట్యాంపర్ కాకుండా బ్లాక్ చైన్ టెక్నాలజీ తెచ్చాం. పుస్తకాలపై క్యూఆర్ కోడ్ ఇచ్చాం. మీ భూమి వేరే ఎవరూ రిజిస్ట్రేషన్ చేసుకోకుండా రికార్డులకు డిజిటల్ లాక్ చేసుకునే అవకాశం కల్పించాం. భూ సమస్యలకు శాశ్వతంగా పరిష్కారం చూపిస్తున్నాం.

## మావిగన్ కామెడీ అయిపోయింది...
# ఆ పేరు చెప్పగానే జనాలు నవ్వుకుంటున్నారు

"మావిగన్ పేరు పెద్ద కామెడీ అయిపోయింది. ఆ పేరు ఎత్తితేనే ప్రజలు నవ్వుకుంటున్నారు" అని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం అభివృద్ధి కంటే మాటలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చిందని, కనీసం ఒక ఫైర్ ఇంజిన్ కూడా కొనుగోలు చేయలేనంతగా ప్రజా భద్రతను నిర్లక్ష్యం చేశారని ఆమె ఆరోపించారు. గతంలో అవగాహన లేని నాయకులు ఇష్టానుసారం వ్యవహరించి కోర్టుల నుంచి చివాట్లు తిన్నారని, కానీ కూటమి ప్రభుత్వం మోదీ, చంద్రబాబు, పవన్ మార్గదర్శకత్వంలో విజ్ఞతతో నిర్ణయాలు తీసుకుంటోందని చెప్పారు. రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థను అత్యాధునికీకరించి, మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. తప్పు చేసిన వారు ఎవరైనా చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగంగానే కొత్త మహిళా పోలీస్ స్టేషన్లను అందుబాటులోకి తెస్తున్నామని తెలిపారు. ఏలూరులో ఈ కొత్త పోలీస్ స్టేషన్ ప్రారంభించడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు గుడ్ న్యూస్..
# మరో పథకానికి ప్రభుత్వం శ్రీకారం..!

ప్రతి బిడ్డకు ఉచితంగా మెరుగైన విద్య అందిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో 100 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు శ్రీకారం చుడతామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

### రైతాంగాన్ని ఆదుకునేందుకు కృషి..

మధిర నియోజకవర్గ రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్నెస్పీ ఆయకట్టు పరిధిలో చివరి భూములకు సాగునీరు అందించాలన్నదే తన సంకల్పమని తెలిపారు. రూ.36 కోట్లతో కట్టలేరు కాలువల మరమ్మతులను చేపట్టామని అన్నారు. ఎన్నెస్పీ కెనాల్ మూడవ జోన్ పరిధిలో ఉన్న భూములను రెండవ జోన్ కిందకు తీసుకువచ్చి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందజేస్తున్నామని వివరించారు. బీఆర్ఎస్ హయాంలో సీతారామ ప్రాజెక్టును గాలికొదిలేశారని ఆరోపించారు.

### సీతారామకు నిధులు కేటాయించాం..

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సీతారామకు నిధులు కేటాయించి పనులు పూర్తి చేయిస్తున్నామని స్పష్టం చేశారు. వ్యవసాయం, పరిశ్రమలు, విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ తీసుకువస్తున్నామని.. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం జరుగుతోందన్నారు. మధిర నియోజకవర్గంలో రహదారుల నిర్మాణం జరుగుతోందని చెప్పారు. కట్టలేరు ప్రాజెక్టు పనులను శరవేగంగా పూర్తి చేయాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు.

## ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన..
# మెక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం..

కొనుగోలు కేంద్రాలను అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క కోరారు. ఒక్క ఎకరాకు 25 క్వింటాలు మాత్రమే కొనుగోలు కాకుండా 50 క్వింటాలు పండించినా ప్రభుత్వమే కొనుగోలు చేసే విధంగా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని మంత్రి హామీ ఇచ్చారు. రైతులు ఇబ్బంది పడకుండా పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని మంత్రి సీతక్క భరోసా ఇచ్చారు.

## తమ మంత్రి కంపెనీలో
# అవినీతి జరిగిందని ముఖ్యమంత్రే చెప్పారు

పొంగులేటికి చెందిన ఈ కంపెనీలో అవినీతి జరిగిందని సీఎం చెప్పడం, అధికారులు నోటీసులు ఇవ్వడం తప్పా లేక తన కంపెనీపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పింది తప్పా అని ప్రశ్నించారు. నాలుగు శాఖలకు చెందిన అధికారులు ఈ కంపెనీకి మూడుసార్లు నోటీసులు ఇచ్చారని తెలిపారు. తన కంపెనీ విషయంలో ముఖ్యమంత్రి తప్పు చెప్పారని సభలోనే పొంగులేటి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. ఆయన పొంగులేటి కాదని, పొంగు'లూటీ' అని ఎద్దేవా చేశారు. నాదర్‌గుల్ భూముల వ్యవహారం గురించి మాట్లాడుతూ, రెండున్నరేళ్లుగా ఆ భూమిని ఎందుకు స్వాధీనం చేసుకోలేదని ప్రశ్నించారు. అది ప్రభుత్వ భూమి అయితే స్వాధీనం చేసుకోకుండా హైడ్రా ఏం చేస్తోందని నిలదీశారు. హైడ్రా కేవలం పేదల ఇళ్ల పైకి మాత్రమే వెళుతుందా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## జీవన్ రెడ్డిపై టీపీసీసీ చీఫ్
# మహేశ్ కుమార్ గౌడ్ అసహనం

కలిసి ఆయనను ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారని తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి ఇప్పుడు చేపడుతున్న పద్ధతికి తాము వ్యతిరేకమని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. జనాభా ఆధారంగా పునర్విభజన చేస్తే దక్షిణ భారతదేశం నష్టపోతుందని అన్నారు. దక్షిణ భారతదేశానికి అన్యాయం జరగకూడదనే తాము వ్యతిరేకిస్తున్నామని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు వేర్వేరు కాదని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఈ రెండు పార్టీలు కలిసిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై చేస్తున్న విమర్శలకు ఆధారాలు ఉంటే హరీశ్ రావు చూపించాలని డిమాండ్ చేశారు. తాము చర్చకు సిద్ధమని సవాల్ చేశారు.

స్త్రీలనే కాదు- పురుషులను కూడా అనుమతించని ఆలయాలున్నాయి

శబరిమల అంశంపై సుప్రీంకోర్టులో మూడో రోజు కొనసాగుతోన్న విచారణ

కేంద్రం తరపున వాదనలు సమర్పించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా- దేశంలోని కొన్ని ఆలయాల్లో పురుషులకు అనుమతి లేదని పేర్కొన్న కేంద్రం శబరిమల ఆలయంలో 10 నుంచి 50 ఏళ్ల వయస్సు మహిళల ప్రవేశంపై ఉన్న ఆంక్షలను కేంద్రం గట్టిగా సమర్థించింది. 2018 నాటి సుప్రీంకోర్టు తీర్పు పురుషులు ఉన్నతులని, మహిళలు తక్కువ స్థాయి వారన్న ఆపోహ ఆధారంగా ఇచ్చినట్లు అభిప్రాయపడింది. ఇది కేవలం మతపరమైన విశ్వాసాలకు సంబంధించిన విషయమని స్పష్టం చేసింది. వివిధ మతపరమైన ప్రదేశాల్లో మహిళల పట్ల వివక్షకు సంబంధించిన పిటిషన్లపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని తొమ్మిది మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం గురువారం కూడా విచారణ చేపట్టింది. కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, అదనపు సొలిసిటర్ జనరల్ కేఎం నటరాజ్ వాదనలు వినిపించారు.

పురుషులకు కూడా ఆంక్షలు : తుషార్ మెహతా

దేశంలో పలు ఆలయాల్లో పురుషులకు సైతం అనుమతి లేదని తుషార్ మెహతా తెలిపారు. అందుకు సంబంధించిన వివరాలను లిఖితపూర్వకంగా రాజ్యాంగ ధర్మాసనానికి సమర్పించారు. మన దేశంలో పురుషులకు ప్రవేశం లేని ఆలయాలు కూడా ఉన్నాయని, దేవి భగవతి టెంపుల్స్ లో కొన్నేళ్లుగా ఇలాంటి ఆచారం కొనసాగుతోందని చెప్పారు. శతాబ్దాలుగా వస్తున్న ఆచారం ప్రకారం కేరళలోని కొట్టంకులంగర శ్రీ దేవి ఆలయంలో చమయవిళక్కు ఉత్సవం సందర్భంగా పురుషులు మహిళల్లా చీరకట్టుకుని వెళ్తారని తెలిపారు. ఈ అలంకరణలో ఇంట్లో మహిళలే వారికి సహాయం చేస్తారని పేర్కొన్నారు. మత విశ్వాసాలు పురుషుల కేంద్రకృతంగా లేదా మహిళా కేంద్రకృతంగా ఉన్నాయనే ప్రశ్న ఉత్పన్నం కాదని తుషార్ మెహతా వాదించారు. శబరిమల కేసులో ఇది భక్తుల విశ్వాసాలకు సంబంధించినదిగా చూడాలని తుషార్ మెహతా కోర్టుకు వివరించారు. రాజ్యాంగ నైతికత ఆధారంగా కాకుండా, మతవిశ్వాసాల ప్రాతిపదికన ఈ ఆచార వ్యవహారాలను చూడాలని అదనపు సొలిసిటర్ జనరన్ కేఎం నటరాజ్ వాదించారు.

'మతంలోని మూఢనమ్మకాలను గుర్తించే అధికారం ఉంది'

మతపరమైన ఆచారాల్లో ఏది మూఢనమ్మకమో, కాదో నిర్ణయించే అధికారం, హక్కు న్యాయస్థానానికి ఉందని బుధవారం సుప్రీంకోర్టు పేర్కొంది. న్యాయమూర్తులు చట్టం విషయంలో మాత్రమే నిపుణులు, మత విషయాల్లో కాదని తెలిపింది. న్యాయస్థానాలు మత ఆచారాల విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేవన్న

# దేశాన్ని నడిపించే వారే నిజమైన హీరోలు - వ్యవస్థలను మార్చే శక్తిగా యువత ఎదగాలి

**మొదటి పేజి తరువాయి**

విశాఖలో ఏయూ శతాబ్ది ఉత్సవాల మెగా కల్చరల్ ఫెస్ట్‌లో పవన్ ప్రసంగించారు. చదువులు పూర్తి చేసుకున్న యువత వ్యవస్థల్లో మార్పు తీసుకువచ్చే బలమైన శక్తిగా ఎదగాలని పిలుపునిచ్చారు. 'దేశాన్ని మార్చే భావితరాన్ని తీర్చిదిద్దాలనే లక్ష్యంతోనే నేను రాజకీయాల్లోకి వచ్చా. చరిత్ర చదివినప్పుడు, భగత్‌సింగ్ గురించి తెలుసుకున్నప్పుడు దేశం కోసం ఎంతమంది చనిపోయారో తెలుసుకుంటే మనకు స్వార్థంగా ఉండాలనిపించదు. చాలా బాధ్యతగా భావితరాల కోసం పని చేయాలి. అందరూ రాష్ట్రం ఏమైపోతుందోనని భయపడుతున్నప్పుడు ఇక్కడి బిడ్డల కోసం, చెల్లెమ్మల భవిష్యత్తు కోసం నిలబడ్డా. గెలుస్తామో, ఓడతామో తర్వాత విషయం పొలిటికల్‌గా పవన్ కల్యాణ్ సరిగా పని చేయకపోతే పక్కన పెట్టేయండి. యువత నేరుగా రాజకీయాల్లోకి రాకపోయినా ఒక భావజాలాన్ని పెంపొందించుకోవాలి. అది సక్రమంగా ఉండాలి. లేకపోతే ఒక తరమే నాశనమైపోతుంది. 1970,



1980ల్లో సాధ్యంకాని భావజాలాన్ని నమ్మి చాలా మంది అడవుల్లో చనిపోయారు. అది నాకు చాలా బాధ కలిగించింది. ఈ విషయం 2014లో అయితే చెప్పేవాణ్ని కాదు. ఇప్పుడు నలిగి, దెబ్బతిని మాట్లాడుతున్నా. మనం కలిసే వ్యక్తుల్లో అందరూ నచ్చకపోవచ్చు. వారిలో మంచినే తీసుకోండి'. -పవన్ కల్యాణ్ , ఉపముఖ్యమంత్రి అరాచక ప్రభుత్వాన్ని ఎదుర్కోవడం కన్నా విద్యార్థులను ఎదుర్కోవడమే కష్టమని పవన్ అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యార్థుల వద్ద తెలివి కాకుండా మనసే వాడతానన్నారు. దేశాన్ని మార్చే భావితరాన్ని తీర్చిదిద్దాలనే లక్ష్యంతోనే రాజకీయాల్లోకి వచ్చినట్లు పవన్ చెప్పారు. యువత నేరుగా రాజకీయాల్లోకి రాకపోయినా ఒక భావజాలాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. మన ఆలోచనలు, చర్యలే భవిష్యత్తును నిర్ణయిస్తాయి: దేశం ప్రధాని మోదీ నాయకత్వంలో వికసిత్ భారత్ లక్ష్యంతో వెళ్తుండగా, సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్రం కొత్త ఆవిష్కరణలు, ఆలోచనలతో పునర్నిర్మాణం దిశగా అడుగులు వేస్తుంని పవన్ అన్నారు. మన భవిష్యత్తును పరిస్థితులు కాదు, మన ఆలోచనలు, చర్యలే నిర్ణయిస్తాయన్నారు. యువత విజ్ఞానం, ఆలోచనలు సామాజిక సమస్యల పరిష్కార మార్గాలుగా రూపాంతరం చెందాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలను తిలకించిన ఆయన వారితో ఫొటోలు దిగారు. కార్యక్రమంలో ఏయూ వీసీ రాజశేఖర్, ఫెస్ట్ నిర్వాహకులు విజయ్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.


# వైఎస్ మరణం వెనుక జగన్ హస్తం ఉందని అప్పట్లో బొత్సనే చెప్పారు

**మొదటి పేజి తరువాయి**

అమరావతి : తండ్రి మరణం నిర్ధరణ కాకముందే సీఎం పదవి కోసం సంతకాలు సేకరించిన వ్యక్తి జగన్ అని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. తండ్రి మరణాన్ని సానుభూతిగా మార్చుకుని ఒక్క అవకాశం అంటూ రాష్ట్రాన్ని జగన్ విధ్వంసం చేశాడని దుయ్యబట్టారు. సీఎం పదవి కోసం బాబాయి వైఎస్ వివేకాను హత్యచేసిన విషయం చిన్నపిల్లాడిని అడిగినా చెబుతారన్నారు. జగన్ జైలులో ఉన్నప్పుడు తన చెల్లి పాదయాత్ర ఎలా చేసిందో చూశామన్నారు. పార్టీ కోసం కష్టపడిన చెల్లెలికి ఆస్తిని కూడా ఇవ్వకుండా బయటకు పంపేసిన పరిస్థితి చూశామని ధ్వజమెత్తారు.

### వైఎస్ మరణం వెనుక జగన్ హస్తం ఉందని అప్పట్లో బొత్సనే చెప్పారు: మంత్రి అచ్చెన్నాయుడు

వైఎస్ చనిపోయారని తెలియకముందే సంతకాలు : " ఒక్క అవకాశమంటూ రాష్ట్రాన్ని జగన్ విధ్వంసం చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయిన సమయానికి ఎక్కడున్నారో జగన్ చెప్పాలి. ఇతర రాష్ట్రాల్లో ఉండాల్సిన అవసరం జగన్‌కు ఎందుకో చెప్పాలి. వైఎస్ చనిపోయారని తెలియకముందే జగన్ సంతకాలు సేకరించారు. వైఎస్ మరణంపై చాలామంది అనుమానాలు వ్యక్తం చేశారు. వైఎస్ మరణం వెనుక జగన్ హస్తం ఉందని అప్పట్లో బొత్సనే చెప్పారు. రాజశేఖర్‌రెడ్డి మరణానికి జగన్ కారణమనే అనుమానం వస్తోంది. పదవి కోసం తల్లి, చెల్లి, బాబాయ్, ఎవరినీ జగన్ వదలరని అందరికీ తెలుసు. జగన్‌ను సీఎం చేసేందుకు ఆయన చెల్లి ఎంతో కష్టపడింది. కష్టపడిన చెల్లిని ఇంటి నుంచి బయటకు గెంటేశారు. చెల్లికి సమాన వాటా ఇవ్వాలని చెబితే తల్లినీ బయటకు పంపిన వ్యక్తి జగన్" అని మంత్రి అచ్చెన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. " వైఎస్ చనిపోయిన సమయంలో జగన్ ఎక్కడ ఉన్నారో చెప్పాలి. వైఎస్ ఆచూకీ తెలియక అందరూ ఆందోళన చెందుతుంటే సీఎం పదవి కోసం పాకులాడుతారా?. ఏం జరిగిందో నిర్ధారణ కాకముందే సీఎం పదవి కోసం సంతకాల సేకరణ చేస్తారా?. రిలయన్స్ ఏజెన్సీలపై దాడి చేయించారు, మళ్లీ అదే రిలయన్స్‌ను



మంచి చేసుకుని రాజ్యసభ స్థానాలిచ్చారు. చాలామంది సీనియర్ నాయకులు అనేక రకాలుగా మాట్లాడారు. వైఎస్ మృతి వెనుక జగన్ హస్తం ఉందని సాక్షాత్తూ బొత్సనే మాట్లాడారు. సభ్యసమాజంలో ఎవరూ ఇలాంటి పనిచేయరని అనుకున్నాం. ఒక సైకోకు పదవీ వ్యామోహం వస్తే, ఆ పదవి కోసం ఏమైనా చేస్తారు. తండ్రి మరణాన్ని సానుభూతిగా మలచుకొని ఎలా ప్రవర్తించారో చూశాం.

# నారీశక్తిని బలోపేతం చేద్దాం: మహిళా రిజర్వేషన్ బిల్లుపై ప్రధాని మోదీ

**మొదటి పేజి తరువాయి**

అమల్లోకి తెచ్చేందుకు ప్రభుత్వం, పార్టీలు, వ్యక్తులకు అతీతంగా ఐక్యతా భావనతో, బాధ్యతాయుత వైఖరితో సహకారాన్ని అందించాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు. నారీశక్తి బలోపేతానికి ఈ చట్టం అమలు అత్యవసరమని ఆయన చెప్పారు. దేశ ప్రయోజనాలు, భావితరాల బంగారు భవిష్యత్, ప్రజాస్వామిక - రాజ్యాంగ విలువల బలోపేతం కోసం మహిళా రిజర్వేషన్ బిల్లుకు పార్లమెంటు ఆమోదం అవసరమన్నారు. దేశ వికాసానికి దోహదపడే నారీశక్తిని బలోపేతం చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని మోదీ పేర్కొన్నారు. ఒక ప్రజాస్వామిక వ్యవస్థలోని నిజమైన బలం, కాలక్రమేణా పరిణామం చెంది మరింత సమ్మిళితం కాగల దాని సామర్థ్యంలోనే దాగి ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.

### మహిళల భాగస్వామ్యంతో జన జీవితాలు సుసంపన్నం

భారత జనాభాలో సగం మంది ఉన్న మహిళలు అందిస్తున్న సేవలు అపారమైనవని, అమూల్యమైనవని ప్రధాని కొనియాడారు. నేడు ప్రతీ రంగంలోనూ భారతీయ మహిళలు అద్భుతమైన విజయాలను సాధిస్తున్నారని తెలిపారు. సైన్స్ అండ్ టెక్నాలజీ నుంచి స్టార్టప్‌ల దాకా, క్రీడల నుంచి సాయుధ దళాల దాకా, సంగీతం నుంచి కళల దాకా భారతదేశ ప్రగతిలో మహిళలు అగ్రగామిగా నిలుస్తున్నారని మోదీ పేర్కొన్నారు. గత కొన్ని దశాబ్దాలలో భారతీయ మహిళలకు విద్యా వనరులు, ఆరోగ్య వసతులు, ఆర్థిక సదుపాయాలను పెద్దఎత్తున అందుబాటులోకి తెచ్చిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. వాటన్నింటి ఫలితంగా ఆర్థిక, సామాజిక వ్యవహారాల్లో మహిళల భాగస్వామ్యం చాలావరకు పెరిగిందన్నారు. కానీ రాజకీయాలు, చట్టసభల్లో మాత్రం మహిళల ప్రాతినిధ్యం జనాభాకు సరిసమాన స్థాయిలో లేకుండా పోవడం అనేది దురదృష్టకర అంశమని ప్రధాని తెలిపారు. ఒకవేళ ప్రభుత్వ పాలనలో, నిర్ణయాలలో మహిళల భాగస్వామ్యం పెరిగితే వారు తమ అనుభవాలు, ఆలోచనలతో జన జీవితాలను సుసంపన్నం



చేసి, పాలనలో నాణ్యతను పెంచుతారని మోదీ చెప్పారు.

### వాయిదా వద్దు- 2029 నుంచే అమలు

"2029లో జరగనున్న లోక్‌సభ, వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నుంచి మహిళా రిజర్వేషన్ బిల్లును అమల్లోకి తేవడం తప్పనిసరి. ఈ బిల్లు అమలుపై పార్లమెంటు ఆమోదాన్ని పొందే ప్రయత్నాన్ని వాయిదా వేయడం అంటే, అసమానతలను ఇంకా పొడిగించడమే అవుతుంది. భారత్ వికసిస్తున్న ఈ తరుణంలో, దేశ జనాభాలో సగ భాగం ఉన్న మహిళలకు చట్టసభల్లో అవకాశాలు పెరగాలి. తద్వారా మహిళా వికాసంపై భారత్ నిబద్ధతకు గౌరవం లభిస్తుంది. భారత ప్రజాస్వామ్యంలో మహిళలకు అవకాశాలను పెంచడం ద్వారా దాన్ని మరింత జవాబుదారీగా, భవిష్యత్ అవసరాలను తీర్చేదిగా తీర్చిదిద్దుకుందాం. ప్రజాస్వామిక సంస్థల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచేందుకు గత కొన్ని దశాబ్దాల్లో నాటి ప్రభుత్వాలు కూడా చాలానే ప్రయత్నాలు చేశాయి. ఇందుకోసం వివిధ కమిటీలను ఏర్పాటు చేశారు. బిల్లుల ముసాయిదాలను పార్లమెంటులో ప్రవేశపెట్టారు. కానీ వాటికి ఎన్నడూ పార్లమెంటు ఆమోదం లభించలేదు. కానీ చట్టసభల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచే అంశంపై అన్ని రాజకీయ పక్షాల్లో ఏకాభిప్రాయం అదే విధంగా కొనసాగింది. ఈక్రమంలోనే 2023 సెప్టెంబరులో నారీశక్తి వందన్ అధినియం చట్టాన్ని పార్లమెంటు ఆమోదించింది. ఆ చారిత్రక ఘట్టం చోటుచేసుకున్న రోజు నా జీవితంలో చాలా ప్రత్యేకమైనదిగా భావిస్తున్నాను" అని ప్రధాని మోదీ బ్లాగ్‌లో రాశారు.

### సమసమానత్వ భావనకు ఆచరణ రూపు

"మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అనేవి భారత రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణమైన అంశం. దీన్ని అమల్లోకి తెస్తే మన దేశం సమసమానత్వ భావనకు ఆచరణ రూపును ఇచ్చినట్టు అవుతుంది. భారత రాజ్యాంగ స్ఫూర్తికి ఆచరణ రూపాన్ని ఇవ్వడం మనందరి బాధ్యత. దేశ భవిష్యత్ నిర్మాణంలో పౌరులు అందరికీ సరిసమాన భాగస్వామ్యాన్ని, ప్రాతినిధ్యాన్ని కల్పించడం తప్పనిసరి. ఈవిషయంలో ఇక ఏమాత్రం జాప్యం జరగకూడదు. దీనిలో ఏ మాత్రం జాప్యం జరిగినా సమానత్వ భావనకు, ప్రజాస్వామిక సమ్మిళిత తత్వానికి విఘాతం కలుగుతుంది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

### పండుగల సీజన్‌లోనే చారిత్రక పార్లమెంటు సెషన్

"మన దేశంలో త్వరలోనే పండుగల సీజన్ మొదలుకాబోతోంది. అసోంలో రంగోలీ బిహు, ఒడిశాలో మహా బిషుబ పనా సంక్రాంతి, బంగాల్‌లో పోయిల బైశాఖ్, కేరళలో విషు, తమిళనాడులో పుథాండు, పంజాబ్ - ఉత్తరాది రాష్ట్రాల్లో బైశాఖి పర్వదినాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. ఈ వేడుకల్లో భాగం కానున్న యావత్ దేశ ప్రజలకు నా తరపున శుభాకాంక్షలు. ఈ పర్వదినాలు అందరి జీవితాల్లో ఆనందకాంతులను నింపాలని నేను కోరుకుంటున్నాను. ఏప్రిల్ 11న మహాత్మా పూలే 200వ జయంతి, ఏప్రిల్ 14న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి జరగనున్నాయి. ఏప్రిల్ 16న చారిత్రక పార్లమెంటు సెషన్ మొదలుకానుంది. ఇది మన దేశ మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లను ప్రసాదిస్తుంది. రాజ్యాంగ విలువలకు, సమసమానత్వ భావనకు, ప్రజాస్వామిక స్ఫూర్తికి ఊపిరులు ఊదే నిర్ణయాన్ని ఆ మూడు రోజుల పార్లమెంటు సెషన్‌లో తీసుకోబోతున్నాం" అని ప్రధాని మోదీ వెల్లడించారు.

# సీట్లు పెంచకుండా మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి'- కేంద్రానికి స్టాలిన్ డిమాండ్

**మొదటి పేజి తరువాయి**

కనిష్ఠ ప్రభుత్వం- గరిష్ఠ పాలన' అనే వారి సొంత నినాదానికి పూర్తిగా విరుద్ధం. ఇది కేవలం ఖర్చును పెంచి, పన్ను చెల్లింపుదారులపై భారం మోపి, పార్లమెంటరీ పనితీరు నాణ్యతను నీరుగారుస్తుంది. భారతదేశాన్ని రాష్ట్రాల యూనియన్‌గా నిర్వచించే రాజ్యాంగంలోని ఆర్టికల్ 1 స్ఫూర్తికి కూడా ఇది విరుద్ధం. రాష్ట్రాల గొంతులను నొక్కడం, అర్థవంతమైన సంప్రదింపులను దాటవేయడం ప్రజాస్వామ్యం కాదు. ఇది భారతదేశ సమాఖ్య స్వభావాన్ని దెబ్బతీస్తోంది."

### నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

జనాభా నియంత్రణలో విజయం సాధించిన రాష్ట్రాలకు శిక్షగా ఈ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను అభివర్ణించారు ముఖ్యమంత్రి స్టాలిన్. "ఈ ప్రక్రియ భారతీయ జనతా పార్టీ ఆధిపత్యం ఉన్న ఉత్తరాది రాష్ట్రాలకు అనుకూలంగా మారుస్తుంది. అదే సమయంలో దక్షిణ భారతదేశ గొంతును అణచివేస్తుంది. సీనియర్ నాయకుడు, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య చెప్పినట్లుగా ఇది తటస్థ ప్రక్రియ కాదు. ఇది ఒక పథకం ప్రకారం జరుగుతున్న రాజకీయ పునర్ నిర్మాణం. దీనివల్ల ఉత్తరాది రాష్ట్రాలు దాదాపు రెట్టింపు ప్రయోజనం పొందనున్నాయి. అయితే, దక్షిణాది వాటా మాత్రం సుమారు 24 శాతం వద్ద నిలిచిపోయింది. జనాభా నియంత్రణలో విజయం సాధించినందుకు తమిళనాడు, కర్ణాటక, కేరళ, తెలంగాణ వంటి రాష్ట్రాలను ఇది శిక్షించడం తప్ప మరేమీ కాదు. సిద్దరామయ్య, పినరయి విజయన్, రేవంత్ రెడ్డితో సహా దక్షిణాది ముఖ్యమంత్రులు ఇది సమాఖ్యవాదాన్ని వక్రీకరించి, కొన్ని ప్రాంతాల్లో అధికారాన్ని కేంద్రీకరిస్తుందని హెచ్చరించారు." అని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అన్నారు. నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నారీ శక్తి వందన్ అధినియమ్‌కు సవరణ తీసుకురావడాన్ని స్టాలిన్ ప్రశ్నించారు. ఇది కేవలం ఎన్నికల లబ్ధి కోసం చేస్తున్న రాజకీయ ఎత్తుగడ అని ఆరోపించారు. "ఈ సమయం తీవ్రమైన అనుమానాలను రేకెత్తిస్తోంది. రాష్ట్ర ఎన్నికల మధ్యలో తీవ్ర ప్రభావం చూపే నిర్ణయాన్ని ఎందుకు ముందుకు తీసుకువచ్చారు?



2024 పార్లమెంట్ ఎన్నికలకు ముందు మహిళా ఓటర్లను ప్రభావితం చేయడానికి గతంలో చేసిన ప్రయత్నాల మాదిరిగానే, ఇప్పుడు కూడా ఇది మరో రాజకీయ ఎత్తుగడని నిస్సందేహంగా చెబుతున్నాను. మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను మేము గట్టిగా సమర్థిస్తున్నాం. దీనికి మేము సంపూర్ణ మద్దతు ఇస్తాం. కానీ సీట్లను పెంచకుండా, బాధ్యతాయుతంగా వ్యవహరించిన రాష్ట్రాలను శిక్షించకుండా దీనిని అమలు చేయాలి. మీ ఉద్దేశం నిజాయితీగా ఉంటే దీనిని అమలు చేయడానికి ఏదీ అడ్డురాదు." అని స్టాలిన్ అన్నారు.

# ఎన్నికల బరిలో మమతా బెనర్జీ..

**మొదటి పేజి తరువాయి**

సుదీర్ఘకాలం అధికారంలో ఉన్నప్పటికీ, ఆమె గడుపుతున్న నిరాడంబర జీవితం నేటి తరం రాజకీయ నాయకులకు ఒక ఆదర్శంగా నిలుస్తోందని అంటున్నారు. ఇప్పటికీ తన పేరిట ఒక సొంత ఇల్లు, భూమి లేవని ఆమె వెల్లడించడం మరోసారి చర్చనీయాంశంగా మారింది. త్వరలో జరగనున్న బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భవానీ పూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న మమత బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ వేసే సమయంలో కూడా ఆమె ఎప్పటిలాగే తన ట్రేడ్‌మార్క్ కాటన్ చీర, హవాయి చెప్పులతో ఎంతో సాదాసీదాగా కనిపించడం అందరినీ ఆకట్టుకుంది.

మమతా బెనర్జీ అఫిడవిట్‌లో సమర్పించిన ఆస్తుల వివరాలు

### 1.బ్యాంకు నిల్వల వివరాలు:

ఇండియన్ బ్యాంక్‌లో దీదీ పర్సనల్ ఖాతాలో సుమారు రూ.12.4లక్షలు ఉన్నాయి. ఎన్నికల ఖర్చుల కోసం అదే బ్యాంక్‌లో ఉన్న మరో ఖాతాలో రూ.40,000 ఉన్నాయి. అంటే మొత్తం బ్యాంకు



నిల్వలు సుమారు రూ.13 లక్షలు. చేతిలో రూ.75,000 నగదు ఉన్నట్లు మమతా బెనర్జీ తన అఫిడవిట్‌లో పేర్కొన్నారు.

### 2.బంగారు ఆభరణాలు:

దీదీ వద్ద కేవలం 9.75గ్రాముల బంగారు ఆభరణాలు మాత్రమే ఉన్నాయి. 2021లో దాని విలువ రూ.88,887 ఉండగా, ప్రస్తుతం బంగారం రేటు పెరగడంతో రూ.1.75లక్షలకు పెరిగింది.

### 3. స్థిరాస్తులు:

మమత బెనర్జీకి సొంత ఇల్లు లేదు. ఎక్కడ వ్యవసాయ భూమి కానీ, నివాస స్థలాలు కానీ లేవని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. కనీసం వ్యక్తిగత వాహనం కూడా లేదని ఆమె తన అఫిడవిట్‌లో తెలిపారు. గత ఐదేళ్లలో మమత బెనర్జీ ఆస్తులు తగ్గడం గమనార్హం. కాగా, 2021లో ఆమె చరాస్తులు విలువ రూ.16.72లక్షలుగా అఫిడవిట్‌లో పేర్కొన్నారు. 4.2025-26 ఆర్థిక సంవత్సరంలో దీదీకి రూ.40,600 టీడీఎస్ రిఫండ్ వచ్చినట్లు తన అఫిడవిట్‌లో తెలిపారు. ఇక రాయల్టీలు, బ్యాంక్ వడ్డీలు తన ప్రాథమిక ఆదాయ వనరుగా అఫిడవిట్‌లో పేర్కొన్నారు. 5. నామినేషన్ పత్రాల్లో కాళీఘాట్‌లోని 30-దీ హరీశ్ చటర్జీ వీధిని తన చిరునామాగా పేర్కొన్నారు మమతా బెనర్జీ. అయితే, ఆ ఇల్లు ఆమె పేరిట రిజిస్ట్రార్ మాత్రం కాలేదు. ఇప్పటి వరకు తనకంటూ ఒక సొంత ఇల్లు లేదని ఆమె అఫిడవిట్‌లో పేర్కొనడం గమనార్హం.

# బంటిని అభినందించిన కేటీఆర్

## ఇబ్రహీంపట్నంలో ఏప్రిల్ 11న కేటీఆర్ పర్యటన.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం గడ్డపై గులాబీ జెండా ఎగురవేసిన మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి )ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అభినందించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఎన్నికలలో అన్నీ తానై ఘనవిజయానికి కారకుడై, మున్సిపల్ గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగురవేసిన సందర్భంగా రాష్ట్ర కేటీఆర్ ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) ని, కేటీఆర్ శాలువాతో సత్కరించి అభినందించారు. ఇబ్రహీంపట్నం విజయోత్సాహాన్ని మరింత పెంచుతూ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నింపేందుకు ఏప్రిల్ "11న కేటీఆర్ ఇబ్రహీంపట్నం పర్యటన జరగనుందని ప్రశాంత్ రెడ్డి తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** మంచాల మండలానికి 32 మంది లబ్దిదారులకు 12,23,000/- రూపాయల విలువైన చెక్కులు మంజూరు చేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని దానిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంచాల మండలానికి తాజాగా 32 మంది లబ్దిదారులకు 12,23,000/- రూపాయల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు కాగా గురువారం రోజున వాటిని లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కొరకు అనేక రకాల పథకాల ద్వారా రాష్ట్ర ప్రజలకు లబ్ది చేకూర్చుతుందని అన్నారు ప్రమాదాల వల్ల అనారోగ్యం వల్ల ప్రయివేటు హాస్పిటల్ లో చికిత్స చేయించుకున్న వారు సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకొని సాయాన్ని పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, బైరిక రమాకాంత్ రెడ్డి, మార సురేష్, బాలకోటి నాయక్, వస్పరి కుమార్, పాండాల శ్రీనివాస్, దాసరమోని అశోక్, రాజేష్ నాయక్, రాకేష్, మోహనకృష్ణ, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మానియా అరుణ తార కామ్రేడ్ జార్జి రెడ్డి ఆశయాలను కొనసాగిదాం...

## పిడిఎస్యూ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్



**విజేత హన్మకొండ జిల్లా బ్యూరో ఛిఫ్ :** పి డి ఎస్ యూ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో ప్రభుత్వం పాలిటెక్నిక్ కళాశాలలో జార్జి రెడ్డి 54వ వర్ధంతి సభల పోస్టర్లను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో మతోన్మాదానికి ,మహిళలపై లైంగిక దాడులకు వ్యతిరేకంగా పిడికిలి బిగించి పోరాడిన విప్లవ , విద్యార్థి నాయకులు కామ్రేడ్ జార్జి రెడ్డి అన్నారు . క్యాంపస్ లో జరుగుతున్న అన్యాయాలను లంపెన్ గుండాల దాడులను ఎదిరించాడు అన్నారు, సమసమాజ స్థాపనకు ఉద్యమిస్తున్న జార్జి రెడ్డి ఎదుగుదలని జీర్ణించుకోలేని మతోన్మాద గుండాలు హత్య చేశారన్నారు.ఆయన ఆశయాల సాధనకై పోరాడాలని, అమరత్వాన్ని స్మరించుకుంటూ, జరుగు వర్ధంతి సభలను జయప్రదం చేయాలని ఆయన విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు.ఏప్రిల్ 10 నుండి 14 వరకు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జార్జి రెడ్డి వర్ధంతి సభలు నిర్వహించాలి అని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా నాయకులు ఫర్హాన్,రాజేష్, సోను, అదిద్య, నారాయణ్ తదితరులు పాల్గొన్నారు.

# ములకలపల్లిలో 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ

## అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి ఆదేశం



**విజేత, ములకలపల్లి :** ములకలపల్లి మండలంలో ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందిస్తున్న 108 వాహనాన్ని గురువారం సంబంధిత అధికారులు క్షుణంగా తనిఖీ చేశారు. జీవీకే గ్రీన్ హెల్త్ సర్వీసెస్ క్వాలిటీ ఆడిటర్ కిషోర్, భద్రాచలం డివిజన్ ఎమర్జెన్సీ మేనేజ్మెంట్ ఎగ్జిక్యూటివ్ మనోహర్‌తో కలిసి ఈ తనిఖీలు నిర్వహించారు.

**వైద్య పరికరాల పరిశీలన:**

ఈ సందర్భంగా అంబులెన్స్‌లోని వైద్య పరికరాలు, మందుల లభ్యత, ఆక్సిజన్ సిలిండర్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు మరియు వాహన నిర్వహణ తీరును అధికారులు నిశితంగా పరిశీలించారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు వేగంగా, నాణ్యమైన సేవలు అందించడంలో ఎలాంటి లోపాలు ఉండకూడదని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

**సేవల్లో నిర్లక్ష్యం వద్దు:**

ముఖ్యంగా కాల్ రెస్పాన్స్ టైమ్ , రోగుల పట్ల సిబ్బంది వ్యవహరించే తీరుపై సమీక్ష నిర్వహించారు. ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని, సేవల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి 108 సేవలు భరోసానిచ్చేలా ఉండాలని వారు పేర్కొన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఈఎంటి మంగ రాజేశ్వరి మరియు పైలెట్ సాయికుమార్ పాల్గొన్నారు.

# రోగ నిర్ధారణ పరీక్షలు చేయాలి.. మెరుగైన వైద్యం అందించాలి ఆరోగ్య అవగాహన కల్పించాలి

## కలెక్టర్ గరిమ అగ్రవాల్







**విజేత,రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన ర్యాలీ. జిల్లాలోని అన్ని ప్రభుత్వ దవాఖానల్లో రోగ నిర్ధారణ పరీక్షలు చేయాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా 99 రోజుల కార్యాచరణలో వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో గురువారం వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి వద్ద ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ర్యాలీ అంబేద్కర్ చౌక్ నుంచి బతుకమ్మ ఘాట్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ. ప్రజా పాలన/ప్రగతి ప్రణాళిక లో భాగంగా అన్ని ప్రభుత్వ దవాఖానల్లో రోగ నిర్ధారణ పరీక్షలు చేయాలని, రోగులకు ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. ఇంకా మెరుగైన వైద్య సేవల కోసం కరీంనగర్ లోని ప్రభుత్వ ఆసుపత్రులకు రెఫర్ చేయాలని ఆదేశించారు. ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా ఎయిడ్స్ నియంత్రణపై అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి, వేములవాడ ఏరియా ఆసుపత్రి, అర్బన్ హెల్త్ సెంటర్ల పరిధిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. నిర్ధారణ పరీక్షలు చేయాలని ఆదేశించారు. ఎయిడ్స్ బాధితులకు మెరుగైన వైద్యం, మందులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ట్రాన్స్ జెండర్స్ కోసం ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి రజిత, జీ జీ హెచ్ సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 1315 మందికి పైగా ఉద్యోగావకాశాలు భారీ జాబ్ మేళా



## ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**విజేత జీలుగుమిల్లి :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పోలవరం నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు భారీ జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు తెలిపారు.జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు గ్రామంలోని పోలవరం ఎమ్మెల్యే పార్టీ కార్యాలయంలో ఈ నెల 17వ తేదీ (శుక్రవారం) జాబ్ మేళా నిర్వహించబడనుంది. ఈ నేపథ్యంలో గురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో జాబ్ మేళా కరపత్రాన్ని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆవిష్కరించారు. ఈ జాబ్ మేళాలో 16కి పైగా ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొని, సుమారు 1315 మందికి పైగా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పదో తరగతి నుండి పీజీ, బీటెక్, ఐటీఐ, ఫార్మసీ తదితర అర్హతలు కలిగిన 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల అభ్యర్థులు ఈ మేళాకు అర్హులని పేర్కొన్నారు.నియోజకవర్గంలోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు తమ బయోడేటా మరియు అవసరమైన సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులతో రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి ప్లేస్మెంట్ అధికారి కె. ప్రవీణ్, కూటమి నాయకులు దుగ్గిన శ్రీనివాస్, తమ్మన సాంబశివరావు, కక్కిరాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**ఇతర వివరాలకు:**

9652503799, 9666322032 (కమాండ్ కంట్రోల్ నంబర్లు: 9988853335, 8712655686, 8790118349, 8790117279)

# వాటర్ ట్యాంక్ ప్రారంభించండి

## విద్యుత్ లైన్ కి వెంటనే దరఖాస్తు చేయాలి.

**విజేత జీలుగుమిల్లి :** జీలుగుమిల్లి ఏప్రిల్ 9 ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండల కేంద్రంలోని భగత్ సింగ్ కాలనీలో నిర్మాణం చేపట్టిన వాటర్ ట్యాంకును వెంటనే ప్రారంభించి రానున్న వేసవికాలంలో మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలని సిపిఎం జీలుగుమిల్లి శాఖ కార్యదర్శి ఎన్ వి అప్పారావు కోరారు. గురువారం ఆయన ప్రకటన విడుదల చేశారు. గత నాలుగు రోజులుగా మండల కేంద్రంలో ఏర్పడిన విద్యుత్ సమస్య ఫలితంగా ఇప్పటికే రామన్నపాలెం కాలనీలో మంచినీటి సమస్య గత రెండు రోజులుగా తీవ్రంగా ఉందన్నారు ఈ వాటర్ ట్యాంక్ ప్రారంభించడం వల్ల రామన్నపాలెం కు ఎంఆర్ఓ ఆఫీస్ వెనకాల కాలనీకి భగత్సింగ్ కాలనీకి జ్యోతిబా అంబేద్కర్ కాలనీకి నిరంతరం మంచినీటి సరఫరా కొనసాగుతుందన్నారు. భగత్ సింగ్ కాలనీలో 50.90 లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టిన 50 వేల లీటర్ల వాటర్ ట్యాంకు నిర్మాణం పూర్తయి మూడు నెలలు కావస్తుంది అన్నారు. ట్యాంకులు ప్రారంభించి ఉంటే ప్రస్తుతం. మంచినీటి సమస్య రామన్నపాలెంలో తలెత్తి ఉండేది కాదన్నారు. ట్యాంక్ నిర్మాణం పూర్తయిన ఇప్పటికీ విద్యుత్ లైన్ కోసం దరఖాస్తు చేయకపోవడం ఆర్డబ్ల్యూఎస్ పంచాయతి అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ప్రభుత్వం ఉన్నతాధికారులు వేసవికాలంలో మంచినీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని గగ్గోలు పెడుతున్న అధికారులు నిర్లక్ష్యం వహించడం మంచిది కాదన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు సైతం జోక్యం చేసుకొని విద్యుత్తు లైను దరఖాస్తు చేయించి మంజూరు చేయించి ట్యాంక్ ని వెంటనే ప్రారంభించాలని కోరుతున్నామన్నారు. పంచాయతీ పాలకవర్గాలు పదవీకాలం పూర్తయిన నేపథ్యంలో ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలని ఆయన కోరారు సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన అన్నారు





ఫోటో రైట్ అప్. 1.నిర్మాణం పూర్తయిన వాటర్ ట్యాంక్
2. మోటర్ బిగించని బోర్
3. వాటర్ ట్యాంక్ నిర్మాణ వివరాల బోర్డు
4. నేను అప్పారావు పాస్పోర్ట్

# బంటి మాట్లాడే పద్ధతి నేర్చుకో

## ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు త్యాళ్లపల్లి కృష్ణ.

**విజేత, ఇబ్రహీంపట్నం :-** మంచి రెడ్డి కిషన్ రెడ్డి, మంచి రెడ్డి ప్రశాంత్ రెడ్డి ఇద్దరు కలిసి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిపై బూతు పురాణం ఎత్తుకొని మీరు మాట్లాడే పద్ధతి మీరు మాట్లాడే విధానం ప్రజలు గమనిస్తున్నారు పద్ధతి మార్చుకోండి అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు త్యాళ్లపల్లి కృష్ణ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన పత్రిక ముఖంగా మాట్లాడుతూ... ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజలు మిమ్మల్ని బొంద పెడతారుఇది మీరు జ్ఞాపకం పెట్టుకోవాలి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నీ అయ్యా సొత్తును గాని, ఇంకోరు సొత్తును లాక్కోవడం లేదు, మీలాగా మోసం చేయడం లేదు, నోరు దగ్గర పెట్టుకుని మాట్లాడాలి. మంచి రెడ్డి కిషన్ రెడ్డి మంచి రెడ్డి ప్రశాంత్ రెడ్డి మీరు గత 15 సంవత్సరాలుగా ఇబ్రహీంపట్నం ప్రజలను మోసం చేస్తూ కబ్జాలు చేస్తూ ప్రజలదనాన్ని దోపిడీ చేస్తూ బ్రతికేస్తున్నారు. అది ప్రజలకు తెలుసు కాబట్టే ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజలు 40 వేల ఓట్లతో మిమ్మల్ని తరిమి కొట్టారు. ఇంకా మారకుండా బంటి నీ వయసుకు మించిన మాటలు నీకు ఏమి అనుభవం ఉందని మాట్లాడుతున్నవు, బంటి నీవు మాట్లాడుతున్న పద్ధతిని మార్చుకోకపోతే నీ జీవితంలో నువ్వు రాజకీయ నాయకునివి కాలేవు, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో మీరు గెలిచింది మాత్రమే మీకు ఆనందం కలిగిస్తుంది. ఇబ్రహీంపట్నంలో 24 వార్డులలో కాంగ్రెస్ పార్టీకి 8 మీకు 14 రావడానికి కారణం మేము ఓడిపోవడం కాదు. మా కాంగ్రెస్ పార్టీలో రెబల్స్ ఉండడం వల్ల కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది తప్ప మీ బీఆర్ఎస్ పార్టీ వల్ల కాదు అనేది మీరు గమనించాలి అది మీకు తెలుసు అన్నారు. మున్న జరిగిన ఎలక్షన్ కూడా రంగారెడ్డి మున్సిపల్ ఆఫీస్ కి రావడం అక్కడ పరిస్థితిని గమనించి ఎలక్షన్ చేయండి అని మాకు కోరం లేదు కాబట్టి మేము బైకాట్ చేస్తున్నామని బయటకు వచ్చింది తప్ప మీ పై దౌర్జన్యం గాని మీ కౌన్సిలర్లను లాక్కోవడం చేయలేదు అంటే ఎలక్షన్ ని ఆపేయండి అని చెప్పి దౌర్జన్యం చేయడం చేయలేదు అంటే అతని మంచితనాన్ని మీరు జీర్ణించుకోలేకపోతున్నారు. మీ తండ్రి కొడుకుల ఇద్దరికీ ఎంతసేపు రాజకీయ చిచ్చు పెట్టి లాభ పొందాలని దురాలోచన



దుర్మార్గమైన పాలన ఇప్పటికైనా మారండి ప్రజలకు సహాయపడే విధంగా పరిపాలన చేయండి అన్నారు.

# బేటి బచావో బేటి పడావో కింద కుట్టు యంత్రాల పంపిణీ, శిక్షణ ప్రారంభం











**విజేత, సంగారెడ్డి ప్రతినిధి :** జిల్లాలో మహిళల ఆర్థిక స్వావలంబనకు మరొక ముందడుగు పడింది. బేటి బచావో--బేటి పడావో పథకం కింద మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, కుట్టు యంత్రాల పంపిణీతో పాటు బ్యూటీషియన్ శిక్షణ తరగతులను గురువారం ప్రారంభించారుమహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో--బేటి పడావో పథకం కింద గురువారంసంగారెడ్డి స్థానిక బాలసదనంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా 50 మంది లబ్ధిదారులకు కుట్టు యంత్రాలను పంపిణీ చేయగా, మరో 25 మంది లబ్ధిదారులకు బ్యూటీషియన్ శిక్షణ తరగతులను ప్రారంభించారు. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి, వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. ప్రత్యేకంగా ఆర్థికంగా వెనుకబడిన మహిళలు, ఒంటరి మహిళలు, వితంతువులు, చదువు మధ్యలో మానేసిన వారు మరియు ఇతర అర్హులైన లబ్ధిదారులకు ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని టీజీఐసీసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మొక్కలు నాటారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి టీజీఐసీసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, మహిళల అభ్యున్నతికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని, మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, బేటి బచావో--బేటి పడావో పథకం ద్వారా కుట్టు యంత్రాల పంపిణీ, బ్యూటీషియన్ శిక్షణలతో మహిళల జీవనోపాధి మెరుగుపడుతుందని తెలిపారు. స్వయం ఉపాధి ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించాలని మహిళలకు సూచించారు.మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్ మాట్లాడుతూ మహిళలు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని స్వయం సమృద్ధి సాధించాలని సూచించారు. జిల్లా సంక్షేమ అధికారిణి లలితా కుమారి మహిళా శిశు సంక్షేమ శాఖ అమలు చేస్తున్న పథకాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి, సీడీపీఓ చంద్రకళ,డిసిపిఓ రత్నం, చిల్డ్రన్ సూపరింటెండెంట్ విజయ, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి..

## ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**విజేత,తరిగొప్పుల ;** రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నల్ల నాగుల శ్వేత తో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అంకుషాపూర్ లో మదర్ థెరీసా, సోలిపురంలో అయ్యప్ప, అక్కరాజుపల్లిలో వెలుగు ప్రగతి గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు.ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం అమ్మకాలలో సమస్యలు ఉంటే వెంటనే తెలియజేయాలన్నారు. రైతుల సమస్యలను నిరంతరం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నామని గ్రామాభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పని చేయాలన్నారు. మహిళా సంఘాలు మరింత బలోపేతం కావాలని మిల్లర్లు ఇబ్బందులు పెడితే చర్యలు తీసుకుంటామ న్నారు. రైతుల ధాన్యం అమ్మిన తర్వాత చెల్లింపులు ఆలస్యమైతే త్వరగా జమ చేయిస్తానని , ప్రతి కొనుగోలు కేంద్రంపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. ధాన్యం అమ్మకాలలో ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.పాత బకాయిలు ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రెండున్నరేళ్లుగా రైతుల సమస్యలను నిరంతరం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నామని వెల్లడించారు. మిల్లర్లు ఇబ్బందులు పెడితే కచ్చితంగా వారితో మాట్లాడి పరిష్కరి స్తానని స్పష్టం చేసారు. ప్రతి కొనుగోలు కేంద్రంపై ప్రత్యేక దృష్టి పెట్టి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బాధ్యతగా తీసుకుం టానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పింగళి జగన్మోహన్ రెడ్డి,సర్పంచులు బైకని రామ బాలరాజు , దండెం శ్రీనివాస్, మంచినీళ్ళ రాజు, కుర్ర మల్లయ్య,ఉపసర్పంచ్ నాగపురి కిషన్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ అర్జుల పోశిరెడ్డి, నాయకులు సాయిల్ల రాజు, నాయకులు కత్తుల సాయి రెడ్డి, లకవత్ చందు లాల్ జాదవ్,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పోటు రంగారావుపై దేశద్రోహం కేసు ఎత్తివేయాలి: సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ డిమాండ్

## ములకలపల్లి కేంద్రంలో ఎన్ఐఏ నోటీసులకు వ్యతిరేకంగా నిరసన

**విజేత, ములకలపల్లి :** సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ప్రజా పంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావుపై కేంద్ర ప్రభుత్వం అక్రమంగా దేశద్రోహం కేసులను నమోదు చేయడాన్ని నిరసిస్తూ ములకలపల్లి మండల కేంద్రంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి మరియు పాల్వంచ సంయుక్త మండల కమిటీల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు ప్లే కార్డులు పట్టుకుని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూపా భాస్కర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యయుతంగా ప్రజల హక్కుల కోసం పోరాడుతున్న రంగారావుపై (న్ ఐ ఏ ) నోటీసులు జారీ చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మతోన్మాద, ఫాసిస్టు విధానాలను అవలంబిస్తోందని, వాటిని ప్రశ్నిస్తున్న వారిపై 'అర్బన్ నక్సలైట్ల' ముద్ర వేసి గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని ఆయన విమర్శించారు.పేద ప్రజలకు భూమి, గూడు, గుడ్డ, మెరుగైన వైద్యం కావాలని కోరడం దేశద్రోహం ఎలా అవుతుందని నాయకులు ప్రశ్నించారు."తక్షణమే ఎన్ఐఏ ఇచ్చిన నోటీసులను ఉపసంహరించుకోవలని అన్నారు . లేనిపక్షంలో సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్త ఆందోళనలు చేపడతాం అని అన్నారు.కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు కల్లూరి కిషోర్,సంయుక్త మండలాల కార్యదర్శి కొర్సా రామకృష్ణ, రైతు సంఘ డివిజన్ కార్యదర్శి నకిరేకంటి నాగేశ్వరరావు కార్మిక సంఘ డివిజన కార్యదర్శి శాస్త్ర బోయిన వెంకటేశ్వర్లు,పౌర హక్కుల సంఘం జిల్లా నాయకులు




బండారు నాగేంద్రబాబు,రైతు సంఘం మండల కార్యదర్శి ఎర్ర గొర్ల రామారావు పి ఓ డబ్ల్యు నాయకురాలు కోర్సా ఆదిలక్ష్మి,పి వై ఎల్ నాయకులు పోడియం రాజు,పోడియం బండి మరియు మడకం కొస తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాప్యంలో పిల్లలతో కలిసి ఉండటం కన్ఫ్యూషియస్ చెప్పిన ఒక గొప్ప పాఠం



## తెలంగాణ చేనేత ఐక్యవేదిక స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు

**విజేత, హైదరాబాద్ ప్రతినిధి :** తెలంగాణ చేనేత వేదిక స్టేట్ సెక్రెటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు మాట్లాడుతూ వృద్ధాప్యంలో మీ పిల్లలతో అతిగా కలిసి ఉండటం, విచిత్రంగా వారిని మీకు దూరం చేస్తుంది" అని కన్ఫ్యూషియస్ ఒకసారి హెచ్చరించారు. ఈ కథ 2,500 ఏళ్ల నాటిదైనా, నేటి కాలానికి, మనకు, మన తల్లిదండ్రులకు మరియు మన పిల్లలకు కూడా సరిగ్గా సరిపోతుంది.. ఇది లీవీ అనే వృద్ధుడి కథ. ఆయన తన మనసును వేధిస్తున్న ఒక ప్రశ్నతో గొప్ప తత్వవేత్త అయిన కన్ఫ్యూషియస్ దగ్గరకు వెళ్ళాడు. "మహాశయా, మన జీవితమంతా పిల్లల కోసమే ధారపోసిన తర్వాత కూడా వృద్ధాప్యంలో మనం ఎందుకు ఒంటరిగా మిగిలిపోతున్నాము?

**నిండని పాత్ర:**

లీవీ చెడ్డ తండ్రి కాదు. నిజానికి, ఆయన తన పిల్లల కోసం అన్ని ఇచ్చాడు. వారు దేనికీ లోటు లేకుండా ఉండాలని అహర్నిశలు కష్టపడ్డాడు. వారు సుఖంగా ఉండాలని తన సౌకర్యాలను త్యాగం చేశాడు. పిల్లలు పెరిగి, పెళ్లిళ్లు చేసుకుని స్థిరపడినప్పుడు, ఇక తాను విశ్రాంతి తీసుకోవాల్సిన సమయం వచ్చిందని లీవీ భావించాడు. తన ఇంటిని అమ్మేసి కొడుకు దగ్గరకు వెళ్ళాడు. కుటుంబం, మనవళ్లు, మనవరాళ్లతో కలిసి ఉంటే ఎంతో ఆనందంగా ఉంటుందని నమ్మాడు. కానీ ఆయన ఆశించిన సంతోషం దక్కలేదు. ఇల్లు జనులతో నిండి ఉన్నా, ఆయన హృదయం మాత్రం వెలితిగానే ఉంది. పగలు అందరూ బిజీగా ఉండేవారు. సాయంత్రం అలసిపోయి ఇంటికి వచ్చి, ప్రశాంతతను కోరుకునేవారు. వారు లీవీ మాటలను అరకొరగా వినేవారు. ఆయన ఇచ్చే సలహాలు వారిని విసిగించేవి. ఆయన ఉనికిని వారు ఒక భారంగా భావించడం మొదలుపెట్టారు. ఆయన వారి దగ్గరికి చేరాలని ప్రయత్నించే కొద్దీ..వారు మరింత దూరమవుతూ వచ్చారు. సమాధానం కోసం అన్వేషణ లీవీ కన్ఫ్యూషియస్ దగ్గరకు వెళ్లి తన బాధను ఇలా చెప్పుకున్నాడు: "గురువు, నా జీవితాన్ని పిల్లల కోసమే అంకితం చేశాను. వృద్ధాప్యంలో వారి దగ్గర ఉంటే నాకు శాంతి, ప్రేమ దొరుకుతాయని అనుకున్నాను. కానీ నేను అక్కడ ఎవరికీ కనిపించని వ్యక్తిలా మారిపోయాను. ఎందుకు కన్ఫ్యూషియస్ ఆయనను వట్టి మాటలతో ఓదార్చలేదు. బదులుగా మూడు చిన్న పాఠాలు నేర్పాడు. మొదటి పాఠం: నీటి కూజా సన్యాసి ఒక కూజాను అంచు వరకు నీటితో నింపాడు. "ఇందులో ఇంకా నీళ్లు పోస్తే ఏమవుతుంది,అని అడిగారు. అవి పొంగి పొర్లుతాయి, అని లీవీ జవాబిచ్చాడు. "సరిగ్గా అంతే," అన్నారు కన్ఫ్యూషియస్. సంబంధాలు కూడా ఇలాగే ఉంటాయి. ఇప్పటికే నిండిపోయిన ఒక ప్రదేశంలో మనం బలవంతంగా దూరాలని చూస్తే, అక్కడ అసమతుల్యత ఏర్పడుతుంది. నీ పిల్లలు ఎదగడానికి నువ్వు ఒక ఇల్లు కట్టావు. కానీ ఇప్పుడు నువ్వు మళ్లీ ఆ ఇంటికి కేంద్రం కావాలని చూస్తున్నావు. వారి జీవితాలకు ఇప్పటికే ఒక కేంద్రం ఉంది-అదే వారి స్వంత జీవితం, వారి పిల్లలు. ఖాళీ లేని పాత్రలో నువ్వు నిన్ను పోసుకోవాలని చూస్తున్నావు."

**రెండవ పాఠం: రెండు చెట్లు**

ఒకదానికొకటి అతి దగ్గరగా పెరుగుతున్న రెండు చెట్లను కన్ఫ్యూషియస్ చూపించారు. వాటి కొమ్మలు సూర్యరశ్మి కోసం ఒకదానితో ఒకటి పెనవేసుకుపోయి ఉన్నాయి. "చెట్లు అతి దగ్గరగా పెరిగితే ఏమవుతుంది అని అడిగారు. "అవి ఒకదాని ఎదుగుదలను ఒకటి అడ్డుకుంటాయి, అని లీవీ అన్నాడు. "అవి బలంగా పెరుగుతాయా?" "లేదు అవి బలహీనంగా, ఆకారం లేకుండా మారిపోతాయి." "జీవితంలో కూడా అంతే," అన్నాడు సన్యాసి.దగ్గరగా ఉండటమే ఐక్యత అని మనం అనుకుంటాం. కానీ అతి సామీప్యం ఒత్తిడిని కలిగిస్తుంది. పెరుగుదలకి కొంత ఖాళీ ప్రదేశం అవసరం.. తెలంగాణ చేనేత ఐక్యవేదిక స్టేట్ సెక్రెటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు తెలిపారు.

# ఎన్.ఎస్.యు.ఐ నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తుంది

## ఎన్.ఎస్.యు.ఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో వరద బట్టు వేణురాజ్

**విజేత, నిజామాబాద్ ప్రతినిధి:** ఎన్.ఎస్.యు.ఐ ప్రతి ఒక్క విద్యార్థికి విద్యార్థి దశ నుండే ప్రశ్నించే తత్వం, సమస్యలపై పోరాడే తత్వం, నాయకత్వ లక్షణాలను పెంపొందించి వారిని గొప్ప పౌరులుగా తీర్చి దిద్దుతుందని వరద బట్టు వేణురాజ్ అన్నారు. గురువారం ఎన్.ఎస్.యు.ఐ 56వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరద బట్టు వేణురాజ్ ఆధ్వర్యంలో గిరిరాజ్ కళాశాలలో ఎన్.ఎస్.యు.ఐ జెండా ఎగురవేసి ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యం, లౌకికవాదం, స్వేచ్ఛ, నాణ్యమైన విలువల ఆధారంగా బాధ్యతాయుతమైన పౌరులు, నాయకులను రూపొందించేందుకు విద్యార్థి సమాజానికి సాధికారత కల్పించాలనే లక్ష్యంతో, కేరళ విద్యార్థి సంఘం, పశ్చిమ బెంగాల్ ఛత్ర పరిషత్‌లను విలీనం చేస్తూ 1971లో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఎన్.ఎస్.యు.ఐ ని ఏర్పాటు చేశారని, నేడు ఎన్.ఎస్.యు.ఐ దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం గా ఉందని ఆయనన్నారు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ విశ్వవిద్యాలయంలో జరిగిన అవినీతి అక్రమాలపై పోరాటం చేసి వైస్ ఛాన్స్ లర్ ను అరెస్ట్ చేయించామని, అలాగే బాసర ట్రిబుల్ ఐటీ లో విద్యార్థులు సమస్యల పైన ఉద్యమిస్తుంటే అప్పటి పిసిసి అధ్యక్షులు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని వెంటబెట్టుకొని బాసర ట్రిబుల్ ఐటీ కి తీసుకెళ్లామని, అలాగే జిల్లా వ్యాప్తంగా ఎక్కడ ఏ సమస్య వచ్చినా, ఏ ఒక్క విద్యార్థి కి సమస్య వచ్చిన వాటి పరిష్కారం కోసం ప్రభుత్వ విద్యాశాఖ అధికారులతో, ప్రైవేట్ విద్యా సంస్థల లో విద్యార్థులు ఎదుర్కొనే అధిక ఫీజులు, ఇతర సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించామని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున విద్యా రంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఎన్.ఎస్.యు.ఐ నాయకులకు రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులతో, ఎమ్మెల్యేలతో మంచి సత్సంబంధాలు ఉండడమే కాక విద్యారంగ సమస్యలపై పూర్తిస్థాయి అవగాహన ఉంటుందని, విద్యార్థులు విద్యారంగానికి సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే ఎన్.ఎస్.యు.ఐ నాయకులను సంప్రదించాలని తెలిపారు. తాము ప్రభుత్వంలోని పెద్దలతో గాని సంబంధిత విద్యాశాఖ అధికారులతో మాట్లాడి త్వరితగతిన సమస్యలను పరిష్కరిస్తామని అలాగే ఎన్.ఎస్.యు.ఐ బలోపేతం కోసం ప్రతి ఒక్క



విద్యార్థి ఎన్.ఎస్.యు.ఐ లో భాగస్వామి కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ నాయకులు



సాయి కిరణ్ రెడ్డి, శివ, హరీష్, కౌశిక్, శివ, గణేష్ రెడ్డి, కనకరాజ్, మనీష్, దినేష్, గిరిరాజ్ ప్రభుత్వం కళాశాల విద్యార్థులు వికాస్, రాహుల్, చిన్నయ్య, అభిలాష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



# అంబలి కేంద్రం ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఎండ దెబ్బ, వేడి నుంచి అంబలి ఉపశమనం కలిగిస్తుందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ పేర్కొన్నారు. ధన్ పాల్ లక్ష్మీ బాయి, విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం నగరంలోని పీఎల్ఎంఎస్ పెట్రోల్ బంక్ ఎదురుగా అంబలి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని నగరవాసుల సౌకర్యార్థం అంబలి పంపిణీ చేస్తున్నామన్నారు. అంబలి కేంద్రాన్ని గత 12 సంవత్సరాలుగా కొనసాగిస్తున్నారని, నాలుగేళ్లుగా తమ ట్రస్ట్ సహకరిస్తుందని పేర్కొన్నారు. ప్రధానంగా గ్రామీణులు అధిక సంఖ్యలో వస్తారని, వారికి ఆసరాగా ఉంటుందనే ఉద్దేశ్యంతో అంబలి పంపిణీ చేపట్టినట్లు చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబలి కేంద్ర ప్రతినిధి పార్శి రమేష్, కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మీ నారాయణ, బట్టు రాఘవేందర్, జ్యోతి మురళి, బంటు ప్రీతి ప్రవీణ్, మల్కాయి మహేందర్, మఠం పవన్, మల్లేష్ యాదవ్, కల్పె అర్చన చిరంజీవి, ఎర్రం ప్రభాకర్, గజవాడ ఆగమయ్య, మంచొల్ల రామస్వామి, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వైర్ల తొలగింపుతో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఊపిరి



**విజేత కరీంనగర్ :** వేములవాడ పట్టణంలోని కోరుట్ల రోడ్డు భీమేశ్వరం ఫంక్షన్ హాల్ సమీపంలో ప్రమాదకరంగా వెళ్లిన విద్యుత్ వైర్లు కారణంగా ఆగిపోయిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఉరట లభించింది లబ్ధిదారులు బింగి రేణుకకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి పైనుండి విద్యుత్తు లైన్ వెళ్లడంతో పనులు నిలిచిపోయాయి సమస్య పరిష్కారం కోసం రేణుక ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస వార్డ్ కౌన్సిలర్ను కలిసి వినతి పత్రం సమర్పించారు దీనిపై స్పందించిన ఆది శ్రీనివాస్ ఎన్పీడీసీఎల్ అధికారులతో ఫోన్లో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకునేలా ఆదేశించారు గురువారం టిఎస్ ఎన్పీడీసీఎల్ అధికారులు ప్రమాదకర విద్యుత్తు లైను తొలగించడంతో ఇంటి నిర్మాణానికి ఉన్న అడ్డకి తొలగిపోయింది సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో లబ్ధిదారులు రేణుక ఊపిరి పీల్చుకున్నారు సమస్యను పరిష్కరించిన ప్రభుత్వ విప్పు హరి శ్రీనివాస్ కు వార్డ్ కౌన్సిలర్ సంగీత శ్రీకాంత్ కు బింగి రేణుక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా ప్రభుత్వంలో విద్య వైద్యానికి పెద్ద పీట

## జూన్ నుండి ఇందిరమ్మ ఆత్మీయ బరోసా అమలు

## జూనియర్ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేలా కృషి చేయాలి

## రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్







ప్రజా ప్రభుత్వంలో విద్య వైద్యానికి పెద్ద పీట వేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు.. గురువారం చందుర్తి మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 18 లక్షల 47 వేల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన నిర్వహించారు.. అనంతరం 99 మంది లబ్ధిదారులకు 32 లక్షల 45 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.

# గోదావరి జలాలతో రైతుల ఆశలు నెరవేర్చిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

## నీళ్లు వచ్చిన రోజు పండగ... ఆ రోజు తీసుకొచ్చిన నేత ఆది శ్రీనివాస్



**విజేత, కరీంనగర్ :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని ఎదురుగట్ల గ్రామ చెరువులో గోదావరి జలాలు చేరడంతో గ్రామం పండుగ వాతావరణంలో మునిగిపోయింది. చెరువు నిండుగా నీటితో కళకళలాడుతుండగా, గంగమ్మ తల్లికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ---ఎదురుగట్ల చెరువుకు గోదావరి జలాలు చేరడం వెనుక ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నిరంతర శ్రమ, దూరదృష్టి ఉందని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రైతుల సంక్షేమం పట్ల ఆయన చూపుతున్న చిత్తశుద్ధి వల్లే ఈ రోజు చెరువు నిండుగా నీటితో కళకళలాడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో. మండల అధ్యక్షుడు వకుళాభరణం శ్రీనివాస్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.సోయినేనీ కరుణాకర్. గ్రామ సర్పంచ్ కదారి తిరుపతి సంధ్య.అడిక శ్రీనివాసరెడ్డి జైపాల్ రెడ్డి పొన్నం మల్లేశం నేదూరీ నరసయ్య పాలకుర్తి శంకరయ్య రోమాల ప్రవీణ్ వంగపల్లి మల్లేశం గంగారెడ్డి భూమిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ప్రకాష్ రామస్వామి బాలయ్య కిషన్ నాగేందర్ నాగరాజు కొమురయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాల సర్పంచ్లు.రైతులు పాల్గొన్నారు.

# గోదావరి జలాలతో రైతుల ఆశలు నెరవేర్చిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

## నీళ్లు వచ్చిన రోజు పండగ ఆ రోజు తీసుకొచ్చిన నేత ఆది శ్రీనివాస్



**విజేత కరీంనగర్ :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని ఎదురుగట్ల గ్రామ చెరువులో గోదావరి జలాలు చేరడంతో గ్రామం పండుగ వాతావరణంలో మునిగిపోయింది. చెరువు నిండుగా నీటితో కళకళలాడుతుండగా, గంగమ్మ తల్లికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు ఘనంగా పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎదురుగట్ల చెరువుకు గోదావరి జలాలు చేరడం వెనుక ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నిరంతర శ్రమ, దూరదృష్టి ఉందని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రైతుల సంక్షేమం పట్ల ఆయన చూపుతున్న చిత్తశుద్ధి వల్లే ఈ రోజు చెరువు నిండుగా నీటితో కళకళలాడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో. మండల అధ్యక్షుడు వకుళాభరణం శ్రీనివాస్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.సోయినేనీ కరుణాకర్. గ్రామ సర్పంచ్ కదారి తిరుపతి సంధ్య.అడిక శ్రీనివాసరెడ్డి జైపాల్ రెడ్డి పొన్నం మల్లేశం నేదూరీ నరసయ్య పాలకుర్తి శంకరయ్య రోమాల ప్రవీణ్ వంగపల్లి మల్లేశం గంగారెడ్డి భూమిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ప్రకాష్ రామస్వామి బాలయ్య కిషన్ నాగేందర్ నాగరాజు కొమురయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాల సర్పంచ్లు.రైతులు పాల్గొన్నారు

# ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

## తెలంగాణ జాగృతి నియోజకవర్గ స్టూడెంట్ కన్వీనర్ కర్ణకంటి రజనీకాంత్



**విజేత దేవరకొండ :** కొండమల్లేపల్లి పట్టణం లోని పలు ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కొండమల్లేపల్లి విద్యాశాఖ అధికారికి తెలంగాణ జాగృతి నియోజకవర్గ స్టూడెంట్ కన్వీనర్ కర్ణ కంటి రజనీకాంత్ ఫిర్యాదు చేశారు. కొండమల్లేపల్లి పట్టణంలో పలు ప్రవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వేసవికాలంలో రెండు పూటల పాఠశాలలు నిర్వహిస్తున్నాయి . దీనివలన విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది కావున ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఒంటిపూట బడి కాకుండా రెండు పూటలా పాఠశాలలు నిర్వహిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు

# అంగన్వాడీ టీచర్లకు 5జి స్మార్ట్ ఫోన్ల పంపిణీ

### ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





**విజేత దేవరకొండ :** నియోజకవర్గ పరిధిలోని చింతపల్లి మండల కేంద్రంలో నేడు ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్మెంట్ సర్వీసెస్ ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు 5జి స్మార్ట్ ఫోన్లను ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా అంగన్వాడీ సేవలను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా అమలు చేయాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ఈ స్మార్ట్ ఫోన్లను అందిస్తున్నదని తెలిపారు ఈ ఫోన్లలో పోషణ ట్రాకర్ బాల సంజీవిని యాప్ల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం, పోషణ వివరాలు, సేవల అమలు స్థితిని అంగన్వాడీ టీచర్లు నేరుగా నమోదు చేయవచ్చని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలలో జరుగుతున్న ప్రతి కార్యక్రమం డిజిటల్గా నమోదు కావడం వల్ల పనితీరులో నాణ్యత పెరగడంతో పాటు ప్రభుత్వానికి తక్షణ సమాచారం అందుతుందని, దీని ద్వారా సేవలలో జవాబుదారీతనం మరింత మెరుగుపడుతుందని ఆయన వివరించారుబాలల ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు,అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు

# పేరుకే ఆహ్వానం వేదికపై అవమానం! ములకలపల్లి మండల సర్పంచులు

### కుర్చీ సర్పంచ్ ది.. పెత్తనం లీడర్ ది!

### సర్పంచులను ఆహ్వానించి పార్టీ నాయకుల చేత చెక్కులు పంపిణీ





**విజేత, ములకలపల్లి :** ములకలపల్లి మండలంలో అశ్వారావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ. గురువారం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.అందులో భాగంగా మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద మండల వ్యాప్తంగా ఉన్న కల్యాణలక్ష్మి,సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ కార్యక్రమం ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి మండల సర్పంచులకు ఆ పంచాయతీ పరిధిలో ఉన్న కల్యాణలక్ష్మి,సిఎంఆర్ చెక్కులు స్థానిక సర్పంచ్ ల చేతులు మీదుగా పంపిణీ చేయాలని అధికారుల నుండి సర్పంచులకు ఆహ్వానం.గురువారం జరిగిన కార్యక్రమం దానికి విరుద్ధంగా మండల అధికారులు నిర్వహించారు.సర్పంచులను ఆహ్వానించి వారిని ఒక మూలన కూర్చోబెట్టి కాంగ్రెస్ పార్టీ నాయకుల చేత చెక్కులు పంపిణీ చేయడం మండల సర్పంచుల సంఘంలో చర్చనీయమైంది.ప్రజల చేత ఎన్నుకోబడిన గ్రామ ప్రథమ పౌరులకు మండలంలో ప్రభుత్వ అధికారులు ఇచ్చే గౌరవం ఇదేనా అని మండల సర్పంచులు విస్మయం చెందుతున్నారు.సర్పంచులను ఆహ్వానించి అవమానించడం ప్రభుత్వ అధికారులకు సరైన పద్ధతి కాదని.మండలంలో ఇది మొదటిసారి జరిగిన విషయం కాదు అనేక సంఘటనలు పునరావృతం అవుతున్న ప్రభుత్వ అధికారులు మాత్రం రాజకీయ నాయకుల మాటలే వింటున్నారు.మండల అధికారుల దృష్టికి తీసుకెళ్లిన మారని వైనం.ప్రభుత్వ అధికార కార్యక్రమాల లేక పార్టీ కార్యక్రమాల తెలియని పరిస్థితుల్లో మండలంలో సర్పంచులను ఎన్నుకున్న వారి చేతుల మీదిగా చెక్కులు పంపిణీ జరగా నివ్వకపోవడంతో మండల ప్రజలు ప్రజలు మండిపడుతున్నారు.గ్రామ పంచాయతీ పరిధిలో పలు ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహిస్తున్న స్థానిక సర్పంచ్ ఉన్న ఆ కార్యక్రమాలలో మాత్రం పార్టీ నాయకుల చేతుల మీదిగా నిర్వహించడం ఎంతవరకు కరెక్ట్ అని మండల లో చర్చనీయమైంది.కల్యాణ లక్ష్మి చెక్కులు,సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ ఇందిరమ్మ ఇల్లు,పలు శంకుస్థాపన కార్యక్రమాలలో పార్టీ నాయకులే మాజీ నాయకులే నిర్వహణ. మాజీ నాయకుల చేతుల మీదుగా అన్ని కార్యక్రమాలు నూతన సర్పంచ్ లు ఉన్న మాజీ నాయకుల చేతుల మీదుగా చెక్కుల పంపిణీ కార్యక్రమాలు సర్పంచ్ పదవిలో భార్య,భర్త చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేపట్టడం,శంకుస్థాపన కార్యక్రమం చేపట్టడం ఎంతవరకు సమంజసం.ఇట్టి కార్యక్రమాలు ప్రభుత్వ అధికారులు ఆధ్వర్యంలోనే జరగడం పార్టీ నాయకులు మాజీ నాయకులు చెక్కులు పంపిణీ నిర్వహించడం మండల సర్పంచులలో చర్చనీయమైంది.నూతన సర్పంచులను పక్కన పెట్టి పార్టీ నాయకులను,మాజీ ల చేతులు మీదుగా చెక్కులు పంపిణీ కార్యక్రమాలు చేపట్టడం సరికాదని మండిపడుతున్నారు.జగన్నాధపురం, గుట్టగూడెం, ములకలపల్లి, మూకమామిడి, ముత్యాలంపాడు,పొగలపల్లి సర్పంచులు వచ్చిన వారి చేతులు మీదుగా చెక్కులు పంపిణీ చేయకుండా వారిని అవమానించడం ఎంతవరకు కరెక్ట్ అని ఇప్పటికైనా అధికారులు పట్టించుకోకపోతే మండలంలో జరిగే ఎలాంటి ప్రభుత్వ కార్యక్రమాలలో మండల సర్పంచులను మండల ప్రభుత్వ అధికారులు ఆహ్వానించొద్దని అంటున్నారు

# డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడ ముగ్గురికి జైలు శిక్ష

### 10 మందికి జరిమానా



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**మద్యం తాగి వాహనాలు నడిపినటువంటి 13 మందిని అరెస్ట్ చేసినట్లు ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ పి.ప్రసాద్ తెలిపారు. ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ ఆదేశానుసారం గురువారం వారికి కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ హైమద్ మొయిద్దిన్ వద్ద హాజరుపరిచారు. వారిలో 10 మందికి రూ.1,15,000 జరిమానా విధించారని, పంకజ్ కుమార్, ఎడ్ల రవి, అక్రమ్ సిద్ధిక్ అనే ముగ్గురికి వారం రోజుల జైలు శిక్ష విధించినట్లు ఆయన పేర్కొన్నారు.

# శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు అధ్యక్షతన 88వ శాప్ బోర్డు సమావేశంలో పాల్గొన్న...

### శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి తోటి డైరెక్టర్లు



**విజేత జీలుగుమిల్లి :** విజయవాడలోని శాప్ ప్రధాన కార్యాలయంలో చైర్మన్ అనిమిని. రవి నాయుడు, అధ్యక్షతన 88వ శాప్ బోర్డు సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో క్రీడాకారుల అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించి బోర్డు ఆమోదం తెలిపింది.

**సమావేశంలో తీసుకున్న ముఖ్య నిర్ణయాలు:**

రాష్ట్రవ్యాప్తంగా సెలక్షన్ ట్రయల్స్ నిర్వహించి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, క్రీడా అకాడమీలలో ప్రవేశం కల్పించేందుకు ఆమోదం తెలిపింది.రానున్న మే నెలలో వార్షిక సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహణకు ఆమోదం తెలిపింది.నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ యాక్ట్--2025 అమలు చేయడానికి ఆమోదం తెలిపింది.రానున్న ఏషియన్ గేమ్స్-2026లో ఆంధ్రప్రదేశ్ నుంచి పాల్గొంటున్న క్రీడాకారులకు ముందస్తు ఆర్థిక సహాయం అందజేయుటకు బోర్డు ఆమోదం తెలిపింది.ఈ సమావేశంలో శాప్ ఎండి శ్ భరణి ఐఎఫ్ఎస్ బోర్డు సభ్యులు మరియు శాప్ పరిపాలన అధికారి రమావత్ రమణ నాయక్, పాల్గొన్నారు.

# బార్ కౌన్సిల్ ఎన్నికల్లో సుంకర విజయం



**విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో విజయం సాధించిన సుంకర రాజేంద్రప్రసాద్ గురువారం తాడేపల్లిగూడెం బార్ అసోసియేషన్ కి వచ్చి సభ్యులను కలిసి కృతజ్ఞతలు తెలిపారు బార్ అసోసియేషన్ సభ్యులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను రాజేంద్రప్రసాద్ కి విన్నవించారు దీనిపై ఆయన స్పందిస్తూ సభ్యుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. అనంతరం రాజేంద్ర ప్రసాద్ ను బార్ అసోసియేషన్ ఘనంగా సత్కరించింది కార్యక్రమానికి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొవ్వూరు అప్పిరెడ్డి అధ్యక్షత వహించారు. సీనియ ర్ న్యాయవాదులు తోట రాంబాబు, శిరిగినీడి విజయకృష్ణ, పుట్ట వేణుగోపాల చౌదరి ఎడవల్లి మణికంఠ కాజా నాగేశ్వరరావు, ఏపిపి కుసులూరు శివరామకృష్ణ ఏజిపి ఈర్లపాటి మోషే మాట్లాడారు. కార్యక్రమంలో బార్అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కంకట శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు జి చంద్రశేఖర్ కర్రి నాగేశ్వరరావు, ఆర్ఎస్పీ సోమేశ్వరరావు, ఎస్ఎస్టి బాబా కార్యవర్గ సభ్యులు న్యాయవాదులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణంపై పాక్షిక కూల్చివేత పూర్తి చర్యలపై అనుమానాలు






**అక్షర విజేత, దుండిగల్ :-** దుండిగల్ మండలంలో చర్చి గాగిల్లాపూర్ 214 సెర్వే నెంబర్ లో అక్రమ నిర్మాణాలపై రెవిన్యూ అధికారుల చర్యలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. ప్రభుత్వ భూమిలో అనుమతులు లేకుండా నిర్మించారని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో అధికారులు ఇటీవల చర్యలు చేపట్టి, గోడలోని ఒక భాగాన్ని మాత్రమే కూల్చివేశారు. అయితే మిగతా నిర్మాణం అలాగే ఉండిపోవడం స్థానికులలో అనుమానాలు రేకెత్తిస్తోంది.స్థానికుల ప్రకారం, పూర్తి స్థాయిలో అక్రమ నిర్మాణాన్ని తొలగించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, అధికారులు పాక్షిక కూల్చివేతతోనే ఆగిపోయారని ఆరోపిస్తున్నారు. దీంతో సమస్యకు పూర్తి పరిష్కారం దొరకదని వారు అంటున్నారు. “ఒక వైపు గోడను మాత్రమే కూల్చడం వల్ల ప్రయోజనం లేదు. మిగిలిన నిర్మాణంపై కూడా వెంటనే చర్యలు తీసుకోవాలి” అని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఇలాంటి పాక్షిక చర్యలు భవిష్యత్తులో మరిన్ని అక్రమ నిర్మాణాలకు దారితీసే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూమిని రక్షించడంలో అధికారులు కఠినంగా వ్యవహరించాలని కోరుతున్నారు.అయితే పూర్తి స్థాయి కూల్చివేత ఎప్పుడు జరుగుతుందన్న దానిపై స్పష్టత లేకపోవడంతో స్థానికుల్లో అనిశ్చితి కొనసాగుతోంది.

# పాలాల్లో మోటార్లకు కరెంట్ లేక వరి చేలు ఎండిపోతున్నాయి రైతుల ఆవేదన



**విజేత జీలుగుమిల్లి :** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం తాటియకులాగూడెం గ్రామంలో వరి రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత మూడు రోజులుగా త్రీ ఫేస్ విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో వరి పంటలు ఎండిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. ఈ ప్రాంతంలో ప్రధానంగా బోర్లు మరియు మోటార్లపై ఆధారపడిన వరి సాగు జరుగుతుండగా, విద్యుత్ లేకపోవడం వల్ల నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. వరి పంట కీలక దశలో ఉండగా ఈ సమస్య తలెత్తడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నామని తెలిపారు. ఇప్పటికే పెట్టిన ఖర్చులు వృథా అవుతాయనే భయంతో వారు ఆవేదన చెందుతున్నారు. రోజులు గడిచే కొద్దీ చేల్లో నీరు లేక మొక్కలు ఎండిపోతుండటంతో పరిస్థితి మరింత దిగజారుతోంది. ఈ విషయంపై పలుమార్లు విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ సరైన స్పందన లభించలేదని రైతులు ఆరోపిస్తున్నారు. తక్షణమే త్రీఫేస్ కరెంట్ పునరుద్ధరించాలని, లేకపోతే భారీ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని వారు బాధపడుతున్నారు అధికారులు వెంటనే స్పందించి విద్యుత్ సరఫరా పునరుద్ధరించి రైతులను ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# మహిళలకు క్షమాపణలు చెప్పాలి

### వడ్డి రఘురామ్



**విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో :** మహిళలను కించపరిచేలా, సభ్యసమాజం తలదించుకు నేలా ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ప్రసారం చేసిన కథనాలపై ఏబీఎన్ రాధాకృష్ణపై చర్యలు తీసుకోవాలని కోరుతూ నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్డీ రఘురామ్ నాయుడు ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ లో వైఎస్ఆర్సిపి శ్రేణులు ఫిర్యాదు చేశారు. తొలుత వైఎస్సార్ సీపీ కార్యాలయం నుంచి ర్యాలీగా బయల్దేరి మెయిన్ రోడ్డుపై రాధాకృష్ణకు వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వడ్డి రఘురామ్ నాయుడు మాట్లాడుతూ రాధాక్రిష్ణ వైఎస్సార్సీపీ నాయకుల భార్యలనే కాకుండా యావత్ మహిళా సమాజాన్ని కించపరిచేలా మాట్లాడారన్నా రు. మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా నీచమైన, నికృష్ట మైన భాష ఉపయోగించడం అనాగరికమన్నారు. ఆయన వెంటనే క్షమాపణ చెప్పకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. మంచి, మర్యాద మరిచి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ల మెప్పు కోసం ఇలా దిగజారి వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. వెంటనే క్షమాపణలు చెప్పకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని, స్థానిక ఆంధ్రజ్యోతి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పెద్దఎత్తున వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిరిజన ఉప సర్పంచ్ల సంఘం పిలుపు హక్కులు, గౌరవం కోసం ఐక్యత అవసరం



**విజేత, కంగ్టి :** గిరిజన ఉప సర్పంచ్ల సంఘం రాష్ట్ర స్థాయి నాయకత్వం గ్రామీణాభివృద్ధి కోసం ఉప సర్పంచ్ల పాత్రను బలంగా చాటుతూ ఐక్యతకు పిలుపునిచ్చింది. జిల్లా అధ్యక్షుడు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో విడుదల చేసిన ప్రకటనలో, గ్రామ పంచాయతీ వ్యవస్థలో ఉప సర్పంచ్లు కీలక స్థంభమని పేర్కొన్నారు. గ్రామ ప్రజల సమస్యలకు మొదటి స్పందన ఇవ్వడంలో, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు నడిపించడంలో ఉప సర్పంచ్ల పాత్ర అత్యంత ముఖ్యమని వివరించారు. “ఉప సర్పంచ్ అనేది కేవలం ఒక పదవి కాదు, అది సేవ భావన” అని సంఘం స్పష్టం చేసింది. గ్రామాల అభివృద్ధికి ఉప సర్పంచ్లు నిజమైన శక్తిగా నిలుస్తున్నారని, కానీ వారికి తగిన గౌరవం మరియు కనీస వేతనం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో తమ హక్కులు సాధించుకునేందుకు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.సంఘం ప్రకటనలో, “ఒక్కొక్కరం బలమైనా, అసోసియేషన్గా ఒక్కటైతే మన శక్తి వెయ్యిరెట్లు పెరుగుతుంది” అని పేర్కొంటూ, అన్ని జిల్లాల ఉప సర్పంచ్లను ఒకే వేదికపైకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో, నియోజకవర్గ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి, సంఘాన్ని మరింత బలోపేతం చేయనున్నట్లు వెల్లడించారు.అలాగే, తమకు హక్కులు ఇవ్వకపోతే ప్రశ్నించాలి, గౌరవం తగ్గిస్తే ఎదిరించాలి, గ్రామాల భవిష్యత్తు కోసం రాజీపడకుండా నిలబడాలని పిలుపునిచ్చారు. “ఐక్యతే మన బలం, పోరాటమే మన మార్గం, విజయమే మన లక్ష్యం” అంటూ ఉద్యమ స్ఫూర్తిని నింపారు.ఇతర జిల్లాల ఉప సర్పంచ్లను కూడా ఈ సంఘంలో చేర్చేందుకు సమాచారం అందించాలని కోరుతూ, గ్రామ స్వరాజ్య సాధన కోసం అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.

# వెస్ట్బెర్రీ హైస్కూల్లో క్యాంబ్రిడ్జ్ పాఠ్య ప్రణాళిక ఘనంగా ప్రారంభం...



**విజేత,భీమవరం :** వెస్ట్ బెర్రీ పాఠశాల ఆధ్వర్యంలో క్యాంబ్రిడ్జ్ పాఠ్య ప్రణాళికను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం 2026 ఏప్రిల్ 8వ తేదీన అల్లూరి సీత రామ రాజు కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి క్యాంబ్రిడ్జ్ దక్షిణ భారత మేనేజర్ పౌలమి ముఖ్య అతిథిగా విచ్చేశారు. అలాగే వెస్ట్బెర్రీ హైస్కూల్స్ అకడమిక్ అడ్వైజర్ ఇందు మాధవి పాల్గొని కార్యక్రమాన్ని మరింత ప్రతిష్టాత్మకంగా మార్చారు. ఈ వేడుకకు భారీగా తల్లిదండ్రులు హాజరై తమ మద్దతును తెలియజేశారు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన క్యాంబ్రిడ్జ్ పాఠ్య ప్రణాళికపై వారు ఆసక్తి వ్యక్తం చేయడం విశేషం.కార్యక్రమం ఆహ్వాన ప్రసంగంతో ప్రారంభమై,క్యాంబ్రిడ్జ్ విద్యా విధానం ప్రాముఖ్యత, విద్యార్థుల భవిష్యత్తుకు ఇది ఎలా ఉపయోగపడుతుందనే అంశాలపై ప్రముఖులు ప్రసంగించారు. ప్రపంచ స్థాయి విద్యను అందించాలనే పాఠశాల లక్ష్యాన్ని వారు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ నడింపల్లి మహేష్ కుమార్ మరియు స్కూల్ ప్రిన్సిపల్ సారా స్మిత క్యాంబ్రిడ్జ్ పాఠ్య ప్రణాళిక గురించి వివరించారు.వెస్ట్బెర్రీ హైస్కూల్ యాజమాన్యం తల్లిదండ్రుల సహకారానికి కృతజ్ఞతలు తెలిపింది. ఈ ప్రారంభం పాఠశాల విద్యా ప్రస్థానంలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలికిందని తెలిపారు. ఈ కార్యక్రమం జయప్రదంగా ముగిసి అందరికీ ప్రేరణనిచ్చింది.

# ఫుట్ పాత్ లపై వ్యాపారాలు రహదారులపై పాదచారులు

### పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు

### వ్యాపారులకు నాయకుల వత్తాసు

### రోడ్లపై ప్రమాదాలకు ఎవరు బాధ్యులు



**విజేత గోపాలపట్నం:**పుట్ పాత్ లపై వ్యాపారాలు రహదారులపై పాదచారులు పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు,వ్యాపారులకు వత్తాసు పలుకుతున్న స్థానిక నాయకులు ఇదీ గోపాలపట్నం ప్రధాన రహదారి పరిస్తితి,పుట్ పాత్ లు దేనికి కేటాయించారు పాదచారులు నడిచేందుకు,మరి అలాంటి పుట్ పాత్ లు చిరు వ్యాపారులు,పుట్ పాత్ లను ఆనుకుని ఉన్న షాపులు యజమానులు పుట్ పాత్ లను ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నారు,దీంతొ పుట్ పాత్ లపై నడవాల్సిన పాదచారులు ప్రధాన రహదారి పై నడుస్తుండటం తొ ఇటు వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు, ఒక్కోసారి పాదచారులకు వాహన చోదకులకు గొడవలు కూడా జరుగుతుంటాయి,ట్రాఫిక్ పోలీసులు పుట్ పాత్ లపై వ్యాపారాలు చెయొద్దని వ్యాపారులకు హెచ్చరిస్తె,వ్యాపారుల యూనియన్ నాయకులు,అలాగే స్థానిక రాజకీయ దురందరులు తగుదునమ్మా అంటూ వేలు పెట్టి పోలీసులనె దిక్కరిస్తారు,చిరువ్యాపారుల జోలికి పోవద్దు అంటూ హుకం జారీ చేస్తారు,చేసెదెమి లేక మిన్నకుండుపోవడం పోలీసుల వంతు, ఇటువంటి పరిస్థితుల్లో ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయిన సందర్భాలు కూడా ఉన్నాయి,ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీసులు పుట్ పాత్ లను ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నవారిపై తగు చర్యలు తీసుకుంటెనె పాదచారులకు రక్షణ కల్పించిన వారవుతారు, తద్వారా ప్రమాదాలను నివారించిన వారవుతారు.

# చిన్నారిని ఆశీర్వదించిన సర్పంచ్ దంపతులు



**విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రానికి చెందిన తడక సాంబయ్య గౌడ్, సమ్మక్క దంపతుల మనుమరాలు ముక్కెర హరీష్ గౌడ్, శృతి దంపతుల కుమార్తె హరి ప్రీతి నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ లు గురువారం పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన వస్త్రాలను బహుకరించారు.

# చెత్త పుత్రుడు జగన్



**ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్**

**విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో :** రాజకీయ మర్యాదలు పాటిం చడం చేతగాని అరాచకవాది, కన్న తల్లిని, తోడబుట్టిన చెల్లిని అగౌరవ పరిచే జగన్ ఒక చెత్త పుత్రుడని, అమరావతికి అడ్డుపడే అభివృద్ధి నిరోధకు డని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు. అభిమానులు ఆరాధ్య దైవంగా భావించే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను దత్తపుత్రుడు అంటూ పదేపదే సంబోధించ డంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక శాసనసభ్యుని విడిది కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ తీరు మారకపోతే ఇకనుంచి అతనిని చెత్త పుత్రుడు అని పిలుస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రజలందరికీ పవన్ కళ్యాణ్ దత్తపుత్రుడే అన్నారు. జగన్ పుట్టినరోజుకు పవన్ శుభాకాంక్షలు తెలియజేశారని జగన్ కు అలాంటి సంస్కారం లేదని అన్నారు. రాజకీయాల లో గెలుపు, ఓటమి సహజమ ని, పరస్పరం గౌరవించుకోవడం ముఖ్యమన్నారు. ఇకనుంచైనా జగన్ అసూయతో విషం కక్కటం మానాలని, సంస్కారవంతమైన భాష మాట్లాడాలని సూచించారు. విశాఖలో ప్రమాణ స్వీకారం చేస్తామంటూ ప్రగల్బాలు పలికిన జగన్ ను రాష్ట్ర ప్రజలు 11 సీట్లకు పరిమితం చేశార న్నారు. ఇప్పుడు మళ్ళీ మేమే వచ్చేస్తాము అంటూ ఉత్తర కుమారుడి ప్రగల్బాలు పలుకు తున్నారని విమర్శించారు. తండ్రి అధికారంలో ఉన్నప్పుడు 40వేల కోట్ల అవినీతికి పాల్పడి జైలుకు వెళ్లిన వ్యక్తి, తాను అధికారం చేపట్టి రాష్ట్ర ఖజానా ను దోపిడీ చేశారని విమర్శించారు.రాష్ట్ర నిధులే కాకుండా కేంద్రం నుంచి వచ్చే 15 వ ఫైనాన్స్ నిధులను కూడా దుర్వినియోగం చేశారని ఆరోపించారు. వైయస్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయనకు మనశ్శాంతి లేకుండా చేసిన చెత్త పుత్రుడు జగన్ అని వైయస్ పేరు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజలను దగా చేశారన్నారు . సంక్షేమం పేరుతో వేల కోట్లు అవినీతికి పాల్పడ్డారన్నారని. విమర్శించారు. కన్నతల్లిని, తోడబుట్టిన చెల్లిని కూడా మోసం చేసి బయటకు వెళ్లగొట్టిన ఘనుడు జగన్ అన్నారు. చెత్త పుత్రుడు జగన్ తన సైకో మనస్తత్వాన్ని అమరావతి విషయంలో మరోసారి రుజువు చేశారన్నారు.'మావిగన్' అంటూ ఎన్నడూ వినని పిచ్చి మాటలు మాట్లాడుతుంటే వైసీపీ నాయకులు కూడా అర్థం కాక తలలు పట్టుకుంటున్నార ని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్నఅయిదేళ్లలో మావిగన్ గురించి ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. రాజధాని అనేది రాష్ట్రానికి ఆయువు పట్టు లాంటిదని విషయాన్ని జగన్ గ్రహించాలన్నారు. అమరావతి ని పక్కనపెట్టి మూడు రాజధానులు అంటూ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారన్నారు. అధికారంలో ఉండగా ప్రజలకు మేలు చేయలేక పోయారని చెప్పారు రూ.2,50,000 కోట్లు సంక్షేమం చేసి, రూ.10 లక్షల కోట్లు అప్పులు చేశారని మిగతా 7,50,000 కోట్లు ఏమయ్యాయి అని ప్రశ్నించారు. అవినీతి పాలనతో తిరస్కారానికి గురైన వైసిపి తిరిగి ప్రజల విశ్వాసాన్ని పొందడానికి ప్రయత్నించాలన్నారు. పాదయాత్ర చేసినా, రోడ్లపై దొర్లుతూ దండాలు పెట్టినా వారి ఇష్టమని,ఏదైనా సంస్కారవంతంగా రాజకీయా లు చేయాలని అన్నారు. కూటమి ప్రభుత్వం హామీలు పూర్తిస్థాయిలో నెరవేర్చినప్పటికీ వైసీపీ వాళ్లకు కనిపించడం లేదన్నారు. రైతులకు సకాలంలో పంట సొమ్ము చేతికందే విధంగా చేశామన్నా రు. వచ్చేయడాది పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్నారు. అమరావతిలో అప్రతిహతంగా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. వైసిపి హయాంలో జలజీవన్ మిషన్ పథకాన్ని భ్రష్టు పట్టించారన్నారు. కూటమి వచ్చాక నిధులు తీసుకువచ్చి ప్రతి గ్రామానికి రక్షిత మంచినీరు అందే విధంగా చర్యలు చేపట్టామన్నారు. గత ఐదేళ్లలో ధ్వంసమైన రోడ్లు డ్రైన్లను పూర్తిస్థాయిలో తిరిగి నిర్మించామన్నారు. రెండవ వేసవి నీటినిల్వ ట్యాంకును త్వరలో పూర్తి చేస్తామన్నారు. గత రెండు సంవత్సరాలనుండి భారీ ఎత్తున అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ముందుకెళ్తున్నామని చెప్పారు. ఇప్పటికైనా వాస్తవ దృక్పథంతో మాట్లాడాలని అసత్య ప్రచారం చేస్తే ప్రజలు వైసిపిని నమ్మే పరిస్థితి లేదన్నారు. సమావేశంలో కూటమి నాయకులు వాడపల్లి సుబ్బరాజు , మద్దిపాటి ధర్మేంద్ర,నీలపాల దినేష్ మాట్లాడారు.

# రైతుల మేలు కోసమే ధాన్యం కేంద్రాల ఏర్పాటు....



పాడైపోయిన గోనె సంచులను ఎట్టి పరిస్థితులలోనూ రైతులకు అందించవద్దు...

రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలి..

యనమదుర్రు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు...



**విజేత,భీమవరం ;** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మండలం యనమదుర్రు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆర్డీవో ప్రవీణ్ కుమార్ రెడ్డి, టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించి మాట్లాడారు. రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలిగినా వెంటనే సంబంధిత అధికారులకు తెలియ జేయాలని సూచించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు కృషి చేయాలన్నారు. పాడైపోయిన గోనె సంచులను ఎట్టి పరిస్థితులలోనూ రైతులకు అందించవద్దని, రైతులకు అందించే గోనె సంచుల విషయంలో రైతుల నుండి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ రబీ సీజన్ ధాన్యం కొనుగోళ్ల కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,917 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారని, కొనుగోలు చేసిన 24 గంటల్లో డబ్బులను రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోళ్లు వేగంగా పారదర్శకంగా జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఆర్డీవో ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల ఇబ్బందులను తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటామన్నారు. టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్ధసారధి, రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, కృష్ణ బలిజ పూసల కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు, ఏపీఐఐసీ డైరెక్టర్ చెనమల్ల చంద్రశేఖర్, ఎఎంసి వైస్ చైర్మన్ బండి రమేష్ మాట్లాడుతూ రైతులు దళారీల బారినపడి నష్టపోవద్దనే ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తోందని, రైతుల మేలు కోసమే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో అధికారులు, గ్రామస్తులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## శ్రీవారి బ్రహ్మోత్సవాల బ్రోచర్ ను ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు....

తప్పకుండా భీమవరం వస్తా .. సీఎం చంద్రబాబు....



**విజేత,భీమవరం ;** భీమవరం హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీపద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి వారి 15వ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాల బ్రోచర్ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. రాజధాని అమరావతిలోని ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యాలయంలో రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా మంత్రి నిమ్మల రామానాయుడు, ఆలయ అధ్యక్షులు కంతేటి వెంకటరాజు, పెన్నాడ శ్రీను, సింగపూర్ అప్పన్న లు గురువారం సీఎం చంద్రబాబు ను కలిసి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల వివరాలను తెలియజేసారు. ఈనెల 11వ తేదీ నుంచి 18వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయన్నారు. భీమవరం వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని సందర్శించాలని కోరారు. దీనిపై సీఎం చంద్రబాబు మాట్లాడుతూ గతంలో కూడా మీరు చెప్పడం జరిగిందని, తప్పకుండా భీమవరం వస్తానన్నారు. భీమవరం వెళ్ళినప్పుడు ఈ దేవాలయం ప్రోగ్రామ్ పెట్టాలని సీఎం కార్యాలయ అధికారులకు సూచించారు.

## తండ్రిని దేవుడిలా పూజించడం అభినందనీయం



**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో :** తండ్రిని విగ్రహ రూపంలో ఏర్పాటు చేసి దేవుడిలా పూజించడం అభినందనీయమని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కొమ్ముగూడెం లో ఏర్పాటు చేసిన ఆలపాటి గంగరాజు విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ తండ్రి గంగరాజును విగ్రహ రూపంలో సజీవంగా నిలిపి ఉంచార న్నారు. పట్టణ ప్రాంతాల్లో తల్లిదండ్రులు చనిపోతే మరచిపోయే పరిస్థితి ఉందనిన్నా అయితే, గ్రామీణ ప్రాంతాల్లో మంచి సంప్రదాయం కొనసాగుతోందన్నారు. తల్లిదండ్రులను దైవంలా చూడాలన్నారు. గతంతో పోల్చుకుంటే తల్లిదండ్రులను మంచిగా చూసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. వృద్ధాప్యం పైబడిన తల్లిదండ్రులే మనకు మార్గదర్శకులని పేర్కొన్నారు. మన కాళ్లపై మనం నిలబడగల గడానికి కారణం వారు ఇచ్చిన శక్తి సామర్థ్యాలేనని గుర్తు చేశారు. జడ్పిటిసి ఆంజనే యులు, మాజీ ఎంపీపీ పరిమి రవికుమార్, మాజీ సర్పంచ్ సూర్పని వెంకటరావు, గంగరాజు కుమారులు ఆలపాటి శ్రీనివాస్, ఆలపాటి నాగేశ్వరరావు, ఆలపాటి అమ్మిరాజు పాల్గొన్నారు.

## రైతులకు మేలు చేసేలా కూటమి ప్రభుత్వం చర్యలు ఎమ్మెల్యే అంజిబాబు...





**విజేత,భీమవరం :** గత ప్రభుత్వ హయాంలోని 22ఏ నిషేధిత భూముల జాబితాలోని తప్పిదాలను సరిచేస్తూ, రైతులకు మేలు చేసేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. కొణితివాడ గ్రామంలో 22 ఏ రిజిస్టర్ లో నమోదు కాబడిన నిషేధిత భూములపై గ్రామసభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ అనవసరంగా 22ఏ లో పెట్టిన పట్టా భూములను తొలగించి, రైతులకు పూర్తి హక్కులు కల్పించడమే లక్ష్యంగా గ్రామ సభల్లో వచ్చిన ఫిర్యాదులను పరిశీలిస్తున్నామన్నారు. కార్యక్ర మంలో అధికారులు, గ్రామస్థులు, కార్పోరేషన్ డైరెక్టర్లు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలోని స్వర్ణ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈ నెల 13న బహిరంగ వేలం



**విజేత రామసముద్రం :** రామసముద్రం మండలం లోని శ్రీనివాసపురం రోడ్డులోని స్వర్ణ గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీకి చెందిన 2026-27ఆర్థిక సంవత్సరానికి వేలం పాట ఈ నెల 13 న ఉదయం 11గంటలకు వారపు సంత, బస్టాండ్ గేటు, దినసరి మార్కెట్ బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి మునిస్వామి నాయక్ తెలిపారు. వేలం పాటలో పాల్గొనేవారు సంతకు రూ. 1.10లక్షలు, బస్టాండ్ రూ. లక్ష, మార్కెట్ కు రూ. లక్ష డిపాజిట్ చెల్లించాలి, వేలం పాట దక్కించుకున్న పాటధారుడు వెంటనే మిగతా మొత్తం చెల్లించాలి, పంచాయతీకి బాకీలు లేని వారికే అవకాశం ఉంటుందని పంచాయతీ సెక్రటరీ మునిస్వామి నాయక్ తెలిపారు.

## ఈనెల 12 నఏపీ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష




**విజేత రామసముద్రం :** రామసముద్రం మండలం లోని ఊలపాడు గ్రామ పంచాయతీ దిన్ని పల్లె సమీపంలోని ఏపీ మోడల్ స్కూల్ 2026-27 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష ఈ నెల 12 న నిర్వహించనున్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష జరుగుతుందని ప్రిన్సిపాల్ మునిస్వామి నాయక్ తెలిపారు. మొత్తం 154 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని, అభ్యర్థులు ఆన్ లైన్ లో హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకుని పరీక్షకు అరగంట ముందే కేంద్రానికి చేరుకోవాలని ప్రిన్సిపాల్ మునిస్వామి నాయక్ సూచించారు.

## కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో గర్భిణీ స్త్రీలకు భోజనాలు పంపిణీ





**విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి :** స్థానిక ప్రభుత్వాసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు భోజనాలను వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరరావు,ఆస్పత్రి చైర్మన్ వాగు రాజేష్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ టిడిపి యువనాయకులు బొదిరెడ్డి గోపాలకృష్ణ,మూది నారాయణ స్వామి లు హాజరై భోజనాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశాల మేరకు ప్రతినెల తొమ్మిదో తారీఖున గర్భిణీ స్త్రీలకు దాతల సహకారంతో భోజనాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈరోజు ముమ్మిడిశెట్టి మణికంఠ పుట్టినరోజు సందర్భంగా వారి ఆర్థిక సాయంతో భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.గర్భిణీ స్త్రీలు పౌష్టిక ఆహారం తీసుకోవాలన్నారు.ఇప్పటికే ఆస్పత్రి ఆవరణలో ప్రతి సోమవారం మజ్జిగ చలివేంద్రం,ప్రతిరోజు మంచినీటి చలివేంద్రం ఏర్పాటు చేసిన వివేకానంద సేవా సమితి సభ్యులకు,చైర్మన్ వాగు రాజేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపర్డెంట్ రమేష్,కూటమి శ్రేణులు బుగతా శ్రీను,సామంతుల గోపి,ఎండగుండి నాగబాబు,అనంతారపు రాజు,గొల్లపూడి త్రిమూర్తులు,స్కూల్ చైర్మన్ శ్రీను,శంకర్,చలంచర్ల నాగేశ్వరరావు,వాగు బద్రిష్,ఆస్పత్రి సిబ్బంది చక్రవర్తి,ప్రమీల,గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ దంపతులు



**విజేత ,గణపురం :** గణపురం మండల కేంద్రంలో నూతన తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన అడ్లూరి రాజేశ్వరరావు ను గురువారం గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక, శ్రీనివాస్ దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులు మాట్లాడుతూ గణపురం గ్రామ అభివృద్ధిలో తమకు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. అందుకు తహసిల్దార్ సానుకూలంగా స్పందించారు.

## మృతుని కుటుంబానికి 25 కిలోల బియ్యం అందజేసిన ఆది జాంబవ యూత్ అసోసియేషన్



**విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రలో ఎస్సీ కాలనీ వాసి ఇటీవల మృతి చెందిన పెండ్యాల తిరుపతి కుటుంబ సభ్యులను పరామర్శించి 25 కిలో బియ్యం 5 లీటర్ల వంట నూనె క్యాన్ అందజేసిన ఎర్రమ్మ గడ్డ అది జాంబవ యూత్ అసోసియేషన్ సభ్యులు. ఈ కార్యక్రమం లో యూత్ కమిటీ అధ్యక్షులు జన్నె పవన్ కల్యాణ్, గౌరవ అధ్యక్షులు సామర్ల నాగరాజు, గౌరవ సలహాదారు మంద మహేష్, యూత్ కమిటీ సభ్యులుకొయ్యల.రమేష్,రేణుకుంట్ల ఆనంద వర్ధన్, మెరుగు శంకర్,చిలువేరు విద్యా సాగర్,కొయ్యల.మురళి, పెండ్యాల శ్రీకాంత్,దుప్పటి,అంజి, ఆలూరి.విన్ను, ఇంజపెల్లి రిషి, కటుకురీ. చింటు సామర్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## చిగురుమామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,పల్లె దవఖాన తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ప్రజలు మెచ్చేలా వైద్య సేవలు అందించండి.

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా





**విజేత :చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సందర్శించారు. ఈ సందర్భంగా వైద్య సేవలపై పేషంట్లతో మాట్లాడారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా సేవలు ఎలా ఉన్నాయని ఆరా తీశారు. అదేవిధంగా వైద్యులతోనూ మాట్లాడారు.ప్రజలు మెచ్చే విధంగా వైద్య సేవలు అందించాలని అప్పుడే వైద్యులకు ప్రజల్లో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. దీంతోపాటు ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం మరింత పెరుగుతుందన్నారు. పేషంట్లకు బాధ్యతయుతంగా వైద్య సేవలు అందించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసీ ఓపి గది ఇతర విభాగాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా పక్కనే ఉన్న పల్లె దవాఖాన ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఇక్కడ వైద్య సేవలపై అటు ప్రజలు ఇటు అధికారులతోనూ మాట్లాడారు.ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలంతా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. రెండు చోట్ల మందులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డిపిఓ జగదీశ్వర్ తహసిల్దార్ రమేష్ వైద్యాధికారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విజయ గణపతి ఆలయ అభివృద్ధి కోసం లక్ష రూపాయలు విరాళం!

బిఆర్ఎస్ పార్టీ జిహెచ్ఎంసి కార్పొరేటర్ అభ్యర్థి జాలిగం రాకేష్!!



**విజేత, శివంపేట :** కుత్బుల్లాపూర్ పరిధిలోని 132 వ డివిజన్ న్యూ వివేకానంద నగర్ కాలనీలో శ్రీ విజయ గణపతి ఆలయ అభివృద్ధి కోసం విరాళం అందజేయగలరని ఉత్సవ కమిటీ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి జాలగం రాకేష్ ను ఉత్సవ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. వారి కోరిక మేరకు శ్రీ విజయ గణపతి ఆలయ అభివృద్ధి కోసం తన వంతు సహాయముగా లక్ష రూపాయలు కమిటీసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ పార్టీ జిహెచ్ఎంసి కార్పొరేటర్ అభ్యర్థి జాలిగం రాకేష్ మాట్లాడుతూ భక్తి సేవ సమాజ అభివృద్ధి కోసం ముందుకు పోవాలి అనేది తన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ విజయ గణపతి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు దాస్ గౌడ్, సత్తయ్య గౌడ్, విశాల్, శంకర్, దేవరాజు, మరియు ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీ సీనియర్ డైరెక్టర్ భాస్కర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పాములపర్తిలో ప్రమాదవశాత్తు దగ్ధమైన ఈత వనం

### ప్రభుత్వం ఆదుకొని తమకు న్యాయం చేయాలని గౌడ సంఘం డిమాండ్



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలో బుధవారం ప్రమాదవశాత్తు ఈతవనం దగ్ధమైంది. పాములపర్తి గ్రామ గౌడ సంఘంకు చెందిన సుమారు 1ఎకరా 20గుంటల విస్తీర్ణంలో ఉన్న రెండు వేలకు పైగా ఈత చెట్లు కాలీ బూడిదవడంతో గౌడ సంఘం సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల క్రితం ఫారెస్ట్ అధికారులు,ఎక్సైజ్ అధికారులతో కలిసి ఈత చెట్లు నాటడం జరిగిందని,కల్లు గీయడానికి చేతుకు వచ్చిన చెట్లు పూర్తిగా కాలిపోవడంతో తమకు జీవనాధారం లేకుండా పోయిందని ప్రభుత్వం ఆదుకొని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోచయ్య గౌడ్,రాజేష్ గౌడ్,మహేష్ గౌడ్,లక్ష్మణ్ గౌడ్,స్వామి గౌడ్,గౌడ సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

## చిగురుమామిడి జడ్పిహెచ్ఎస్ స్కూల్, ముల్కనూర్ మోడల్ స్కూల్ సందర్శన

### విద్యార్థులు మంచి ప్రతిభ చూపాలి

### జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా





**విజేత :చిగురుమామిడి :** ముల్కనూర్ మోడల్ స్కూల్ ఫలితాల్లో సరికొత్త చరిత్ర సృష్టించాలనీ, ఇందుకు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరచాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. గురువారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ను కలెక్టర్ సందర్శించారు. పాఠశాల పరిసరాలను పర్యవేక్షించారు. పాఠశాల విస్తీర్ణం ఎంత విద్యార్థులు ఎంతమంది చదువుతున్నారు. విద్యాభ్యాసం ఎలా ఉంది తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముల్కనూర్ గ్రామంలోని మోడల్ స్కూల్ ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. ఎలా చదువుతున్నారు.వసతులు ఎలా ఉన్నాయి.పరీక్షలు ఎలా రాస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు.మోడల్ స్కూల్ పరిసరాలు, భవన సముదాయాన్ని పరిశీలించారు. ఏమైనా పెండింగ్ వర్క్ ఉంటే వెంటనే కంప్లీట్ చేయాలని ఆదేశించారు. విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓకే మహేశ్వర్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ తహసిల్దార్ ముద్దసాని రమేష్ ఎంపీడీవో విజయ్ కుమార్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్, స్థానిక ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో కొత్త విభాగాల ప్రారంభం





**అక్షర విజేత, దుండిగల్ :-** దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో ఆధునిక సదుపాయాల విస్తరణలో భాగంగా పలు కీలక విభాగాలను గురువారం కుత్బుల్లాపూర్ డిసిపి ఎన్. కోటిరెడ్డి ప్రారంభించారు. స్టేషన్‌ను సందర్శించి కొత్తగా నిర్మించిన మాల్కానా రూమ్, కోర్టు రికార్డు రూమ్, అలాగే ఏఎస్ఐలు మరియు హెడ్ కానిస్టేబుళ్ల కోసం ఏర్పాటు చేసిన వర్క్ స్టేషన్లను ప్రారంభించారు.ఈ కార్యక్రమం సందర్భంగా డిసిపి కోటిరెడ్డి పోలీస్ స్టేషన్‌లో నిర్వహణ వ్యవస్థను సమీక్షించారు. అనంతరం ఏసీపీ శంకర్ రెడ్డితో కలిసి కోర్టు రికార్డులను పరిశీలించి, వాటి నిర్వహణలో మరింత పారదర్శకత, సమర్థత పెంపొందించేందుకు తగు సూచనలు చేశారు.స్టేషన్‌లో ఏర్పాటుచేసిన ఈ సదుపాయాలు పోలీస్ కార్యకలాపాలను మరింత వేగవంతం చేయడంలో, కేసుల పరిశీలన మరియు రికార్డు నిర్వహణలో సౌలభ్యం కల్పిస్తాయని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామకోటి రామరాజుకు భద్రాచలంలో ఘన సన్మానం

### రామకోటి రామరాజు భక్తికి 100కిలోల ముత్యాల తలంబ్రాలు

### గోటి తలంబ్రాల్లో చూపిన రామభక్తి అమోఘం

### భద్రాచల దేవస్థాన ఏఈవో శ్రావణ్ కుమార్

### గ్రామ, గ్రామాన రామభక్తి నింపడం ఓ అద్భుత ఘట్టం



**విజేత గజ్వేల్ :** రామ నామమే ప్రాణమని గత 30యేండ్ల నుండి ప్రతి వ్యక్తిచే రామకోటి వ్రాపిస్తున్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వారు.భద్రాచల సీతారాముల కళ్యానానికి ప్రతి సంవత్సరం గోటి తలంబ్రాలు కూడా అందిస్తుంటారు. ఈ సారి 300కిలోలు అందించారు. గురువారం నాడు భద్రాచల దేవస్థానం ఏఈవో శ్రావణ్ కుమార్ సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజును శాలువాతో ఘనంగా సన్మానించి 100కిలోల ముత్యాల తలంబ్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏఈవో శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రామకోటి రామరాజు నిస్వార్థ రామసేవ అమోఘం అన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, గ్రామాన తిరిగి గోటితో వడ్లను ఓలిపించి ప్రతి సంవత్సరం సీతారాముల కళ్యాణానికి అందించడం రామకోటి రామరాజు రామభక్తి ఎంత గొప్పదో మాటలో చెప్పలేనిదని కొనియాడారు. గత 30యేండ్ల నుండి ప్రతి భక్తునిచే రామకోటి రామ నామాన్ని వ్రాయించడం జీవితాన్నే రామునికి అంకితం చేసి అపర రామదాసుగా చరిత్రలో నిలిచిపోయాడన్నారు. మరో భక్త రామదాసుగా గతంలోనే కీర్తించామని తెలిపారు. 20కిలోలు ఒకసారి, 150కిలోలు రెండోసారి, 250కిలోలు మూడోసారి, నాలుగో సారి 300కిలోలు ఇవ్వడం కృషి, పట్టుదల ఉన్న రామకోటి రామరాజుకే సాధ్యం అన్నారు. రామకోటి రామరాజు మాట్లాడుతూ త్వరలో భక్తులందరికి తలంబ్రాలు ఉచితంగా పంపిణి చేస్తానన్నారు. ఈ కార్యక్రమం ఆలయ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పెనుబల్లి మండలంలో బీఆర్ఎస్ ధర్నా తహసిల్దార్‌కు మెమోరాండం

### ధాన్యం కొనుగోలు కేంద్రాలపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసన



**విజేత, సత్తుపల్లి :** జిల్లా బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో పెనుబల్లి మండల బీఆర్ఎస్ నాయకులు గురువారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, నిర్వహణలో ప్రభుత్వ వైఖరిపై నిరసన తెలుపుతూ తహసిల్దార్‌కు మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెక్కిలాల లక్ష్మణరావు మాట్లాడుతూ, ప్రజలకు అమలు కాని హామీలతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని ఆరోపించారు. రెండుసార్లు రైతుబంధు, బోనస్ నిలిపివేసిందని, యూరియా సరఫరాలో కూడా విఫలమైందని అన్నారు. రైతులు పండించిన వరి, మొక్కజొన్న పంటలను కొనుగోలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. మండలంలోని కొద్ది గ్రామాల్లో మాత్రమే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారని, అన్ని గ్రామాల్లో వెంటనే కేంద్రాలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని, దీనికి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కనగాల వెంకటరావు మాట్లాడుతూ, గత నెల రోజులుగా రైతులు వరి కోతలు చేపడుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడంతో రైతులు దళారులకు ధాన్యం అమ్ముకుని నష్టపోతున్నారని అన్నారు. ఇంకా అనేక గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదని, ప్రారంభించిన చోట్ల కూడా కాటాలు వేయడంలో ఆలస్యం జరుగుతోందని విమర్శించారు. ధాన్యాన్ని ఏ మిల్లులకు పంపాలన్న దానిపై స్పష్టత లేకుండా కేంద్రాలను ప్రారంభించడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, కాటాలు వేయాలని, రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చెక్కిలాల మోహనరావు, కోటగిరి సుధాకర్ బాబు, సర్పంచులు బానోత్ పాప, కొంగల రాంబాబు, ఎరమల శ్రీనివాసరెడ్డి, కొప్పుల రంగారావు, ఆళ్ల రాంబాబు, ముత్తం పురుషోత్తంరావు, ఏటుకూరు చిన్నబాబు, మల్లెల సతీష్, గుణగంటి లక్ష్మీనారాయణ, వేముల బాబురావు, వంగా చిన్నపండు, వేముల సురేష్, కోమటి ప్రసాద్, మోరంపూడి మధు, పోతురాజు కృష్ణారావు, వర్దెబోయిన నాగేశ్వరరావు, ఏటుకూరు వెంకట అప్పారావు, పొట్లపల్లి శివశంకర్, పొట్లపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమీక్ష త్వరిత పరిష్కారాలకు ఆదేశాలు



**విజేత,కంగ్టి :** కంగ్టి మండల కేంద్రంలోని బసవ ప్రదీప్ కళ్యాణ మండపంలో నారాయణఖేడ్ శాసనసభ్యుడు డాక్టర్ పి. సంజీవరెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులతో సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ మరియు తాగునీటి సమస్యలపై విస్తృతంగా చర్చించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలను సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడం కోసం తాను స్వయంగా గ్రామాలకు వెళ్లి ప్రజలతో మమేకమవుతున్నానని తెలిపారు. ప్రజల సమస్యలను కేవలం వినడమే కాకుండా, సంబంధిత అధికారులను వెంట తీసుకెళ్లి అక్కడికక్కడే సమస్యలను నమోదు చేయించి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దీంతో ప్రజల్లో విశ్వాసం పెరిగిందని ఆయన పేర్కొన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. లో-వోల్టేజ్ సమస్యలు ఉన్న ప్రాంతాల్లో కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను వెంటనే మరమ్మతు చేయాలని సూచించారు. ముఖ్యంగా రైతులకు సాగునీటి అవసరాలకు అనుగుణంగా సరిపడా విద్యుత్ అందేలా ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేశారు. అలాగే గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులకు ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి తాగునీరు సమృద్ధిగా అందేలా కృషి చేయాలని ఆదేశించారు. పైపులైన్లలో లీకేజీలను వెంటనే గుర్తించి మరమ్మతులు చేయాలని, నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించడం ప్రభుత్వ ప్రాధాన్యతలో భాగమని పేర్కొన్నారు. ప్రభుత్వ లక్ష్యం ప్రజలకు మెరుగైన సేవలు అందించడం మాత్రమేనని, అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి సమస్యలను వెంటనే పరిష్కరించాల్సిన బాధ్యత ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యుత్ శాఖ మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖకు చెందిన అధికారులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశం ద్వారా మండలంలోని సమస్యలకు త్వరిత పరిష్కారాలు లభిస్తాయనే ఆశాభావాన్ని ప్రజలు వ్యక్తం చేశారు.

## టీవీఎస్ ఎక్సల్ పై నుండి పడి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**విజేత,రాయికోడ్:** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం సంగాపూర్ గ్రామానికి చెందిన నడిమిదొడ్డి యేసయ్య(60) బుధవారం పని నిమిత్తం టీవీఎస్ ఎక్సల్ బండిపై తాటిపల్లి గ్రామానికి వెళ్లి తిరిగి స్వంత గ్రామానికి వస్తుండగా సంగాపూర్ చౌరస్తా సమీపంలో ఉన్న ములమలుపు వద్ద అదుపుతప్పి పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి కుటుంబ సభ్యులు వెంటనే హుటాహుటిన 108 అంబులెన్స్ లో జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స చేసి సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాలని డాక్టర్ లు సూచించారు.సంగారెడ్డి లో పరిశీలించి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని ఉస్మానియా ఆసుపత్రి కి తీసుకెళ్లగా గురువారం మృత్యువాత పడ్డారు దింతో యేసయ్య కుమారుడు జగన్ పిర్యాదుతో కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## సత్తుపల్లిలో ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి: సిఐటియు డిమాండ్

### ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాల అసోసియేషన్ అధ్యక్షుడికి వినతిపత్రం.



**విజేత, సత్తుపల్లి :** ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్ల సమస్యలను తక్షణం పరిష్కరించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సత్తుపల్లి ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాల అసోసియేషన్ అధ్యక్షుడు పసుపులేటి నాగేశ్వరావుకు డ్రైవర్ల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొలికపోగు సర్వేశ్వరరావు మాట్లాడుతూ, గత కొంతకాలంగా ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా డ్రైవర్లకు కనీస వేతనాలు చెల్లించాలని, ప్రతి సంవత్సరం రెండు జతల యూనిఫాం ఇవ్వాలని కోరారు. అలాగే ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించడంతో పాటు ప్రతి బస్సులో క్లీనర్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. డ్రైవర్లకు ఏడాదికి సరిపడా వేతనాలు అందించడంతో పాటు ప్రతి నెల కనీసం ఒక రోజు సెలవు ఇవ్వాలని యాజమాన్యాన్ని కోరారు. ఈ సందర్భంగా యాజమాన్యం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చింది. ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి సత్యనారాయణతో పాటు జి. రాము, సాయి, రామకృష్ణ, కోటేశ్వరరావు, మస్తాన్, వెంకటేష్, బాజీ, సూరిబాబు, ఏసుబాబు, లక్ష్మణరావు, నాగరాజ్, అమీర్, మహేష్, అశోక్, నాగరాజు, నరసింహారావు, పాపారావు, బాలరాజు, గోపి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జీవన్ రెడ్డితో కలిసి కేటీఆర్ ప్రెస్ మీట్



**విజేత, జగిత్యాల ప్రతినిధి :** జీవన్ రెడ్డి కేసీఆర్ సూచన మేరకు మా సహచరులందరితో కలిసి సాదరంగా ఆహ్వానించేందుకు వచ్చాం 2014 ఎన్నికలకు ముందే కేసీఆర్ జీవన్ రెడ్డిని ఆహ్వానించారు. కానీ, నిబద్ధత గల నాయకుడిగా ఆయన కాంగ్రెస్ తోనే కొనసాగారుకేసీఆర్, జీవన్ రెడ్డి బంధం ఈనాటిది కాదు.. జూన్ 2, 2014లో ముఖ్యమంత్రిగా పదవి చేపట్టాక మొట్టమొదటి సారి జగిత్యాలకు వచ్చారు. ఆరోజు బోర్నపల్లి బ్రిడ్జి గురించి జీవన్ రెడ్డి కేసీఆర్ ను అడిగారుఆయన అడిగిందే తడవుగా కరీంనగర్ జిల్లాలో మొట్టమొదటి సాంక్షన్ ఇచ్చారు. షుగర్ ఫ్యాక్టరీపై జీవన్ రెడ్డి ఫైట్ చేశారు ఆ క్రమంలోనే కేసీఆర్ మహారాష్ట్ర తరహా కో ఆపరేటివ్ సొసైటీ పద్ధతిలో పెడదామన్నారు. పార్టీ బలోపేతానికి జీవన్ రెడ్డి చేరిక బాగుంటుందని జగిత్యాల నాయకత్వం కూడా మద్దతు తెలిపింది.రేవంత్ సర్కార్ పై ఫైర్.. కాలం నెట్టుకొచ్చే ప్రభుత్వం ఇదిమూడు సార్లు రైతుబంధు ఎగ్గొట్టారు70 లక్షల కోట్లు రైతులకు బకాయి పడ్డారు. బాసరలో ముఖ్యమంత్రి భాష అసహ్యంగా ఉంది నిఖార్సైన జీవన్ రెడ్డి వంటి నేతలను అవమానపరుస్తోంది ఈ కాంగ్రెస్. నేను భట్టి ఇంటికి పెళ్లికి పోయినప్పుడు కూడా వంద మంది రాబోయేది మీ ప్రభుత్వమేనన్నారు. కేసీఆర్ ను కూడా కలిసి తన నిర్ణయం ప్రకటిస్తామన్నారు జీవన్ రెడ్డి జీవన్ రెడ్డికి పార్టీలో సముచిత స్థానం ఉంటుంది.

## దహన సంస్కారాలకు రామకృష్ణ సేవాసమితి ఆర్థిక సహాయం



**విజేత చొప్పదండి :** చొప్పదండి పట్టణంలో రామకృష్ణ సేవా సమితి ద్వారా నిర్వహిస్తున్న పేదవారి దహన సంస్కారాల ఆర్థిక సహాయంలో భాగంగా గురువారం చొప్పదండి మున్సిపాలిటీ 11వ వార్డు పరిధిలోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్ సమీపంలో నివాసం ఉంటున్న కీర్తి శంకరయ్య 50 సంవత్సరాలు గల వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందగా వారు పేదవారు అయినందున అంత్యక్రియలకు రామకృష్ణ సేవాసమితిని ఆర్థిక సహాయం కోరగా దాత రొడ్డవేణి శ్రీనివాస్ తండ్రిరొడ్డవేణి రాములు స్పందించి 5000/- రూ ఆర్థిక సహాయం సేవాసమితిఅధ్యక్షులు కొక్కుల కనకయ్య, కౌన్సిలర్ పిట్టల వేంకటేష్ సమక్షంలో సభ్యులు విశ్వహింద్ పరిషత్ మండల అధ్యక్షులు పడకంటి కృష్ణ చేతుల మీదుగా వారి కుటుంబసభ్యులకుఅందించారు. వారి కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం చేసిన రొడ్డవేణి శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు

## కేంద్ర కార్యదర్శి ని సత్కరించిన జిల్లా కలెక్టర్



**విజేత గోపాలపట్నం :** పిఎం శ్రీ పాఠశాలల పనితీరును నిర్వహణ ను పరిశీలించేందుకు విశాఖ కు వచ్చిన కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖా కార్యదర్శి రాఘవ లాంగర్ ను గురువారం కలెక్టర్ ఎం అభిషిక్తు కిషోర్ తన చాంబర్లో ఆత్మీయంగా సత్కరించారు,ఈ సందర్భంగా ఆయనకు జ్ఞాపిక ను అందజేశారు.

## ఎన్యూమరేటర్లు గృహ గణన సర్వే పై 3 రోజులు శిక్షణ

### తహసిల్దార్ సాయిరాజు



**విజేత పోలవరం :** పోలవరం మండలంలో నిర్వహించనున్న గృహ గణన 2027 సర్వే కు సంబంధించి ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్లకు మూడు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు పోలవరం తహసిల్దార్ సాయిరాజు తెలిపారు.పోలవరం మండలం వెలుగు కార్యాలయంలో గురువారం తహసిల్దార్ సాయిరాజు అధ్యక్షతన మొదటి రోజు శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ శిక్షణ తరగతులకు మాస్టర్ ట్రైనర్లుగా ఉప్పే మహా లక్ష్మయ్య ,మూర్తి పాల్గొని ఎన్యూమరేటర్లు , సూపర్వైజర్లకు డిజిటల్ పరికరాల వాడకంపై, మొబైల్ యాప్, డేటా ఎంట్రీ, వాటిపై ప్రత్యేక శిక్షణ ఇచ్చి సర్వేపై అవగాహన కల్పించారు.. అనంతరం తహసిల్దార్ సాయిరాజు మాట్లాడుతూ గృహ గణన 2027 సర్వే గురించి ఏప్రిల్ 9వ తేదీ నుండి 11వ తేదీ వరకు ఎన్యూమరేటర్లు , సూపర్వైజర్లకు శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మే ఒకటో తేదీ నుంచి మే 31 వ తేదీ వరకు గృహ గణన 2027 సర్వే నిర్వహించడం జరుగుతుందని ఆ సమయంలో సర్వే కోసం మీ ఇంటికి వచ్చే ఎన్యూమరేటర్లు , సూపర్వైజర్లకు ప్రజలు సహకరించి వారు అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇవ్వాలని సూచించారు ..సేకరించిన డేటాను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని ఎన్యూమరేటర్లు సూచించారు. దేశంలోనే తొలిసారిగా గృహ జనగణన ప్రక్రియను పూర్తిగా డిజిటల్ విధానంలో సర్వే జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కంభంపాటి శ్రీనివాసరావు ఏఎస్ఓ నవత, ట్రైనర్లు ఉప్పెలక్ష్మయ్య, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రాధాకృష్ణ ఎబిఎన్లో కొత్త పలుకు పేరుతో చేసిన వ్యాఖ్యల పట్ల బహిరంగ క్షమాపణ చెప్పాలి...

### తణుకు లో వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం...



**విజేత,భీమవరం :** ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ ఎబిఎన్లో కొత్త పలుకు పేరుతో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి, పార్టీని ముఖ్యంగా పార్టీ నాయకుల భార్యలను నీచ నికృష్ట మైన భాషతో దూషించినందున క్షమాపణ చెప్పాలి డిమాండ్ చేస్తూ వైఎస్ ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా ఇంచార్జ్ ముదునూరి ప్రసాద్ రాజు ఆధ్వర్యంలో తణుకు నరేంద్ర సెంటర్ నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథు లుగా జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాద్ రాజు మాజీ మంత్రివర్యులు తణుకు నియోజకవర్గం సమన్వయ కర్త కారుమూరి నాగేశ్వరావు ఎమ్మెల్సీ కావూరుశ్రీను భీమవరం నియోజక వర్గ సమన్వయకర్త చినిమిల్లి వెంకట రాయుడు పాలకొల్లు నియోజవర్గ సమన్వయకర్త గుడాలగోపి,నరసాపురం పార్లమెంటు ఇంచార్జ్ గూడూరి ఉమాబాల పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ తక్షణమే ఏబీఎన్ రాధాకృష్ణ మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఎస్ ఈస్సి మెంబర్ తణుకు నియోజక వర్గం పరిశీలకులు కొట్టు నాగేంద్ర పార్లమెంట్ సెక్రటరీ ఆచంట నియోజ కవర్గ పరిశీలకులు ఎడ్ల తాతాజీ, పార్ల మెంట్ సెక్రటరీ ఏఎస్ రాజు,ఎస్ఎస్సి మెంబర్ ఎంబీసీ కార్పొరేషన్ ప్రెసి డెంట్ వీరన్న నరసాపురం మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రి వెంకటరమణ మరియు ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నరు

## ఇరాన్ విద్యార్థులకు రూ. 1 లక్ష ఆర్థిక సాయమందించిన జిల్లా కలెక్టర్





**విజేత విశాఖ బ్యూరో :** యుద్ధ నేపథ్యంలో ఏర్పడిన క్లిష్ట పరిస్థితులను వివరిస్తూ ఆర్థిక సాయం కోరిన ఇరాన్ విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ రూ.1 లక్ష ఆర్థిక సాయం అందజేశారు. జిల్లా సంజీవని నిధి నుంచి రూ.50 వేలు విలువ గల చెక్కును, కనకమహాలక్ష్మి దేవస్థానం సమకూర్చిన రూ.50 వేలు నగదును కలెక్టర్ తన ఛాంబర్లో గురువారం సాయంత్రం వారికి అందించారు,ఏయూలో ఫార్మసీ కోర్సు చదువుతున్న జినాబ్, సోల్మాజ్ అనే విద్యార్థులు బుధవారం జిల్లా రెవెన్యూ అధికారిని కలిసి వినతి పత్రం ఇచ్చిన క్రమంలో కలెక్టర్ ఈ చర్యలు తీసుకున్నారు.

## టీసీఎస్ బాటలోనే వాల్మార్ట్.. హెచ్-1బీ వీసా అభ్యర్థుల నియామకాలు నిలిపివేత..!



అమెరికా లో ఉద్యోగం చేయాలనుకునే వారికి డొనాల్డ్ ట్రంప్ భారీ షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. విదేశీ నిపుణుల నియామకానికి జారీ చేసే హెచ్-1బీ వీసా దరఖాస్తులపై వార్షిక రుసుంను లక్ష డాలర్లకు పెంచారు. ట్రంప్ నిర్ణయంతో అమెరికాలో కార్యకలాపాలు సాగిస్తున్న టెక్ సంస్థల్లో గందరగోళం నెలకొంది. ఈ ఫీజు పెంపు కారణంగా, వీసా అభ్యర్థులను నియమించుకోవడంలో పలు టెక్ సంస్థలు వెనకడుగు వేస్తున్నాయి. ట్రంప్ నిర్ణయంతో ఈ ఆర్థిక సంవత్సరంలో హెచ్-1బీ వీసాదారులను అమెరికాలో ఉద్యోగులుగా నియమించుకోమని దేశంలోనే అతిపెద్ద ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఇటీవలే ప్రకటించిన విషయం తెలిసిందే. అమెరికాకు చెందిన రిటైల్ దిగ్గజం వాల్మార్ట్ కూడా అలాంటి నిర్ణయమే తీసుకున్నట్లు తెలుస్తోంది. వాల్మార్ట్ హెచ్-1బీ వీసా అభ్యర్థుల నియామకాలను తాత్కాలికంగా నిలిపివేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ మేరకు బ్లూమ్బర్గ్ నివేదించింది. హెచ్-1బీ వీసా నియామక విధానాలను జాగ్రత్తగా పరిశీలిస్తున్నట్లు సంస్థ ప్రతినిధి ఒకరు తెలిపినట్లు బ్లూమ్బర్గ్ నివేదించింది. అయితే, కస్టమర్లకు ఉత్తమ సేవ అందించేందుకు, ప్రతిభావంతులను నియమించడంలో కట్టుబడి ఉన్నట్లు పేర్కొంది. కాగా, ప్రస్తుతం వాల్మార్ట్లో 2,390 హెచ్-1బీ వీసా హోల్డర్లు పని చేస్తున్నారు.

**లక్ష డాలర్ల ఫీజు వారికే!**

హెచ్1బీ వీసా దరఖాస్తు ఫీజును లక్ష డాలర్లకు(దాదాపు రూ. 88 లక్షలు) పెంచిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం నెలరోజుల తర్వాత ఫీజును ఎలా చెల్లించాలో, ఈ ఫీజు నుంచి ఎవరికి మినహాయింపు లభిస్తుందో వివరాలు వెల్లడించింది. అమెరికా సిటిజన్షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్సీఐఎస్) సోమవారం ఫీజు పేమెంట్ పోర్టల్ను ప్రవేశపెడుతూ ఫీజు చెల్లించినట్లు రసీదు సమర్పించిన దరఖాస్తుదారులు మాత్రమే తదుపరి అడుగులు వేయాలని, అయితే కొందరు స్టూడెంట్ వీసాదారులకు మాత్రం ఫీజు రాయితీ ఉంటుందని తెలిపింది. ఎఫ్-1 వీసాలపై ఉన్న అంతర్జాతీయ విద్యార్థులు, ఎల్-1 వీసాలపై ఉన్న ప్రొఫెషనల్స్తోసహా ప్రస్తుత వీసాదారులు హెచ్-1బీ హోదా కోసం దరఖాస్తు చేసినపుడు లక్ష డాలర్లను చెల్లించవలసిన అవసరం లేదని యూఎస్సీఐఎస్ వెల్లడించింది.

# తెలంగాణ భవితను నిర్ణయించే ఎన్నిక



ఆరు దశాబ్దాలుగా తెలంగాణ అరిగోస పడుతున్నా ఏమిటీ అన్యాయమని ఏ నాయకుడూ ప్రశ్నించలేదు. తెలంగాణకు రావాల్సిన నిధులు, నియామకాలను తన్నుకుపోతున్నా పదవుల కోసం పెదవులు మూసుకున్నారే తప్ప, ఒక్కరంటే ఒక్కరూ నిలదీయలేదు. అటువంటి పరిస్థితుల్లో తెలంగాణ ఆవేదనను తరమడానికి కేసీఆర్ పూనుకున్నారు. 14 ఏండ్ల పాటు నిరంతర పోరాటం చేశారు. పోట్లాడి తెలంగాణను సాధించారు. ప్రపంచ పోరాట చరిత్రలో తెలంగాణ మలి దశ ఉద్యమం, కేసీఆర్ పోరాటం చిరస్థాయిలో నిలుస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు. తెలంగాణ సాధనే ఏకైక లక్ష్యంగా 2001లో పార్టీని స్థాపించిన కేసీఆర్ తెలంగాణ ప్రజల్లో స్వరాష్ట్ర ఆకాంక్షను రగిలించారు. మనకంటూ సిద్ధాంతపరమైన ఓ రాజకీయ పార్టీ ఉందనే భావనను ప్రజల్లో కలిగించారు. అంతకుముందు తెలంగాణ కోసం మాట్లాడిన, పోట్లాడిన పార్టీ లేనే లేదు. తెలంగాణవాదాన్ని పట్టుకొని పుట్టిన పలు పార్టీలు పదవుల ఎరకు చిక్కి కనుమరుగయ్యాయి. గాంధేయవాది అయిన కేసీఆర్ తెలంగాణ ఉద్యమాన్ని అహింసా మార్గంలోనే నడిపించారు. 14 ఏండ్ల సుదీర్ఘ పోరాటంలో ఎక్కడా, ఎన్నడూ ఒక్క హింసాత్మక ఘటన జరగలేదు. సమైక్యాంధ్ర పాలకులను ప్రశ్నించారే తప్ప, బతుకుదెరువు కోసం హైదరాబాద్కు వచ్చిన వారిని పల్లెత్తు మాట అనలేదు. అందుకే సెటిలర్లు కూడా నాడు, నేడు కేసీఆర్ నాయకత్వానికి జై కొడుతున్నారు. 2014లో ఏర్పడిన ప్రత్యేక తెలంగాణలో ఉద్యమ నేత కేసీఆర్ తొలి సీఎంగా బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్కు ఎంతో ప్రాధాన్యం ఇచ్చారు. ఉమ్మడి ఏపీలో హైదరాబాద్ నగరమంటే తాగునీటి తిప్పలు, ట్రాఫిక్ కష్టాలు, ఇరుకు రోడ్లు, కరెంట్ కోతలు గుర్తుకువచ్చేవి. తెలంగాణ సర్వతోముఖాభివృద్ధి కోసం కంకణం కట్టుకున్న కేసీఆర్ ముందుగా ఈ సమస్యలను పరిష్కరించి, మౌలిక వసతులు కల్పించారు. ఆడపిల్లల రక్షణ కోసం షీ టీంలను ఏర్పాటు చేశారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ను నిర్మించి, లక్షల సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి హైదరాబాద్ను సేఫ్ సిటీగా తీర్చిదిద్దారు. అత్యంత సురక్షిత నగరంగా మారడంతో హైదరాబాద్ ఇమేజ్ గ్లోబల్ స్థాయికి చేరింది. నగరానికి ప్రముఖ టెక్ కంపెనీలు క్యూ కట్టాయి. గ్లోబల్ కంపెనీలకు హైదరాబాద్ వేదికగా మారింది. పెట్టుబడులు, ఉపాధికి స్వర్గధామంలా మారింది. అందుకే, రెండుసార్లు జీహెచ్ఎంసీతోపాటు 2018, 2023 ఎన్నికల్లోనూ హైదరాబాద్ ప్రజలు బీఆర్ఎస్కు బ్రహ్మరథం పట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్నది. ఈ రెండేండ్లలో పాలన పూర్తిగా పడకేసింది. ఆరు గ్యారెంటీలు, డిక్లరేషన్లు, హామీల అమలును పక్కనపెట్టి కాంగ్రెస్ సర్కార్ విద్వేష రాజకీయాలు చేస్తున్నది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మొదటి దెబ్బ హైదరాబాద్ ప్రజలనే కొట్టింది. ఆక్రమణల తొలగింపు, ఆధునీకరణ పేరిట హైదరాబాద్ ఇమేజ్ను డ్యామేజ్ చేసింది. హైడ్రా రాకతో చాలామంది నిరుపేదలు నిరాశ్రయులయ్యారు. హెచ్సీయూ భూములను లాక్కోవడానికి ప్రయత్నించగా విద్యార్థులు, ప్రజాస్వామికవాదుల పోరాటంతో కాంగ్రెస్ సర్కార్ వెనక్కి తగ్గింది. తన వైఫల్యాలను కప్పిపుచ్చేందుకు కేసీఆర్పై అసత్య ఆరోపణలు చేస్తున్నది. బీసీ రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికల పేరుతో డైవర్షన్కు పాల్పడుతున్నది. అనేక విషయాల్లో కోర్టులు మొట్టికాయలు వేస్తున్నా సర్కార్ తీరు మారడం లేదు. మరోవైపు రాజ్యాంగ ప్రతిని పట్టుకొని ఓట్ చోరీ నినాదమెత్తుకున్న రాహుల్గాంధీ.. తెలంగాణలో సీట్లు, ఓట్ల చోరీపై మాత్రం మాట్లాడడం లేదు. బీఆర్ఎస్ టికెట్పై గెలిచిన పది మంది ఎమ్మెల్యేలను చేర్చుకున్న కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపుదారులకు రాజ్యాంగ పదవులతోపాటు రాజకీయ పదోన్నతులు కల్పిస్తున్నది. ఇప్పుడు జూబ్లీహిల్స్లో ఓట్ల చోరీ వంతు వచ్చింది. ఇలాంటి నీతిమాలిన రాజకీయవాదులకు జూబ్లీహిల్స్ ప్రజలు గుణపాఠం చెప్పాలి. తెలంగాణలో స్థానిక సంస్థల పాలకమండళ్ల గడువు ముగిసి దాదాపు రెండేండ్లు కావస్తున్నది. అయినప్పటికీ సర్కార్ ఎన్నికలు నిర్వహించడం లేదు. అధికారం కోసం నాడు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల హామీ ఇచ్చి నేడు కాంగ్రెస్ చేతులెత్తేసింది. ఈ వైఫల్యాన్ని ప్రతిపక్షాలపై నెట్టేందుకు హస్తం పార్టీ విఫలయత్నం చేస్తున్నది. ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రభుత్వానికి చాలెంజ్గా మారింది. 2023 ఎన్నికల్లో హైదరాబాద్ నగరంలో కాంగ్రెస్ అడ్రస్ లేకుండా పోయింది. ఉప ఎన్నికల రూపంలో హైదరాబాద్లో పాగా వేయాలని అధికార పార్టీ చూస్తున్నప్పటికీ జూబ్లీహిల్స్ ప్రజలు ప్రజాసేవకుడు గోపీనాథ్ సతీమణి సునీత వైపు నిలబడే అవకాశం ఉంది. తెలంగాణ ఉద్యమంలో ఉప ఎన్నికలు ప్రధాన పాత్ర పోషించాయి. ప్రజల్లోకి తెలంగాణవాదాన్ని బలంగా తీసుకెళ్లడానికి నాడు ఉప ఎన్నికలను అస్త్రాలుగా గులాబీ పార్టీ వాడుకున్నది. ప్రస్తుతం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు కూడా ఎంతో ప్రాధాన్యం ఉంది. ఇది తెలంగాణ భవిష్యత్తును నిర్ణయించే ఉప ఎన్నిక. ఇక్కడ గులాబీ పార్టీ గెలిస్తే కేసీఆర్ నాయకత్వాన్ని మరింత బలంగా కోరుకుంటున్నారనే సంకేతం ప్రజల్లోకి వెళ్తుంది. చైతన్యవంతులు, విద్యావంతులు, సామాన్య ప్రజలు మరొక్కసారి కేసీఆర్ నాయకత్వానికి అండగా నిలబడి భవిష్యత్తు తెలంగాణ నిర్మాణానికి గట్టి పునాదులు వేయాలి. నవంబర్ 11న జరిగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్కు సంపూర్ణ మద్దతు ఇవ్వాలి.

## రాత్రి పూట అసలు ఏయే ఆహారాలను తినకూడదు..? వేటిని తింటే మంచిది..?



మనల్ని ఆరోగ్యంగా ఉంచడంలో రోజూ మనం తినే ఆహారం ఎంతగానో ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది. పౌష్టికాహారాన్ని తింటేనే మనం ఆరోగ్యంగా ఉంటాం. జంక్ ఫుడ్ లేదా కొవ్వు పదార్థాలు, స్వీట్లు వంటి ఆహారాలను తింటే అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి. అనేక వ్యాధుల బారిన పడాల్సి వస్తుంది. కనుక ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ పౌష్టికాహారాన్ని తీసుకోవాల్సి ఉంటుంది. అయితే కొందరు సరైన ఆహారాన్నే తింటారు. కానీ ఒక పూట తినాల్సిన ఆహారాన్ని ఇంకో పూట తింటారు. లేదా ఒక సమయంలో తినాల్సిన ఆహారాన్ని మరో సమయంలో తింటారు. ఈ విధంగా ఆహారపు అలవాట్లు ఉంటే చేజేతులా ఆరోగ్యాన్ని నాశనం చేసుకున్న వాళ్లమవుతాం. కనుక ఏ సమయంలో ఏ ఆహారాన్ని తినాలో దాన్నే తినాల్సి ఉంటుంది. కొందరు రాత్రి పూట తినకూడని ఆహారాలను కూడా తింటుంటారు. ఇలా చేయడం వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుంది. కొన్ని ఆహారాలను రాత్రి పూట ఎట్టి పరిస్థితిలోనూ తీసుకోకూడదని ఆయుర్వేదం చెబుతోంది.

%కూ౦జవతీఅ౦వఎవత్

%పిండి పదార్థాలు..

రాత్రి పూట తేలిగ్గా జీర్ణం అయ్యే ఆహారాలనే తినాల్సి ఉంటుంది. మనకు రాత్రి పూట చాలా స్వల్ప మోతాదులో శక్తి అవసరం అవుతుంది. కనుక రాత్రి పూట అతిగా తినకూడదు. ఇక పిండి పదార్థాలు ఉండే ఆహారాలను వీలైనంత వరకు మధ్యాహ్నం పూటే ఎక్కువగా తినాలి. కానీ వీటిని రాత్రి పూట తినడం పూర్తిగా తగ్గించాలి. పిండి పదార్థాలు ఉండే ఆహారాలను రాత్రి పూట అధికంగా తింటే పొట్టలో అసౌకర్యం ఏర్పడే అవకాశాలు ఉంటాయి. అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయి. అలాగే శరీరంలో కొవ్వు చేరి అధికంగా బరువు పెరుగుతారు. డయాబెటిస్ వచ్చే అవకాశాలు ఉంటాయి. కనుక రాత్రి పూట పిండి పదార్థాలు ఉండే ఆహారాలను తక్కువ మోతాదులో తినాల్సి ఉంటుంది. అన్నం, చపాతీలు ఈ కోవకు చెందుతాయి. కనుక రాత్రి పూట వీటిని తక్కువగా తింటే మంచిది.

ప్రోటీన్లు, కొవ్వులు..

రాత్రి పూట పెరుగు తినడం వల్ల శరీరంలో కఫం చేరుతుంది. ఇది దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యలను కలగజేస్తుంది. కనుక రాత్రి పూట పెరుగును తినకూడదని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. అలాగే ప్రోటీన్లు ఉండే ఆహారాలను కూడా రాత్రి పూట తక్కువగా తినాలి. చాలా మంది రాత్రి పూట మాంసం అధిక మొత్తంలో తింటారు. ఇది శరీరానికి చేటు చేస్తుంది. మాంసాన్ని కేవలం ఉదయం లేదా మధ్యాహ్నం మాత్రమే అధికంగా తినాలి. రాత్రి పూట తింటే తీవ్రమైన సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఆహారం సులభంగా జీర్ణం కాదు. అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్దకం ఏర్పడుతాయి. శరీరంలో కొవ్వు చేరుతుంది. కాబట్టి ప్రోటీన్లను రాత్రి పూట తినడం తగ్గించాలి. అలాగే కొవ్వు పదార్థాలను కూడా రాత్రి పూట తినకూడదు. ఆ సమయంలో వీటిని శరీరం జీర్ణం చేసుకోవడం చాలా కష్టమవుతుంది. అది మన శరీరంలో పేరుకుపోయి అధికంగా బరువు పెరుగుతాము. దీని వల్ల ఇంకా అనేక ఇతర వ్యాధులు వచ్చే అవకాశాలు ఉంటాయి. కనుక రాత్రి పూట కొవ్వు పదార్థాలను తినకూడదు.

తినాల్సిన ఆహారాలు..

రాత్రి పూట ఆకుకూరలు, కూరగాయలు, పప్పు దినుసులు, గింజలు, విత్తనాలు వంటి ఆహారాలను తినవచ్చు. చిరు ధాన్యాలతో చేసిన ఆహారాలు అయితే మంచిది. రాగులు, జొన్నలు, సజ్జలు, అరికలు, సాములు, ఊదలు, కొర్రలు వంటి చిరు ధాన్యాలను రాత్రి పూట తింటే మేలు జరుగుతుంది. రాత్రి పూట కొవ్వు తీసిన గోరు వెచ్చని పాలలో కాస్త తేనె కలిపి తాగవచ్చు. అలాగే అల్లం రసం లేదా యాలకుల పొడిని అయినా కలిపి తాగవచ్చు. రాత్రి పూట ఆహారంలో దాల్చిన చెక్క పొడి, సోంపు గింజల పొడి, మెంతుల పొడి, యాలకుల పొడిని తీసుకోవడం వల్ల ఎంతో మేలు జరుగుతుంది. అనేక వ్యాధులను తగ్గించుకోవచ్చు. రాత్రి పూట భోజనాన్ని 7.30 లేదా 8 గంటల లోపు ముగిస్తే మంచిది. దీంతో తిండికి, నిద్రకు మధ్య విరామం ఉంటుంది. నిద్ర చక్కగా పడుతుంది. శరీరంలో కొవ్వు చేరకుండా చూసుకోవచ్చు. ఇలా ఆహారపు అలవాట్లను పాటిస్తే ఆరోగ్యంగా ఉండవచ్చు.

# బీహార్ పోరులో బీమార్ కాంగ్రెస్

ఉత్తరాది రాష్ట్రాల్లో వరుసగా అధికారాన్ని కోల్పోతూ అవసాన దశకు చేరి ఒక్క హిమాచల్ ప్రదేశ్కే పరిమితమైన కాంగ్రెస్ పార్టీ బీహార్ ఎన్నికల్లో ముక్కుతూ మూల్గుతూ తన ఉనికిని కాపాడుకోవడానికి పడరాని పాట్లు పడుతున్నది. ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారానికి దూరమై 35 ఏండ్లు దాటింది. సొంతంగా లేదా సంకీర్ణ సారథిగా ఇప్పుడప్పుడే అధికారంలోకి వస్తుందన్న ఆశ

ఆ పార్టీకే లేదు. పదీపరకా సీట్ల కోసం ప్రాంతీయ పార్టీలను దేబిరించే స్థాయికి హస్తం పార్టీ జారిపోయింది. పూలమ్మిన చోట కట్టెలమ్మడం అంటే ఇదేనేమో. రోజురోజుకీ నీరసించిపోతున్న కాంగ్రెస్కు రాహుల్ ఓట్ చోర్ కాయకల్ప చికిత్స పనిచేయడం లేదు సరికదా, ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి బీహార్ డీఎన్ఏను కించపరుస్తూ చేసిన వ్యాఖ్యతో కాంగ్రెస్ ఆత్మరక్షణలో పడింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక ఇరవై ఏండ్ల పాటు ఉమ్మడి బీహార్లో కాంగ్రెస్దే రాజ్యం. 1967 అసెంబ్లీ ఎన్నికల్లో జాతకం తిరగబడి తొలిసారి అధికారం కోల్పోయింది. తదాదిగా అడపాదడపా అధికారంలోకి వచ్చినా కాంగ్రెస్ ప్రయాణం సాఫీగా సాగలేదు. 1977 లోక్సభ ఎన్నికల్లో ఉమ్మడి బీహార్లోని మొత్తం 54 నియోజకవర్గాల్లో ఉనికి లేకుండా ఓడిపోయింది. ఆ వెంటనే జరిగిన అసెంబ్లీ మధ్యంతర ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ 286 సీట్లకు పోటీ చేసి 57 మాత్రమే గెలుపొందింది. 110 సిట్టింగ్ సీట్లను కోల్పోయింది. మళ్లీ పుంజుకొని 1980, 1985 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ 1990లో 196 సీట్లకు పోటీ చేసి 71 మాత్రమే గెలుచుకుంది. అంతే, నాటి నుంచి నేటి వరకు ఇక కోలుకోలేదు. 1995 అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 320 నియోజకవర్గాల్లో పోటీ చేసి 29 మాత్రమే గెలుచుకుంది. ఉమ్మడి బీహార్లో ఆఖరుగా జరిగిన 2000 సంవత్సరం అసెంబ్లీ ఎన్నికల్లో సైతం అన్నింటా ఒంటరిగా పోటీ చేసి 23 సీట్లకే పరిమితమైంది.

ఒంటరి పోరులో విజయావకాశాలు సన్నగిల్లిపోవడంతో 2005 నుంచి పూర్తిగా సంకీర్ణ రాజకీయాలకు శ్రీకారం చుట్టింది. ప్రాంతీయ పార్టీలకు కాంగ్రెస్ సాగిలపడటం అప్పటినుంచే మొదలైంది. ఆ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మిత్రపక్షమైన లోక్ జనశక్తి పార్టీకి 178 సీట్లు అప్పగించి కాంగ్రెస్ 84 సీట్లలో పోటీ చేసి పది మాత్రమే గెలిచింది. ఆ ఎన్నికల్లో ఏ సంకీర్ణానికి మెజారిటీ రాలేదు. ఎవరు ఎవరికీ మద్దతు ఇవ్వడానికి ముందుకురాలేదు. ఫలితంగా ప్రభుత్వం ఏర్పడకుండానే అసెంబ్లీ రద్దయింది. ఆ వెంటనే అక్టోబర్లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ మిత్రపక్షమైన ఆర్జేడీకి 175 సీట్లు అప్పగించి, తాను 51 సీట్లతోనే సంతృప్తి పడింది. తొమ్మిది మాత్రమే గెలుచుకోగలిగింది. 2010 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఒంటరైపోయింది. పూర్వాశ్రమ మిత్రులు దూరమైపోయారు. సొంతంగా అన్ని స్థానాల్లో పోటీ చేసిన కాంగ్రెస్ నాలుగు మాత్రమే గెలిచి కనీవినీ ఎరుగని ఘోర పరాభవాన్ని చవిచూసింది. దాంతో బీహార్లో కాంగ్రెస్ మూలాలు తుడిచిపెట్టుకుపోయాయి. కేంద్రంలో అధికారంలో ఉన్నప్పటికీ బీహార్లో కాంగ్రెస్ ఇంత దీనావస్థకు చేరుకోవడం ఆశ్చర్యమే. 2015 అసెంబ్లీ ఎన్నికల్లో మహా ఘట్ బంధన్ సంకీర్ణంలో చేరి 41 స్థానాల్లో పోటీ చేసినా, ఆ పార్టీకి దక్కింది 27 సీట్లు మాత్రమే. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో మిత్రపక్షం ఆర్జేడీ 144 సీట్లను జబర్దస్తీగా లాగేసుకోగా, 70 స్థానాల్లోనే పోటీ చేసిన కాంగ్రెస్ 19 మాత్రమే గెలుచుకోగలిగింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లపరంగా మహా ఘట్ బంధన్ బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయేకు గట్టి పోటీ ఇచ్చింది. ఈ రెండు కూటముల మధ్య ఓట్ల తేడా 0.03 శాతమే. అంతటి అనుకూల పరిస్థితుల్లో సైతం కాంగ్రెస్ పోటీ చేసిన స్థానాల్లో మూడింట ఒకటో వంతు కూడా గెల్చుకోలేకపోయింది. ఇప్పుడు కూడా రెండు సంకీర్ణాల మధ్య గట్టి పోటీ ఉంటుందని సర్వేలు చెబుతున్నాయి. ఎన్డీయే సంకీర్ణంలో జేడీయూతో సమానంగా బీజేపీ 101 సీట్లను పంచుకుంది. కానీ, కాంగ్రెస్కు అంత సీన్ లేదు. అధికారం అందుకునే అవకాశం కనుచూపు మేరలో లేదు. ప్రస్తుత వాతావరణంలో విజయావకాశాలు అంతంతమాత్రంగా ఉన్న కాంగ్రెస్కు కనీసం గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసిన స్థానాలను కూడా కేటాయించడానికి ఆర్జేడీ సిద్ధంగా లేదు.

గతంలో కూడా ఆర్జేడీతో జతకట్టిన కాంగ్రెస్కు అడిగినన్ని సీట్లు లభించలేదు. సిట్టింగ్ స్థానాలను మాత్రమే కేటాయిస్తానని 2010 అసెంబ్లీ ఎన్నికల్లో లాలూ తెగేసి చెప్పడంతో కాంగ్రెస్ బిస్తరు సర్దుకొని ఒంటరిగా అన్ని సీట్లకు పోటీ చేసి నాలుగు చోట్ల మాత్రమే గెలిచి దారుణంగా భంగపడింది. నాటి నుంచి ఒంటరి పోరాటానికి కాంగ్రెస్ సాహసించడం లేదు. అలాగని ఆర్జేడీ విదిల్చే స్థానాలతో తృప్తి చెందడం లేదు. మరోవైపు ఆర్జేడీ సారథి తేజస్వి యాదవ్ ప్రభ వెలిగిపోతున్నది. ఇటీవల ఒక సర్వేలో బీహార్ ప్రజలు ముఖ్యమంత్రిగా తేజస్వి యాదవ్కే అగ్ర తాంబూలం ఇచ్చారు. ఆ తర్వాత స్థానాల్లో వరుసగా పాలక జేడీయూ అధినేత, ముఖ్యమంత్రి నితీష్ కుమార్బీ ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ మూడవ స్థానంలో ఉన్నారు. కాంగ్రెస్ అగ్ర నేతల ఊసే లేదు. ఈ నేపథ్యంలో కేటాయించిన సీట్లు తీసుకొని ఆర్జేడీతో సర్దుకుపోవడం తప్ప, భీష్మించుకొని కూర్చోవడానికి, బేరసారాలాడటానికి, బెదిరించడానికి కాంగ్రెస్ ఒంట్లో ఆపాటి సత్తువ, చేవ లేవు. 243 సీట్లున్న బీహార్ అసెంబ్లీలో ఏ రకంగా చూసినా కాంగ్రెస్ మూడంకెల స్కోరును ముద్దాడి పాతికేండ్లయింది. కాకలుతీరిన వృద్ధ నేతలు లాలూప్రసాద్ యాదవ్, నితీష్ కుమార్ ద్వయం మూడు దశాబ్దాలకు పైగా బీహార్ రాజకీయాల్లో చక్రం తిప్పుతున్నారు. అదే స్థాయిలో నిలబడి, వారితో కలబడగలిగే రాజకీయ వస్తాదు ఒక్కరూ కాంగ్రెస్కు లేరు. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో బాబూ రాజేంద్రప్రసాద్, బాబూ జగ్జీవన్రామ్, కాలక్రమంలో లలిత నారాయణ మిశ్రా, జగన్నాథమిశ్రా, అబ్దుల్ గఫూర్, మీరా కుమార్ బెన్ వంటి దిగ్గజ నేతలు బీహార్ కాంగ్రెస్ను కదం తొక్కించారు. ఇవాళ ఆ పరిస్థితి లేదు. రాష్ట్రం మొత్తానికి పరిచయమున్న, ప్రభావితం చేయగలిగిన నాయకులు ఎవరూ లేరు.



చాలా రాష్ట్రాల్లోలాగే బీహార్లో కూడా కాంగ్రెస్ ఒక ప్రాంతీయ పార్టీ స్థాయికి పరిమితమైంది. మరో వంక కాంగ్రెస్ బద్ధ శత్రువైన బీజేపీ గత 20 ఏండ్లుగా నితీశ్ కుమార్తో అడుగులో అడుగువేసి నడుస్తూనే పట్టువిడుపులు, సర్దుబాటు ధోరణులు ప్రదర్శిస్తూనే ఈ ఎన్నికల్లో పైకెగబాకి సీట్ల పంపకంలో జేడీయూతో సమానంగా నిలిచింది. గత లోక్సభ ఎన్నికల్లో సైతం మిత్రపక్షం జేడీయూ కంటే ఒక సీటు ఎక్కువగా వాటా తీసుకుంది. ఈ పరిణామం కాంగ్రెస్ను మరింత కుంగదీసింది. బీహార్లో ఏనాడూ అధికారంలో లేని బీజేపీ ఆ స్థాయికి ఎదిగిన తరుణంలో 30 ఏండ్లకుపైగా ఉమ్మడి బీహార్లో అధికారం చెలాయించిన కాంగ్రెస్ సీట్ల కేటాయింపు కోసం ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ ఇంటి గుమ్మం ముందు పడిగాపులు కాసే దుస్థితిని జీర్ణించుకోలేకపోతున్నది. జాతీయ పార్టీగా గౌరవప్రదమైన వాటా అటుంచితే, కనీసం గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన స్థానాలనైనా కేటాయించాలని అడుగుతున్న కాంగ్రెస్ వేదన అరణ్యరోదన అయింది. ఆర్జేడీ సహా ఇతర మిత్రపక్షాలు వినే స్థితిలో లేవు. కేవలం ఆరేండ్ల క్రితం పురుడుపోసుకున్న వికాశీల్ ఇన్సాన్ పార్టీ అసెంబ్లీలో ఏ ప్రాతినిధ్యం లేకున్నా పొత్తులో భాగంగా కోరుకున్న సీట్లు, ఉపముఖ్యమంత్రి పదవి ఇవ్వాల్సిందేనని దబాయించి అడుగుతుంటే.. కాంగ్రెస్ మాత్రం అన్యధా శరణం నాస్తి త్వమేవ శరణం మమ అంటూ లాలూ, తేజస్వి చుట్టూ పొర్లు దండాలు పెడుతున్నది. నానాటికీ చిక్కిశల్యమవుతూ మంచానికే పరిమితమైన బీహార్ కాంగ్రెస్ బీమారీకి తగిన చికిత్స చేసే వైద్యుల అవసరం ఎంతైనా ఉంది.

## పడిపోతున్న రూపాయి విలువ మన ఆర్థిక వ్యవస్థకు నష్టం చేస్తుందా? RBI గవర్నర్ ఏమన్నారంటే..?




రూపాయి బలహీనత భారత ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపదని ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. ఇది అసాధారణం కాదని, గత పదేళ్ల సగటు క్షీణతకు అనుగుణంగా ఉందని ఆయన అన్నారు. బలమైన డాలర్, విదేశీ పెట్టుబడుల తరలింపు వంటి కారణాలతో రూపాయి ఒత్తిడికి గురైంది. రూపాయి బలహీనత భారత ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావాన్ని చూపదని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%=దీ×%) గవర్నర్ సంజయ్ మల్హోత్రా విశ్వసిస్తున్నారు. ప్రస్తుత రూపాయి క్షీణత స్థాయి గత కంటే భిన్నంగా ఏం లేదని, దీనిని అసాధారణంగా పరిగణించలేమని ఆయన అన్నారు. గత 10 సంవత్సరాలలో రూపాయి విలువ సగటున సంవత్సరానికి 3 శాతం తగ్గిందని, 20 సంవత్సరాల కాలంలో ఈ తగ్గుదల ఏటా దాదాపు 3.4 శాతం ఉందని ఆర్‌బిఐ గవర్నర్ ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ప్రస్తుత తగ్గుదలను అసాధారణంగా పరిగణించకూడదు. కాలక్రమేణా కరెన్సీ హెచ్చుతగ్గులు సహజ ప్రక్రియ అని ఆయన అన్నారు. ఈ సంవత్సరం అనేక కారణాల వల్ల రూపాయి ఒత్తిడిలో పడింది. బలపడుతున్న %ఖూ% డాలర్, భారతదేశం నుండి విదేశీ పెట్టుబడిదారుల తరలింపు, సంభావ్య భారతదేశం-%ఖూ% వాణిజ్య సుంకాల ఒప్పందం చుట్టూ ఉన్న అనిశ్చితి అన్నీ రూపాయిని బలహీనపరిచాయి. డిసెంబర్ మధ్యలో డాలర్‌తో పోలిస్తే రూపాయి రికార్డు కనిష్ట స్థాయికి చేరుకుంది. 2025లో ఇప్పటివరకు రూపాయి బలహీనమైన పనితీరు కనబరిచిన ఆసియా కరెన్సీలలో ఒకటిగా ఉంది. రూపాయి కదలికకు సంబంధించి ఆర్‌బిఐ వ్యూహం గతంలో కంటే కొంత భిన్నంగా కనిపిస్తోంది. గవర్నర్ ప్రకారం కేంద్ర బ్యాంకు ఇప్పుడు మార్కెట్ శక్తులకు ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తోంది. కరెన్సీ మార్కెట్లో అధిక అస్థిరత లేదా ఊహాగానాలు అభివృద్ధి చెందడం ప్రారంభించినప్పుడు మాత్రమే ఆర్‌బిఐ జోక్యం చేసుకుంటుంది. రూపాయికి స్థిర విలువను నిర్ణయించడం కాదని, అస్థిరతను నివారించడమే ఆర్‌బిఐ లక్ష్యం అని ఆయన అంటున్నారు.

## డిసెంబర్ 31 వచ్చేస్తోంది! ఇంకా ఈ పని చేయకుంటే.. వెంటనే చేయండి! లేదంటే ఇబ్బంది తప్పదు..




మీ పాన్, ఆధార్‌ను డిసెంబర్ 31లోగా లింక్ చేయడం అత్యవసరం. లేదంటే జనవరి 1, 2026 నుండి మీ పాన్ నిష్క్రియంగా మారుతుంది. ఆదాయపు పన్ను రిటర్న్‌లు, బ్యాంక్ లావాదేవీలు వంటి అనేక ఆర్థిక కార్యకలాపాలకు అంతరాయం కలుగుతుంది. నిష్క్రియ పాన్‌ను తిరిగి సక్రియం చేయడానికి రూ.1000 జరిమానా చెల్లించాలి. మీరు ఇంకా మీ పాన్ కార్డును ఆధార్‌తో లింక్ చేయకపోతే వెంటనే పూర్తి చేయండి. డిసెంబర్ 31 గడువు అని ప్రభుత్వం స్పష్టం చేసింది. 2026 జనవరి 1 నుండి పాన్ ఇన్‌యాక్టివ్‌గా మారిపోతుంది. గడువు సమీపిస్తున్న కొద్దీ, పన్ను చెల్లింపుదారులలో ఆందోళన పెరుగుతోంది. ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ ఐడి ఆధారంగా గతంలో పాన్‌లు జారీ చేయబడిన వారు ఇప్పుడు తమ ఆధార్ నంబర్‌ను ఆదాయపు పన్ను శాఖకు అందించాలని స్పష్టం చేస్తూ ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారిక నోటిఫికేషన్ జారీ చేసింది. పన్ను వ్యవస్థను పారదర్శకంగా మార్చడం, నకిలీ లేా నకిలీ పాన్‌ల వాడకాన్ని నిరోధించడం ప్రభుత్వ లక్ష్యం. మీ పాన్ ఆధార్‌తో లింక్ చేయకుంటే, పాన్ కార్డ్ ఇన్‌యాక్టివ్‌గా మారితే, మీరు అనేక ముఖ్యమైన పనులను చేయలేరు. ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేయడం కష్టమవుతుంది, అనేక బ్యాంకు లావాదేవీలు నిలిచిపోవచ్చు, పెట్టుబడి లేదా ఆస్తి సంబంధిత లావాదేవీలు కూడా అంతరాయం కలిగించవచ్చు. మొత్తంమీద రోజువారీ ఆర్థిక పనులు ప్రభావితం కావచ్చు. మీ పాన్ నిష్క్రియంగా మారితే, భయపడాల్సిన అవసరం లేదు, కానీ అది కచ్చితంగా మీ వాలెట్‌పై ప్రభావం చూపుతుంది. మీ పాన్‌ను తిరిగి యాక్టివేట్ చేయడానికి దానిని ఆధార్‌తో లింక్ చేయాలి, దానితో పాటు రూ.1,000 జరిమానా కూడా విధించాలి. కాబట్టి దాన్ని ముందుగానే లింక్ చేయడం, అదనపు ఖర్చులను నివారించడం ఉత్తమం. శుభవార్త ఏమిటంటే మీ పాన్, ఆధార్‌ను లింక్ చేయడం చాలా సులభమైన ప్రక్రియ. మీరు ఎక్కడికీ ప్రయాణించాల్సిన అవసరం లేదు. ఆదాయపు పన్ను శాఖ ఇ-ఫైలింగ్ పోర్టల్‌ను సందర్శించడం ద్వారా దీన్ని కొన్ని నిమిషాల్లో చేయవచ్చు.

## ఆ ఉద్యోగులకు గుడ్‌న్యూస్..! పెన్షన్ విషయంలో కొత్త మార్గదర్శకాలు జారీ చేసిన EPFO




తప్పుగా లేదా చెల్లించని పెన్షన్ విరాళాల కోసం EPFO కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. అర్హత లేని ఉద్యోగులకు జమ చేయబడిన నిధులు లేదా అర్హత ఉన్నవారికి EPFO విరాళాలు చెల్లించని సమస్యలను ఇది పరిష్కరిస్తుంది. ఉద్యోగుల క్లెయిమ్‌లను సులభతరం చేయడానికి, వడ్డీతో సహా నిధుల బదిలీ, రికార్డుల దిద్దుబాటుకు నిర్దిష్ట విధానాలను వివరించింది. పెన్షన్ పథకానికి విరాళాలు చెల్లించని లేదా తప్పుగా చెల్లించబడిన ఉద్యోగుల కోసం EPFOకొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. పెన్షన్‌కు అర్హత లేని ఉద్యోగుల కోసం యజమానులు EPFO నిధులను జమ చేసిన లేదా పథకం కింద అర్హత పొందిన ఉద్యోగుల కోసం %జుూా% విరాళాలు చెల్లించని సందర్భాలను గమనించినట్లు పేర్కొంది. ఉద్యోగుల పెన్షన్ క్లెయిమ్‌లను ప్రాసెస్ చేయడంలో ఇటువంటి లోపాలు ఇబ్బందులను కలిగిస్తున్నాయని సంస్థ పేర్కొంది. ఈ విషయాలకు ఏకరీతి ప్రక్రియను నిర్ధారించడానికి, EPFOమినహాయింపు పొందిన, మినహాయింపు లేని సంస్థలకు దిద్దుబాటు నియమాలను జారీ చేసింది. అర్హత లేని ఉద్యోగుల కోసం నిధులు జమ చేయబడిన సందర్భాల్లో తప్పుగా జమ చేయబడిన పెన్షన్ మొత్తాన్ని తిరిగి లెక్కిస్తామనిపేర్కొంది. ప్రకటించిన వడ్డీ రేటు కూడా యాడ్ అవుతుంది. మినహాయింపు లేని సంస్థల విషయంలో మొత్తం పెన్షన్ ఖాతా (ఖాతా సంఖ్య 10) నుండి ఖాతాకు బదిలీ చేస్తారు, పెన్షన్ సేవ ఉద్యోగి రికార్డు నుండి తొలగిస్తారు. మినహాయింపు పొందిన సంస్థల విషయంలో తప్పుగా జమ చేసిన మొత్తాన్ని వడ్డీతో సహా ట్రస్ట్ ఖాతా నంబర్ 10కి బదిలీ చేస్తుంది. అదనంగా ఉద్యోగి ఖాతా నుండి తప్పు పెన్షన్ సేవ తీసేస్తారు. పెన్షన్ అర్హత ఉన్న ఉద్యోగులను పొరపాటున నుండి మినహాయించిన సందర్భాల్లో వడ్డీతో సహా చెల్లించాల్సిన పెన్షన్ సహకారాన్ని లెక్కించి పెన్షన్ ఖాతాకు జమ చేస్తామని ?పేర్కొంది. మినహాయింపు లేని సంస్థలకు ఈ మొత్తం ఖాతా నంబర్ 1 నుండి ఖాతా నంబర్ 10కి బదిలీ చేస్తారు. ఆ తర్వాత ఉద్యోగి పెన్షన్ సేవ నిబంధనల ప్రకారం కాంట్రిబ్యూషన్లు చేయని కాలంతో సహా రికార్డుకు యాడ్ చేస్తారు. మినహాయింపు పొందిన సంస్థల కోసం సంబంధిత ట్రస్ట్ వడ్డీతో సహా చెల్లించాల్సిన మొత్తాన్ని లెక్కించి, దానిని పెన్షన్ ఖాతాకు బదిలీ చేస్తుంది. ఆ తర్వాత ఉద్యోగి పెన్షన్ సర్వీస్ రికార్డును అప్డేట్ చేస్తోంది. కచ్చితమైన అకౌంటింగ్‌ను నిర్ధారించడానికి అవసరమైన చోట, వాస్తవ నిధులు బదిలీ చేయబడతాయని ఎర్కొంది.

## కొత్త ఐటీ చట్టం.. అధికారుల చేతికి బ్యాంక్ అకౌంట్ సోషల్ మీడియా అకౌంట్ల యాక్సెస్! వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి..




ఏప్రిల్ 1, 2026 నుండి కొత్త ఆదాయపు పన్ను బిల్లు 2025 ప్రకారం పన్ను అధికారులు మీ బ్యాంక్ ఖాతాలు, ఇమెయిల్‌లు, సోషల్ మీడియా, క్లౌడ్ స్టోరేజ్‌లను యాక్సెస్ చేయగలరు. పన్ను ఎగవేతను అరికట్టడానికి, డిజిటల్ లావాదేవీలు పెరిగిన నేపథ్యంలో ఈ డిజిటల్ శోధనలు ప్రవేశపెట్టారు. భారతదేశ ఆదాయపు పన్ను శాఖ కొత్త డిజిటల్ దశలోకి ప్రవేశించనుంది. ఏప్రిల్ 1, 2026 నుండి ప్రతిపాదిత ఆదాయపు పన్ను బిల్లు, 2025 ప్రకారం పన్ను అధికారులు మీ బ్యాంక్ ఖాతాలు, ఇమెయిల్‌లు, సోషల్ మీడియా ప్రొఫైల్‌లు, క్లౌడ్ స్టోరేజ్, ఆన్‌లైన్ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌లను యాక్సెస్ చేయడానికి చట్టబద్ధంగా అధికారం కలిగి ఉంటారు. వెల్లడించని ఆదాయం లేదా పన్ను ఎగవేతను అనుమానించినట్లయితే కొత్త చట్టం సాంప్రదాయ ఆదాయపు పన్ను శోధనలపై విస్తరిస్తుంది. ఇప్పటి వరకు నగదు, ఆభరణాలు లేదా పత్రాలు వంటి భౌతిక ఆస్తులను మాత్రమే తనిఖీ చేసే అధికారులు ఇక నుంచి పైన పేర్కొన్న అన్ని వివరాలు చెక్ చేసే అధికారం కలిగి ఉంటారు. కొత్త ఆదాయపు పన్ను బిల్లు 2025 డిజిటల్-ఫస్ట్ ఎకానమీ కోసం ఈ ఫ్రేమ్‌వర్క్‌ను తీసుకొచ్చారు. ఈ కొత్త చట్టం ప్రకారం.. బిల్లు "వర్చువల్ డిజిటల్ స్పేస్" అని పిలిచే వాటిని యాక్సెస్ చేయడానికి పన్ను అధికారులకు అనుమతి ఉంటుంది. ఇందులో ఇమెయిల్ ఖాతాలు, సోషల్ మీడియా ప్రొఫైల్స్, క్లౌడ్ స్టోరేజ్, ఆన్‌లైన్ బ్యాంకింగ్, డిజిటల్ వాలెట్లు, ట్రేడింగ్, పెట్టుబడి ప్లాట్‌ఫారమ్‌లు, ఆర్థిక లేదా లావాదేవీల డేటాను నిల్వ చేయగల ఇతర ఆన్‌లైన్ రిపోజిటరీలు ఉన్నాయి. డిజిటల్ సెర్చ్ వెనుక ఉన్న ఉద్దేశం ఏంటంటే.. ప్రభుత్వం ప్రకారం డబ్బు ఎక్కువగా ఆన్‌లైన్‌లోకి తరలిస్తున్నారు. ఇప్పుడు చాలా లావాదేవీలు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా జరుగుతున్నాయి. ఫలితంగా పన్ను అమలు కూడా ఆ దిశగా మారుతోంది. క్రిప్టో ఆస్తులు, విదేశీ వ్యాపార ఖాతాల నుండి డిజిటల్ వాలెట్లు, ఆన్‌లైన్ వ్యాపారాల వరకు, నేడు ఆర్థిక కార్యకలాపాలు స్పష్టమైన డిజిటల్ పాదముద్రను వదిలివేస్తున్నాయి. ఎన్‌క్రిప్టెడ్ కమ్యూనికేషన్, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లపై ఆధారపడే అధునాతన పన్ను ఎగవేత పద్ధతులను ట్రాక్ చేయడానికి సాంప్రదాయ శోధన శక్తులు ఇకపై సరిపోవని అధికారులు వాదిస్తున్నారు. డిజిటల్ రంగంలోకి సోదా, స్వాధీన అధికారాలను విస్తరించడం ద్వారా, ప్రభుత్వం వెల్లడించని ఆదాయం, ఆస్తులను దాచి ఉంచడానికి అనుమతించే అంతరాలను పూడ్చాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## ఆన్‌లైన్ షాపింగ్.. ఒక్క ఏడాదిలో ఓ కస్టమర్ ఎన్ని కండోమ్‌లు ఆర్డర్ చేశాడో తెలుసా? కళ్లుబైర్లు కమ్మే నిజాలు





ఆన్‌లైన్ షాపింగ్ ప్రజలకు బాగా అలవాటు పడి, చిన్న వస్తువుల నుంచి బంగారం వరకు అన్నీ ఆర్డర్ చేస్తున్నారు. వేగవంతమైన డెలివరీతో సౌకర్యం పెరిగింది. కొందరు లక్షల విలువైన కండోమ్‌లు, ఐఫోన్‌లు కొంటుంటే, మరికొందరు అర్ధ రాత్రి స్నాక్స్ ఆర్డర్ చేస్తున్నారు. ఆన్‌లైన్ షాపింగ్ ప్రజలకు బాగా అలవాటు అయిపోయింది. చిన్న చిన్న వస్తువులతో పాటు బంగారం కూడా ఆన్‌లైన్‌లో ఆర్డర్ ఇచ్చే రోజులు వచ్చేశాయి. పలు సంస్థలు నిమిషాల్లోనే డెలవరీ చేస్తుండటంతో ముఖ్యంగా నగరవాసులు బయటి వెళ్లి షాపింగ్ చేయడాన్ని పెద్దగా ఇష్టపడటం లేదు. ఫోన్‌లో ఆర్డర్ చేస్తే చాలు కొన్ని నిమిషాల్లోనే ఫుడ్ నుంచి ఫోన్ల వరకు, బంగాళదుప్ప నుంచి బంగారం వరకు ఏదైనా సరే ఇంటికి వచ్చేస్తోంది. అయితే రాత్రి సమయాల్లో చాలా మంది ఫుడ్ ఎక్కువగా ఆర్డర్ ఇస్తారని అనుకుంటారు. కానీ లైంగిక ఆరోగ్యం కోసం చాలా మంది కండోమ్‌లను కూడా ఆన్‌లైన్‌లో తెప్పించుకుంటున్నారు. తాజా నివేదికల ప్రకారం చెన్నైకి చెందిన ఓ కస్టమర్ ఒక్క ఏడాదిలో ఏకంగా రూ.లక్ష విలువైన కండోమ్‌లను ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసినట్లు తెలుస్తోంది. అలాగే ఢిల్లీలో ఖరీదైన ఎలక్ట్రానిక్ వస్తువుల కొనుగోలు కూడా వేగంగా పెరిగింది. ఒక కస్టమర్ ఒకే ఆర్డర్‌లో 28 ఐఫోన్‌లను ఆర్డర్ చేసినట్లు నివేదిక వెల్లడించింది, దీని ధర రూ.20 లక్షలకు పైగా ఉంది. ఢిల్లీలోని ప్రజలు తమ ఇంటి వద్దకే ఈ సౌకర్యాన్ని అందిస్తే ఇకపై పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చు చేయడానికి వెనుకాడరని ఇది ఈ ఘటనలు నిరూపిస్తున్నాయి. ఢిల్లీ ఎల్లప్పుడూ ఆహార ప్రేమకు ప్రసిద్ధి చెందింది, ఈ ధోరణి ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో కూడా స్పష్టంగా కనిపిస్తుంది. ప్రీమియం చాక్లెట్లు, బేకరీ వస్తువులు, ఫ్రోజెన్ స్నాక్స్, ఇన్‌స్టంట్ నూడుల్స్‌కు డిమాండ్ పెరిగింది. ముఖ్యంగా ఢిల్లీ వాసులలో కొరియన్ వంటకాలపై బలమైన క్రేజ్ ఉంది. హాట్ చికెన్ రామెన్ వంటి వస్తువులు యువతలో ప్రత్యేక అభిమానాన్ని సంపాదించుకున్నాయి. ఢిల్లీలో రాత్రి 10 నుంచి 11 గంటల మధ్య ఆర్డర్లు ఎక్కువగా ఉంటాయి. ఈ సమయంలో ప్రజలు చిప్స్, సాఫ్ట్ డ్రింక్స్, ప్యాకేజ్డ్ వాటర్ వంటి వస్తువులను ఆర్డర్ చేయడానికి ఇష్టపడతారు. అంటే పని, చదువు లేదా వినోదం సమయంలో అర్ధరాత్రి స్నాక్స్ తినడం ఢిల్లీ వాసులలో అలవాటుగా మారింది.

## బాస్ కాదు.. దేవుడు! ఒక్కో ఉద్యోగికి రూ.1.5 కోట్లు విలువ చేసే ప్లాట్ గిఫ్ట్‌గా ఇచ్చిన కంపెనీ!



జెజియాంగ్ గుషెంగ్ ఆటోమోటివ్ టెక్నాలజీ తన ఉద్యోగులకు రూ.1.5 కోట్ల విలువైన ప్లాట్లను బహుమతిగా ఇచ్చింది. దీర్ఘకాలంగా సేవలందిస్తున్న వారికి, వలస కార్మికులకు గృహ వసతి కల్పించడం లక్ష్యం. రాబోయే మూడేళ్లలో 18 ఫ్లాట్‌లను అందించాలని కంపెనీ ప్రణాళిక. ఇది ఉద్యోగుల సంక్షేమం, నిబద్ధతను పెంచడంలో సహాయపడుతుంది. సాధారణంగా ఏ కంపెనీలోనైనా ఉద్యోగులకు జీతం ఇస్తుంటారు. కొన్ని కంపెనీల్లో పండగలకు బోనస్‌లు, బాగా పని చేసిన వారికి బెటర్ ఇంక్రిమెంట్లు ఇస్తుంటారు. ప్రమోషన్లు, ఆన్‌సైట్లు వంటి ఆఫర్లు కూడా ఇస్తారు. కానీ, ఓ కంపెనీ తన ఉద్యోగులకు ఏకంగా రూ.1.5 కోట్ల ప్లాట్లను గిఫ్ట్‌గా ఇచ్చింది. జెజియాంగ్ గుషెంగ్ ఆటోమోటివ్ టెక్నాలజీ తన అత్యంత విశ్వసనీయ ఉద్యోగులలో కొంతమందికి స్వంత ఇంటిని బహుమతిగా ఇవ్వాలని నిర్ణయించింది. మూడేళ్ల కాలంలో దీర్ఘకాలంగా సేవలందిస్తున్న ఉద్యోగులకు 18 నివాస ఫ్లాట్‌లను పంపిణీ చేయనున్నట్లు కంపెనీ ప్రకటించింది. ఈ ఇళ్ల విలువ రూ. 1.3 కోట్ల నుండి రూ. 1.5 కోట్ల మధ్య ఉంటుంది. జెజియాంగ్ గుయోషెంగ్ ఆటోమోటివ్ టెక్నాలజీ అనేది ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలతో ప్రయోగాలు చేసే చిన్న స్టార్టప్ కాదు. ఈ ఆటోమోటివ్ కాంపోనెంట్స్ తయారీదారు 450 మందికి పైగా ఉద్యోగులను కలిగి ఉంది. 2024లో దాదాపు 70 మిలియన్ డాలర్ల అవుట్‌పుట్ విలువను నమోదు చేసినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఈ కంపెనీలో చాలామంది వలస కార్మికులు, వారి కార్యాలయానికి సమీపంలో శాశ్వత గృహాలు లేవు. కంపెనీ జనరల్ మేనేజర్ వాంగ్ జియాయువాన్ ప్రకారం, పని కోసం రాష్ట్రాలకు వెళ్లే ఉద్యోగులు ఎదుర్కొనే వాస్తవాలను నిశితంగా పరిశీలించిన తర్వాత ఈ గృహనిర్మాణ కార్యక్రమాన్ని రూపొందించారు. చాలా మందికి, పారిశ్రామిక స్థావరం దగ్గర దీర్ఘకాలిక అద్దెకు తీసుకోవడం ఖరీదైనది. అందుకే వారి ?కోసం ఫ్లాట్-అలోకేషన్ పథకం రూపొందించారు. ఈ సంవత్సరం మేం ఐదు ఫ్లాట్‌లను పంపిణీ చేశాం. వచ్చే ఏడాది మరో ఎనిమిదింటిని కేటాయించాలని మేం ప్లాన్ చేస్తున్నాం, మూడు సంవత్సరాలలో మొత్తం 18 ప్లాన్ చేస్తున్నాం అని వాంగ్ చెప్పారు. ఈ ఫ్లాట్లన్నీ కంపెనీ పారిశ్రామిక స్థావరం నుండి ఐదు కిలోమీటర్ల పరిధిలోనే ఉండటం వలన రోజువారీ ప్రయాణ సమయం తగ్గుతుంది. ఉద్యోగులకు పని-జీవిత లాజిస్టిక్స్ సులభతరం అవుతుంది. ప్రతి యూనిట్ 100, 150 చదరపు మీటర్ల మధ్య ఉంటుంది, అంటే దాదాపు 1,076 నుండి 1,615 చదరపు అడుగుల వరకు ఉంటుంది.

## వడ్డీతోనే లక్షల ఆదాయం.. పోస్టాఫీస్‌లో ఈ అద్భుత స్కీమ్ గురించి తెలుసా..?




పోస్టాఫీస్ నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ మార్కెట్ రిస్క్ లేని ప్రభుత్వ హామీతో కూడిన అద్భుత పథకం. ప్రస్తుతం 7.7శాతం వడ్డీని అందిస్తూ ల కన్నా మెరుగైన ఆదాయాన్ని ఇస్తుంది. దీనికి పన్ను మినహాయింపు కూడా ఉంది. రూ.10 లక్షలు పెట్టుబడి పెడితే 5 ఏళ్లలో ఎంత వస్తుంది..? అనేది ఇప్పుడు తెలుసుకుందాం.. ఈ మధ్యకాలంలో చాలా మంది పోస్టాఫీస్ పథకాల్లో పెట్టుబడులు పెడుతున్నారు. ప్రభుత్వం గ్యారెంటీ, మంచి ఆదాయం ఉండడమే దీనికి ప్రధాన కారణంగా చెప్పొచ్చు. మార్కెట్ ఒడిదుడుకులతో సంబంధం లేకుండా తమ పెట్టుబడికి పూర్తి భద్రతతో పాటు మంచి రిటర్న్ కోరుకునే వారికి పోస్టాఫీసు నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ ఒక వరంలా మారింది. ప్రస్తుతం ఈ పథకం ఫిక్స్‌డ్ డిపాజిట్ల కంటే మెరుగైన వడ్డీని అందిస్తూ ఇన్వెస్టర్లను ఆకర్షిస్తోంది. ప్రస్తుతం %చీూజ% పథకంపై ప్రభుత్వం 7.7 శాతం వార్షిక వడ్డీని అందిస్తోంది. ఈ పథకంలో మీరు ఒకేసారి రూ.10 లక్షలు పెట్టుబడి పెడితే 5 సంవత్సరాల మెచ్యూరిటీ కాలం తర్వాత మీకు రూ. 14,49,035 లభిస్తాయి. అంటే కేవలం వడ్డీ రూపంలోనే మీరు రూ.4.49 లక్షల లాభాన్ని పొందుతారు. ఇందులో వడ్డీపై చక్రవడ్డీ ప్రయోజనం ఉండటం వల్ల మీ డబ్బు వేగంగా పెరుగుతుంది.

**పథకం వివరాలు..**

మీరు కనీసం రూ. 1,000 తో పెట్టుబడిని ప్రారంభించవచ్చు. గరిష్ట పెట్టుబడిపై ఎటువంటి పరిమితి లేదు. మీ స్తోమతను బట్టి ఎంతైనా డిపాజిట్ చేసుకోవచ్చు. ఈ పథకం కాలపరిమితి 5 ఏళ్లు. ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 80%జ% కింద ఏడాదికి రూ. 1.5 లక్షల వరకు పన్ను మినహాయింపు పొందవచ్చు. ప్రతి ఏటా జమ అయ్యే వడ్డీని తిరిగి పెట్టుబడిగా లెక్కగట్టడం ఈ పథకంలోని ప్రత్యేకత.

**ఎవరు అర్హులు?**

ఇండియన్స్ ఎవరైనా ఈ ఖాతాను తెరవవచ్చు. సింగిల్ లేదా జాయింట్ అకౌంట్ ఓపెన్ చేయవచ్చు. 10 ఏళ్లు దాటిన పిల్లలు తమ సొంత పేరుతో 10 ఏళ్లలోపు పిల్లల పేరు మీద తల్లిదండ్రులు ఈ ఖాతాను ప్రారంభించవచ్చు.

## మీ ఇంట్లో మట్టి కుండలు ఉన్నాయా.. ఈ దిక్కున పెడితే లక్ష్మీ కటాక్షం!



మట్టికుండ ఇంట్లో ఉంటే ప్రతికూల శక్తి తొలగిపోతుంది.. ఇంటి మొత్తానికి సానుకూల శక్తి వస్తుంది. దీంతో కుటుంబం మొత్తం సంతోషంగా ఉండొచ్చు. మట్టికుండని ఇంట్లో ఉంచితే మనసుకు శాంతి కలుగుతుంది. సరైన దిశలో మట్టికుండను ఉంచితే శక్తి సమతుల్యం అవుతుంది. దీంతో మానసిక సమస్యలు రావు. మట్టితో తయారు చేసిన కుండను ఇంట్లో ఉంచడం వల్ల ఇంట్లో సానుకూల శక్తి వ్యాపిస్తుంది. మట్టికుండ భూమి తత్వానికి దగ్గరగా ఉండడంతో ప్రతికూల శక్తిని తొలగుతుంది. మట్టికుండ ఇంట్లో ఉంటే ప్రతికూల శక్తి తొలగిపోతుంది.. ఇంటి మొత్తానికి సానుకూల శక్తి వస్తుంది. దీంతో కుటుంబం మొత్తం సంతోషంగా ఉండొచ్చు. మట్టికుండని ఇంట్లో ఉంచితే మనసుకు శాంతి కలుగుతుంది. సరైన దిశలో మట్టికుండను ఉంచితే శక్తి సమతుల్యం అవుతుంది. దీంతో మానసిక సమస్యలు రావు. ఆర్థిక శ్రేయస్సుఇంట్లో మట్టికుండను ఉంచడం లేదా మట్టికుండల తులసి మొక్కను పెంచడం వంటివి చేస్తే ఆర్థిక సమస్యలు తగ్గుతాయి. సంపద, శ్రేయస్సు రెండూ కలుగుతాయి. మట్టికుండను ఇంట్లో పెట్టడం వల్ల మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఒత్తిడి, ఆందోళన వంటి సమస్యలు తగ్గుతాయి. ఇంట్లో మట్టికుండ ఉంటే కుటుంబ సభ్యుల మధ్య ప్రేమానురాగాలు పెరుగుతాయి. సానుకూల శక్తి ప్రవహించి ఇంట్లో అందరూ కలిసిమెలిసి ఉంటారు. మట్టికుండను ఇంట్లో ఉంచడం వల్ల ఇంట్లో అందరి ఆరోగ్యం కూడా బాగుంటుంది. వివిధ రకాల వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. మట్టికుండలో నీరు తాగితే మరీ మంచిది. మట్టికుండను పూజ గదిలో ఉంచడం వల్ల ఇంటి మొత్తానికి సానుకూల శక్తి ప్రవహిస్తుంది. భక్తితో చేసే పూజకు శక్తి కలుగుతుంది. మట్టికుండ పర్యావరణానికి ఎలాంటి హాని చేయదు. ప్రకృతికి నష్టమే ఉండదు. మట్టికుండ వాడితే పర్యావరణానికి మేలు జరుగుతుంది.

## బచ్చలికూర ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే అస్సలు వదులుకోరు!



బచ్చలి కూరలో రెండు రకాలు ఉన్నాయి. తీగబచ్చలి, కాడబచ్చలి. ఎక్కువగా కాడబచ్చలి మనకి దొరుకుతుంది. తీగబచ్చలిని ఇంటి పెరట్లోకూడా పెంచుకోవచ్చు. ఈ కూరలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఈ ఆకుకూర తినడం వల్ల శరీరానికి ఎలాంటి లాభాలు కలుగుతాయి..? దీనివల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ చూద్దాం... ఆకుకూరల్లో బచ్చలి కూరకి ప్రత్యేకమమైన స్థానం ఉంది. దీనిలో పోషకాలతో పాటు అనేకరకాల ఆరోగ్య ప్రయోజనాలు నిండివున్నాయి. ఈ బచ్చలి కూరలో రెండు రకాలు ఉన్నాయి. తీగబచ్చలి, కాడబచ్చలి. ఎక్కువగా కాడబచ్చలి మనకి దొరుకుతుంది. తీగబచ్చలిని ఇంటి పెరట్లోకూడా పెంచుకోవచ్చు. ఈ కూరలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఈ ఆకుకూర తినడం వల్ల శరీరానికి ఎలాంటి లాభాలు కలుగుతాయి..? దీనివల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ చూద్దాం ఇందులో సెలీనియం, నియాసిన్ , ఒమేగా 3ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉండటం వల్ల మెదడు, నరాల ఆరోగ్యానికి మంచిది. బచ్చలి ఆహారంలో చేర్చుకోవటంవల్ల చర్మానికి కొత్త మెరుపును ఇస్తుంది. బచ్చలి ఆకు రసానికి చెంచాడు తేనె కలిపి ప్రతిరోజూ తీసుకుంటే రక్తహీనత సమస్య తగ్గుతుంది. బరువు తగ్గాలనుకునేవారు బచ్చలి కూరను రోజువారీ ఆహారంలో భాగంగా చేసుకోవాలి. బచ్చలి ఆకులను కందిపప్పుతో తింటే గర్భిణీలు ఎదుర్కొనే మలబద్ధకం సమస్య తగ్గుతుంది. బచ్చలికూర శరీరంలోని వేడిని తగ్గిస్తుంది.. కొన్ని ఆకులు నూరి కణతకు పెడితే.. తలలోని వేడి కూడా తగ్గుతుంది. బచ్చలి కూరలో పొటాషియం, మెగ్నీషియం పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తపోటును తగ్గించడానికి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడతాయి. బచ్చలి కూరలో విటమిన్ ఎ, లుటీన్ పుష్కలంగా ఉంటాయి, ఇవి కంటి ఆరోగ్యానికి ముఖ్యమైనవి. బచ్చలి కూరలో విటమిన్ ఎ, సి పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మం, జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడతాయి. బచ్చలి కూరలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి.

**21రోజులు క్రమం తప్పకుండా కొబ్బరి నీళ్లు తాగితే శరీరంలో జరిగేదిఇదే**

మూత్రవిసర్జనలో సమస్యలు ఉన్నవారు రోజూ బచ్చలికూర కషాయాన్ని తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. మూత్ర పిండాల్లో రాళ్లు ఏర్పడకుండా కాపాడుతుంది. బచ్చలి ఆకుల రసాన్ని కాలిన పుండ్ల మీద పెడితే పుండ్లు తగ్గుతాయి. పచ్చకామెర్లు వచ్చి తగ్గాక బచ్చలి కూర తింటే త్వరగా కోలుకుంటారు. దీంతో తరచుగా వచ్చే దగ్గు, పైత్యం, అతిదాహం సమస్యలు తీరతాయి. కీళ్లనొప్పుల సమస్యలు, పైల్స్ సమస్యలు, శరీరంలో కొవ్వు తగ్గడానికి బచ్చలికూర మంచి ఆహారం. అదే విధంగా బచ్చలి ఆకులను రోజుకు రెండు పూటలా నమిలి మింగుతూ ఉంటే నాలుక మీద ఏర్పడే పొక్కులు తగ్గిపోతాయి.

## ఆపిల్స్‌లో ఎలాంటి విటమిన్లు ఉంటాయో తెలుసా..? ఈ సమస్యలకు మాత్రం రామబాణమే..!




చెప్పాలంటే..ఆపిల్స్ మీ మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అందుకే రోజుకో ఆపిల్ తింటే డాక్టర్‌తో అవసరమే ఉండదని వైద్యులు కూడా చెబుతుంటారు. అలాంటి ఆపిల్‌లో లభించే విటమిన్లు, పోషకాల గురించి మీరు ఎప్పుడైనా ఆలోచించారా..? ఆపిల్స్ ఆరోగ్యానికి, ఫిట్‌నెస్‌కు ఎలా ఉపయోగపడతాయి..? అవన్నీ మనకు ఎందుకు మంచివో ఇప్పుడు చూద్దాం... ఆపిల్.. ఈ చిన్న పండు ఆరోగ్యానికి అమృతాన్నిచ్చే శక్తులను కలిగి ఉందని చెబుతారు. ఆపిల్స్ రుచికరమైనవి మాత్రమే కాదు, వాటి విటమిన్లు, పోషకాలు వాటిని ఆరోగ్య బూస్టర్‌గా చేశాయి. అందుకే రోజుకో ఆపిల్ తింటే డాక్టర్‌తో అవసరమే ఉండదని వైద్యులు కూడా చెబుతుంటారు. అలాంటి ఆపిల్‌లో లభించే విటమిన్లు, పోషకాల గురించి మీరు ఎప్పుడైనా ఆలోచించారా..? ఆపిల్స్ ఆరోగ్యానికి, ఫిట్‌నెస్‌కు ఎలా ఉపయోగపడతాయి..? అవన్నీ మనకు ఎందుకు మంచివో ఇప్పుడు చూద్దాం

**ఆపిల్స్ ఉండే ఉండే ముఖ్యమైన విటమిన్లు:**

ఆపిల్.. మంచి పోషకాలతో కూడిన పండు. ఇందులో వివిధ రకాల విటమిన్లు ఉంటాయి. ఆపిల్స్‌లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. అదనంగా , ఆపిల్స్‌లో విటమిన్ ఎ, విటమిన్ ఇ , విటమిన్ కె, విటమిన్ బి కాంప్లెక్స్ కూడా ఉంటాయి.???

**21రోజులు క్రమం తప్పకుండా కొబ్బరి నీళ్లు తాగితే శరీరంలో జరిగేదిఇదే**

ఆపిల్స్‌లోని యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ గుండె ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. యాపిల్స్‌ను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుందని వైద్యులు చెబుతున్నారు. బరువు తగ్గడం నుండి మధుమేహం వరకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఆపిల్స్ లో కేలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి బరువు తగ్గడానికి సహాయపడతాయి. ఆపిల్స్ తినడం వల్ల ఎక్కువసేపు కడుపు నిండి ఉంటుంది. అనవసరంగా తినడం తగ్గుతుంది. ఇంకా, ఆపిల్స్ లో పాలీఫెనాల్స్, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి .

## బాదంనూనెను తాగవచ్చా..? దీంతో ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయి..?



బాదంపప్పును తినడం వల్ల ఎన్ని ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. బాదంపప్పును తింటే అనేక పోషకాలు లభిస్తాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. పలు వ్యాధులను నయం చేస్తాయి. బాదంపప్పును రోజూ నీటిలో నానబెట్టి తినాలని పోషకాహార నిపుణులు, వైద్య నిపుణులు సూచిస్తుంటారు. బాదంపప్పులతో స్వీట్లను కూడా తయారు చేస్తుంటారు. అయితే బాదంపప్పు మాత్రమే కాదు, దీని నూనె కూడా మనకు ఎన్నో ప్రయోజనాలను అందిస్తుంది. బాదంనూనెలో రెండు రకాలు ఉంటాయి. ఒకటి బిటర్ ఆల్మండ్ ఆయిల్ కాగా మరొకటి స్వీట్ ఆల్మండ్ ఆయిల్. బిటర్ ఆల్మండ్ ఆయిల్ పేరుకు తగినట్లుగానే చేదుగా ఉంటుంది. దీన్ని ఔషధంగా లేదా మసాజ్ కోసం వాడుతారు. కనుక దీన్ని లోపలికి తీసుకోకూడదు. కానీ స్వీట్ ఆల్మండ్ ఆయిల్‌ను మాత్రం నేరుగా లోపలికి తీసుకోవచ్చు. లేదా వంటకాల్లోనూ ఉపయోగించవచ్చు. ఈ క్రమంలోనే స్వీట్ ఆల్మండ్ ఆయిల్ వల్ల మనకు అనేక ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలుగుతాయి.

**గుండె ఆరోగ్యానికి..**

స్వీట్ ఆల్మండ్ ఆయిల్ లో మోనో అన్‌శాచురేటెడ్, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు అధికంగా ఉంటాయి. ఈ నూనెలో ఓలియిక్ యాసిడ్ అధికంగా ఉంటుంది. ఇది ఒమెగా 9 ఫ్యాటీ యాసిడ్ల జాబితాకు చెందుతుంది. అందువల్ల ఈ నూనెను తీసుకుంటే శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీని వల్ల గుండె సంబంధిత సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. బాదంనూనెలో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు, మినరల్స్ మెదడు పనితీరును మెరుగు పరుస్తాయి. మెదడు యాక్టివ్‌గా ఉండేలా చేస్తాయి. దీంతో చురుగ్గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. బద్ధకం పోతుంది. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. తియ్యని బాదంనూనెను స్వల్ప మొత్తాల్లో తీసుకుంటే సహజసిద్ధమైన లాక్సేటివ్‌గా పనిచేస్తుంది. దీని వల్ల మలబద్ధకం తగ్గుతుంది.

**చర్మ సంరక్షణకు..**

బాదం నూనెలో విటమిన్ ఇ అధిక మొత్తంలో ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. రోజూ ఒక టేబుల్ స్పూన్ తియ్యని బాదంనూనెను తీసుకోవడం వల్ల విటమిన్ ఇ అధికంగా లభించి కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తుంది. దీని వల్ల గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. బాదంనూనెను చర్మానికి లేదా శిరోజాలకు రాయవచ్చు. ఇది మాయిశ్చరైజర్‌లా పనిచేస్తుంది. చర్మానికి కావల్సిన తేమను, మృదుత్వాన్ని అందిస్తుంది. పొడి చర్మం ఉన్నవారికి మేలు చేస్తుంది. బాదంనూనెలో ఉండే విటమిన్ ఇ వృద్ధాప్య ఛాయలను తగ్గిస్తుంది. దీంతో ముఖం కాంతివంతంగా మారి యవ్వనంగా కనిపిస్తారు. బాదంనూనెలో ఉండే యాంటీ ఫంగల్ గుణాలు జుట్టు కుదుళ్ల వద్ద ఉండే దురదను తగ్గిస్తాయి. చుండ్రు నుంచి బయట పడేలా చేస్తాయి. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉండేలా చూస్తాయి.

**ఎలా తీసుకోవాలి..?**

స్వీట్ ఆల్మండ్ ఆయిల్‌ను కొందరు వంట నూనెగా కూడా ఉపయోగిస్తారు. కొందరు నేరుగా తీసుకుంటారు. అయితే ఫుడ్ గ్రేడ్, అన్ రిఫైన్డ్, వర్జిన్ అనే పేర్లతో ఉండే స్వీట్ ఆల్మండ్ ఆయిల్‌ను వాడడం మంచిది. ఇలా లభించూ నూనె అధిక నాణ్యతను కలిగి ఉంటుంది. పోషక విలువలు అధికంగా ఉంటాయి. బిటర్ ఆల్మండ్ ఆయిల్‌ను లోపలికి తీసుకోకూడదు. కానీ చర్మం లేదా శిరోజాలకు రాయవచ్చు. తియ్యని బాదంనూనెను ఒక టేబుల్ స్పూన్ మోతాదులో తీసుకుంటే 120 క్యాలరీల శక్తి లభిస్తుంది. మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు 9.4 గ్రాములు, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు 2.3 గ్రాములు లభిస్తాయి. విటమిన్ ఇ ని అధిక మొత్తంలో పొందవచ్చు. స్వీట్ ఆల్మండ్ ఆయిల్‌ను కేవలం వంటల్లోనే కాక సలాడ్స్, స్మూతీలపై చల్లి కూడా తీసుకోవచ్చు. ఇలా ఈ నూనెను తీసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

## ప్రతిభావంతులకు గాలం.. అమెరికా కఠిన నిబంధనలతో నిపుణులను ఆకర్షిస్తున్న ఇతర దేశాలు

**హెచ్1బీ వీసాపై అమెరికా కఠిన నిబంధనలతో నిపుణులను ఆకర్షించేందుకు ఇతర దేశాల యత్నాలు**

**నిపుణులకు వీసా ఫీజుల రద్దుకు బ్రిటన్ సర్కారు యోచన**

**హెచ్1బీ తరహాలో కే వీసా ప్రకటించిన చైనా ప్రభుత్వం**




విదేశీ ప్రతిభావంతులకు ఇచ్చే హెచ్-1బీ వీసా ఫీజును అనూహ్యంగా లక్ష డాలర్లకు పెంచి ప్రతిభావంతులైన ఉద్యోగుల రాకకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బ్రేక్ వేసిన వేళ.. అలాంటి ప్రతిభావంతులను ఒడిసిపట్టడానికి ఇతర దేశాలు సన్నద్ధమవుతున్నాయి. నిపుణులను తమ దేశానికి ఆకర్షించేందుకు ప్రయత్నాలు ప్రారంభించాయి. అమెరికా హెచ్1బీ తరహాలో చైనా కే వీసాను ప్రకటించింది. బ్రిటన్ కూడా ప్రతిభావంతులకు వీసా ఫీజును రద్దు చేయాలని నిర్ణయించింది. మరో భారత్ కూడా నిపుణులైన ప్రవాసీయులను తిరిగి స్వదేశానికి ఆహ్వానిస్తున్నది.

**కే-వీసా ప్రకటించిన చైనా**

తన ఇమిగ్రేషన్ రూల్స్‌లో చైనా స్టేట్ కౌన్సిల్ భారీ మార్పులు చేసి కొత్తగా కే-వీసాను ప్రకటించింది. సైన్స్, టెక్నాలజీ, ఇతర స్టెమ్ రంగాల్లోని యువ విదేశీ ప్రతిభావంతులను ఆకర్షించడమే లక్ష్యంగా దీనిని ప్రకటించింది. ఈ కే-వీసాను చాలా సులభంగా పొందవచ్చునని తెలిపింది. దీనికి స్థానిక కంపెనీల స్పాన్సర్ షిప్ అవసరం ఉండదు.

**నిపుణులకు బ్రిటన్ స్వాగతం**

మొన్నటి వరకు వలస ఉద్యోగులను ఎలా పంపాలా అని కిందామీద పడిన యూకే ప్రభుత్వం హఠాత్తుగా యూటర్న్ తీసుకుంది. నిపుణులను అందిపుచ్చుకోవడానికి బ్రిటన్ ముందడుగు వేస్తున్నది. విదేశీ నిపుణుల కోసం కొన్ని వీసా ఫీజులను రద్దు చేయాలని బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ యోచిస్తున్నారని ఫైనాన్షియల్ టైమ్స్ వార్తా కథనాన్ని ప్రచురించింది. దేశ ఆర్థిక స్థాయిని పెంచే సైంటిస్టులు, విద్యావేత్తలు, డిజిటల్ నిపుణులను ఆకర్షించేందుకు అనుసరించాల్సిన విధానాలపై ఇప్పటికే స్టార్మర్ ఆధ్వర్యంలో 'గ్లోబల్ టాలెంట్ టాస్క్ ఫోర్స్' చురుకుగా పనిచేస్తున్నదని తెలిపింది. ప్రపంచంలోని టాప్ 5 యూనివర్సిటీల్లో చదివిన వారిని, వ్యక్తిగతంగా ప్రతిష్ఠాత్మక బహుమతులను గెల్చుకున్న వారికి వీసా ఫీజును సున్నాకు తగ్గించాలని వీరు యోచిస్తున్నారు. దేశ ఆర్థిక వృద్ధిని పెంచే ప్రయత్నంలో ప్రపంచంలోని అత్యుత్తమ శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, డిజిటల్ నిపుణులను ఆకర్షించే ఆలోచనలపై పనిచేస్తోందని, నెంబర్ 10 డౌన్‌టౌన్ స్ట్రీట్‌లో, ట్రెజరీ లోపల జరిగిన చర్చలపై వివరించిన వ్యక్తులను ఉటంకిస్తూ నివేదిక పేర్కొంది. 'విదేశాల్లో పనిచేస్తున్న భారతీయులు స్వదేశానికి రావాలి' విదేశాల్లో పనిచేస్తున్న భారతీయులు స్వదేశానికి రావాలంటూ పీఎంవో కార్యాలయం ముఖ్య అధికారి డాక్టర్ పీకే మిశ్రా పిలుపునిచ్చారు. 'కెపాసిటీ బిల్డింగ్ కమిషన్'లో భాగంగా ప్రతిభావంతులైన ప్రవాస భారతీయులను భారత్‌కు తీసుకొచ్చేందుకు కేంద్రం ప్రోత్సహిస్తున్నట్టు చెప్పారు.

**హెచ్-1బీ ఫీజు పెంపు నుంచి డాక్టర్లకు మినహాయింపు?**

**వైట్ హౌస్ ప్రతినిధి అంచనా**

ట్రంప్ ప్రభుత్వం తాజాగా పెంచిన హెచ్-1బీ వీసా ఫీజు నుంచి డాక్టర్లకు మినహాయింపు ఇచ్చే అవకాశం ఉన్నట్లు వైట్ హౌస్ సోమవారం వెల్లడించింది. గ్రామీణ అమెరికాలో ఇప్పటికే ఉన్న డాక్టర్ల కొరతను దృష్టిలో ఉంచుకుని దిగ్గజ వైద్య సంస్థలు వ్యక్తం చేసిన ఆందోళనను పురస్కరించుకుని ట్రంప్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోనున్నట్లు వైట్ హౌస్ అధికార ప్రతినిధి టేలర్ రోజర్స్ బ్లూమ్‌బర్గ్ న్యూస్‌కి తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవకులకు తీవ్ర కొరత ఉన్న కారణంగా దవాఖానలకు డాక్టర్ల నియామకాల కోసం హెచ్-1బీ ప్రోగ్రామ్ అత్యంత కీలకంగా మారింది. పెద్ద దవాఖానలు డాక్టర్లను, హెచ్-1బీ ప్రోగ్రామ్ ద్వారా స్పాన్సర్ చేస్తుంటాయి. తమ వైద్య శ్రామిక శక్తిలో అంతర్జాతీయ మెడికల్ గ్రాడ్యుయేట్లు కీలక భాగస్వాములని అమెరికన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు బాబీ తెలిపారు. డాక్టర్ల కొరత ఉన్నట్లు గుర్తించిన ప్రదేశాలలో 7.6 కోట్ల మందికి పైగా అమెరికన్ పౌరులు నివసిస్తున్నట్లు సమాచారం.

## ఈ సీజన్‌లో హెర్బల్ టీలను తాగడం మరిచిపోకండి.. ఇవి చేసే మేలు అంతా ఇంతా కాదు..



వర్షాకాలంలో సహజంగానే అందరికీ అనేక రకాల అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరూ దగ్గు, జలుబు, జ్వరం వంటి రోగాల బారిన పడుతుంటారు. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి ఈ వ్యాధులు త్వరగా అటాక్ అవుతుంటాయి. పైగా వారికి ఇవి ఒక పట్టాన తగ్గవు. కనుక రోగ నిరోధక శక్తిని పెంచుకోవాల్సిన అవసరం ఉంది. అందుకు గాను పలు హెర్బల్ టీలు మనకు ఎంతగానో ఉపయోగపడతాయి. వర్షాకాలంలో హెర్బల్ టీలను సేవించడం వల్ల ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఆయుర్వేద ప్రకారం ఈ టీ లు మనకు ఎన్నో ప్రయోజనాలను అందిస్తాయి. జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తాయి. నీరు, గాలి, ఆహారం కాలుష్యం వల్ల వచ్చే ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. అలాగే బద్ధకం నుంచి బయట పడవచ్చు. యాక్టివ్‌గా మారుతారు. ఉత్సాహంగా ఉంటారు. ఇక అందుకు ఏయే హెర్బల్ టీ లు ఎలా పనిచేస్తాయో ఇప్పుడు తెలుసుకుందాం.

ఏయే టీలను తాగాలంటే..

అల్లం, తులసి చాలా మంది ఇళ్లలో ఉంటాయి. ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. చిన్న అల్లం ముక్కను, కొన్ని తులసి ఆకులను కొన్ని నీళ్లలో వేసి మరిగించి వడకట్టి ఆ నీళ్లను గోరు వెచ్చగా ఉండగా తాగేయాలి. రుచి కోసం అందులో అవసరం అనుకుంటే కాస్త నిమ్మరసం, తేనెను కలపవచ్చు. పసుపు టీ కూడా మనకు ఎంతో మేలు చేస్తుంది. కొన్ని నీటిలో కొద్దిగా పసుపు, తురిమిన అల్లం, నల్ల మిరియాల పొడి వేసి బాగా మరిగించి అనంతరం ఆ నీళ్లను వడకట్టి గోరు వెచ్చగా ఉండగానే తాగేయాలి. అలాగే వాము గింజలు, సోంపు గింజలను నీటిలో వేసి మరిగించి తాగుతున్నా ఉపయోగం ఉంటుంది. లెమన్ గ్రాస్, కొన్ని పుదీనా ఆకులను నీటిలో వేసి మరిగించి తాగవచ్చు. దాల్చిన చెక్క పొడి లేదా ముక్కలను నీటిలో వేసి మరిగించి తాగుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఇలా పలు రకాల హెర్బల్ టీలను మీరు మీ ఇంట్లోనే తయారు చేసి తాగవచ్చు. వీటితో అనేక లాభాలను పొందవచ్చు.

రోగ నిరోధక వ్యవస్థకు..

హెర్బల్ టీలను ఇంట్లో తయారు చేసి తాగడం వల్ల శరీర రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. దగ్గు, జలుబు, జ్వరం నుంచి ఉపశమనం లభిస్తుంది. అల్లం, తులసి, పసుపు వంటి పదార్థాల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శక్తివంతమైన యాంటీ మైక్రోబియల్ గుణాలను కలిగి ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మార్చి ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. హెర్బల్ టీలను సేవించడం వల్ల మెటబాలిజం మెరుగు పడుతుంది. ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. దీని వల్ల అజీర్తి తగ్గుతుంది. అల్లం, పుదీనా, వాము, సోంపు గింజల్లో ఉండే సమ్మేళనాలు కార్మినేటివ్ గుణాలను కలిగి ఉంటాయి. కనుక జీర్ణ సమస్యలను తగ్గిస్తాయి. గ్యాస్, అజీర్తి వంటి సమస్యలు తగ్గిపోతాయి. ఆకలి పెరుగుతుంది. ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది.

కీళ్ల నొప్పులు, వాపులకు..

హెర్బల్ టీలను సేవించడం వల్ల కీళ్ల నొప్పులు, వాపులు, ఒళ్లు నొప్పుల నుంచి బయట పడవచ్చు. శరీరంలోని వాపులు తగ్గిపోతాయి. పసుపు, అల్లం, దాల్చిన చెక్కలలో శక్తివంతమైన యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి ఒళ్లు నొప్పులను తగ్గించి వాపుల నుంచి ఉపశమనం లభించేలా చేస్తాయి. హెర్బల్ టీలను సేవిస్తుంటే శరీరం డిటాక్స్ అవుతుంది. శరీరంలోని వ్యర్థాలు బయటకు వెళ్లిపోతాయి. శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. ముఖ్యంగా కిడ్నీలు, లివర్ క్లీన్ అయి ఆరోగ్యంగా ఉంటాయి. ఇందుకు లెమన్ గ్రాస్ టీ చక్కగా పనిచేస్తుంది. దీన్ని సేవిస్తుంటే లివర్, కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. హెర్బల్ టీలను సేవించడం వల్ల ఒత్తిడి, ఆందోళ సైతం తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. దీంతో రాత్రి పూట చక్కగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. ఇలా వర్షాకాలంలో హెర్బల్ టీలను సేవించడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

## ప్రజలకు బిగ్ అలర్ట్.. పెట్రోల్, డీజిల్ ధరలను పెంచిన ఇండియన్ ఆయిల్.. లీటర్ ఎంతంటే?




పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో పవర్ పెట్రోల్ ధరలను పెంచిన నయారా ఎనర్జీ వంటి ప్రైవేట్ కంపెనీల బాటలోనే ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ కూడా నడుస్తోంది. తాజాగా ఇండియన్ ఆయిల్ తమ ప్రీమియం ఇంధన ధరలను పెంచింది. పశ్చిమ ఆసియాలో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు పెరగడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. అమెరికా, ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల వల్ల పశ్చిమ ఆసియాలో యుద్ధ వాతావరణం నెలకొంది. దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా చమురు, సహజ వాయువు సరఫరాలో అంతరాయం ఏర్పడి ధరలు పెరుగుతున్నాయి. ఇప్పటికే అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచములు ధరలు భారీగా పెరిగాయి. ఈ నేపథ్యంలో దేశీ ప్రభుత్వం రంగ సంస్థ అయిన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ప్రీమియం పెట్రోల్, డీజిల్ ధరలను పెంచింది. హై-ఎండ్ లగ్జరీ కార్లు, సూపర్ బైక్‌లలో ఉపయోగించే ఎక్స్‌పీ100 పెట్రోల్ ధరను లీటరుకు రూ.11 పెంచింది. దీంతో ఎక్స్‌పీ100 లీటర్ పెట్రోల్ ధర రూ.160కి చేర్చారు. ప్రీమియం డీజిల్ వేరియంట్ 'ఎక్స్‌ట్రా గ్రీన్' ధరను లీటరుకు రూ.91.49 నుంచి రూ.92.99కి పెంచింది. ఇదిలా ఉండగా, దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల్లో సాధారణ పెట్రోల్, డీజిల్ ధరలు మాత్రం యథాతథంగా కొనసాగుతున్నాయి. ధరల పెరుగుదలను అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం ఇటీవల పెట్రోల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని రూ.13 నుండి రూ.3కి, డీసెల్‌పై రూ.10 నుండి సున్నాకి తగ్గించింది. అయినప్పటికీ, అంతర్జాతీయ పరిస్థితుల వల్ల వినియోగదారులకు తక్షణ ఉపశమనం లభించే సూచనలు తక్కువగా ఉన్నాయి. ఇదిలా ఉండగా బుధవారం చమురు కంపెనీలు 19 కేజీల కమర్షియల్ ఎల్‌పిజి సిలిండర్ ధరను రూ.195.50 పెంచాయి. ఢిల్లీలో ఇప్పుడు ఒక కమర్షియల్ ఎల్‌పిజి సిలిండర్ ధర రూ.2,078.50కి చేరింది. దీనితో పాటు ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ధరలు కూడా భారీగా పెరిగాయి. ప్రస్తుతం కిలోలీటరుకు టెర్బైన్ ఫ్యూల్ ధర రూ.2.07 లక్షల రికార్డు స్థాయికి చేరడంతో, విమాన ఛార్జీలు పెరిగే అవకాశం ఉందనే ఆందోళనలు పెరిగాయి. ఇక జెట్ ఫ్యూయల్ ధరలు కిలోలీటరుకు రూ.2 లక్షలు దాటడం ఇదే మొదటిసారి. అయితే, దేశీయ విమానయాన సంస్థలు జెట్ ఇంధన ధరలలో కేవలం 8.5 శాతం పెంచినట్టు పీటీఐ వార్తా సంస్థ నివేదించింది.

## ప్రపంచ సంక్షోభం వేళ కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం.. కీలక సుంకాలు రద్దు..!



మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న యుద్ధం కారణంగా నెలకొన్న ప్రపంచ సంక్షోభం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఎరువుల కంపెనీలకు గణనీయమైన ఉపశమనం కల్పించింది. అమ్మోనియం నైట్రేట్‌పై దిగుమతి సుంకాన్ని మాఫీ చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. పలు పెట్రోకెమికల్ ఉత్పత్తులపై కూడా దిగుమతి సుంకాన్ని ఎత్తివేసింది. మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న యుద్ధం కారణంగా నెలకొన్న ప్రపంచ సంక్షోభం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఎరువుల కంపెనీలకు గణనీయమైన ఉపశమనం కల్పించింది. అమ్మోనియం నైట్రేట్‌పై దిగుమతి సుంకాన్ని మాఫీ చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. పలు పెట్రోకెమికల్ ఉత్పత్తులపై కూడా దిగుమతి సుంకాన్ని ఎత్తివేసింది. ఈ మాఫీ ఏప్రిల్ 2వ తేదీ నుంచి జూన్ 30వ తేదీ వరకు అమల్లో ఉంటుంది. పలు కీలక ముడి పదార్థాలపై దిగుమతి సుంకాలను సున్నాకు తగ్గించడం ద్వారా ప్రభుత్వం ఎరువులు, రసాయన పరిశ్రమలకు ఉపశమనం కల్పించింది. ప్రపంచ యుద్ధాలు, సరఫరా కొరత కారణంగా వ్యయ ఒత్తిళ్లు పెరుగుతున్న తరుణంలో ఈ నిర్ణయం వెలువడింది. ఈ మేరకు ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. సుమారు 40 రకాల పెట్రోకెమికల్ ముడి పదార్థాలు, ఇంటర్మీడియట్‌లపై దిగుమతి సుంకాలను రద్దు చేశారు. వీటిలో అమ్మోనియం నైట్రేట్, మెథనాల్, ఫినాల్, పివిసి, పాలీప్రొపిలీన్ వంటి అనేక కీలక రసాయనాలు ఉన్నాయి. ప్రస్తుత ప్రపంచ సంక్షోభం మధ్య ప్రజా ప్రయోజనాల దృష్ట్యా, పరిశ్రమలకు ఉపశమనం కల్పించడానికి ఈ చర్య తీసుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. ఈ ప్రభుత్వ నిర్ణయం ముఖ్యంగా ఎరువుల కంపెనీలకు గణనీయమైన ఉపశమనాన్ని అందిస్తుందని భావిస్తున్నారు. ఎరువుల ఉత్పత్తికి అమ్మోనియం నైట్రేట్ వంటి రసాయనాలు అత్యవసరం. ఇది ఉత్పత్తి వ్యయాలను నియంత్రించి, సరఫరా వ్యవస్థపై ఒత్తిడిని తగ్గిస్తుంది. అమ్మోనియం నైట్రేట్‌పై ఉన్న వ్యవసాయ మౌలిక సదుపాయాల అభివృద్ధి సెస్సును కూడా తొలగించడంతో, ఎరువుల రంగానికి అదనపు ప్రయోజనాలు చేకూరాయి. మొత్తంమీద, ఈ ప్రభుత్వ చర్య పరిశ్రమకు వ్యయాలను తగ్గించే ఒక ప్రధాన ఉపశమన ప్యాకేజీగా పరిగణించబోతుంది. ఈ నిర్ణయం పరిశ్రమలకు ముడి పదార్థాలను చౌకగా అందుబాటులోకి తెస్తుంది. సరఫరా కొరతను తగ్గించడంలో సహాయపడుతుంది. ఉత్పత్తి వ్యయాలను తగ్గిస్తుంది. ఇది ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. మినహాయింపు పొందిన రసాయనాలలో దాదాపు ప్రతి రసాయన పరిశ్రమలో ఉపయోగించే మిథనాల్, ఎసిటిక్ యాసిడ్, ఫినాల్, టోలుయెన్, అమ్మోనియా వంటి ప్రాథమిక పారిశ్రామిక రసాయనాలు ఉన్నాయి. పెట్రోకెమికల్, ప్లాస్టిక్ ముడి పదార్థాలపై సుంకాల తొలగింపు ప్యాకేజింగ్, ఆటోమోటివ్, ఎలక్ట్రానిక్స్, వినియోగ వస్తువుల రంగాలకు ప్రయోజనం చేకూరుస్తుంది. ఉన్నత శ్రేణి ఇంజనీరింగ్ పదార్థాలను ఏరోస్పేస్, రక్షణ, వైద్య పరికరాలు, ఎలక్ట్రానిక్స్‌లో ఉపయోగిస్తారు. ఈ రసాయనాలలో చాలా వాటిని్ాఎజ పైపులు, పెయింట్లు, పూతలు, ఇన్సులేషన్ పదార్థాల తయారీలో కూడా ఉపయోగిస్తారు. ఈ రసాయనాలను ఆటోమోటివ్ పరిశ్రమలో ప్లాస్టిక్ భాగాలు, సీట్ ఫోమ్ తయారీకి కూడా ఉపయోగిస్తారు. సుంకం తొలగింపు విధించిన ఉత్పత్తులలో ఫార్మాస్యూటికల్ పరిశ్రమలో ఉపయోగించే అనేక రసాయనాలు ఉన్నాయి. ఇది మందుల ఉత్పత్తిని సులభతరం చేస్తుంది. అమ్మోనియం నైట్రేట్‌పై సుంకం తొలగింపు ఎరువుల లభ్యతను నిర్ధారిస్తుంది. వాటి ధరలను స్థిరీకరించడంలో సహాయపడుతుంది. అదనంగా, ఇతర ముఖ్యమైన రంగాలలో సరఫరా గొలుసులు బలంగా ఉంటాయి.

## యుద్ధంపై ట్రంప్ సంచలన ప్రకటన.. దెబ్బకు కుప్పకూలిన దేశీయ స్టాక్ మార్కెట్లు



నిన్నా, మొన్నా ఊపుమీదున్న దేశీయ స్టాక్ మార్కెట్‌లో మళ్లీ పతాళానికి చేరుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ సూచీలు, ఇరాన్‌తో యుద్ధంపై ట్రంప్ చేసిన కీలక వ్యాఖ్యల నేపథ్యంలో మార్కెట్ సూచీలను కుదిపేశాయి. గురువారం మార్కెట్ ప్రారంభమైన నిమిషాల వ్యవధిలోనే పెట్టుబడిదారులు తమ సంపదలో భారీ నష్టాన్ని చవిచూశారు. అమెరిగా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రకటన దేశీయ స్టాక్ మార్కెట్‌పై తీవ్ర ప్రభావాన్ని చూపింది. ట్రంప్ ప్రకటన తర్వాత ఒక్కసారిగా క్రూడ్ ఆయిల్ ధరలు పెరగడంతో ఇన్వెస్టర్లు భారీ నష్టాన్ని చవిచూశారు. దీంతో గురువారం దేశీయ స్టాక్ మార్కెట్‌లో భారీ నష్టాలలో ప్రారంభం అయ్యాయి. బుధవారం మార్కెట్ ముగిసే సమయానికి, బీఎస్ఈ సెన్‌సెక్స్ కంపెనీల మొత్తం మార్కెట్ మూలధనం రూ. 4,22,01,433.48 కోట్లుగా నమోదు కాగా.. గురువారం ఉదయం 10:03 గంటలకల్లా, ఇది రూ. 4,11,94,176 కోట్లకు పడిపోయింది. అంటే, కేవలం ఒక గంటలోపే రూ. 10 లక్షల కోట్ల నష్టం వాటిల్లింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై చేసిన తాజా హెచ్చరికల కారణంగా చమురు ధరలు పెరగడంతో, దీూజు సెన్‌సెక్స్, నిఫ్టీ 50 సూచీలు రెండూ భారీ నష్టాలతో ప్రారంభమయ్యాయి. మార్కెట్ ప్రారంభ సమయంలో ఉదయం 9.20 గంటలకు 1454.53 పాయింట్లు తగ్గిన సెన్సెక్స్ 71,679.79 వద్ద స్థిరపడింది. ఇక 453.9 పాయింట్ల నష్టంతో నిఫ్టీ 22,222.50 వద్ద కొనసాగుతోంది.

**రంగాల వారీగా అమ్మకాల ఒత్తిడి**

దాదాపు అన్ని రంగాల్లోనూ మదుపరులు షేర్ల అమ్మకానికి మొగ్గు చూపుతున్నారు. బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ షేర్లు దాదాపు 1.6శాతం పతనం అవ్వగా మిడ్-క్యాప్ అండ్ స్మాల్-క్యాప్, వరుసగా 1.2 శాతం, 1.5% మేర నష్టపోయాయి. ఇక ఇండస్ట్రియల్ అండ్ ఇన్‌ఫ్రా షేర్లు కూడా భారీగా పడిపోయాయి. ఇక ఫార్మా అండ్ ఏవియేషన్ రంగంలో విమానయాన, ఔషధ రంగ షేర్లు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి.

**నిలకడగా ఐటీ రంగం**

మార్కెట్ అంతా నష్టాల్లో ఉన్నప్పటికీ, ఐటీ షేర్లు కొంత మేర నిలకడగా ఉన్నాయి.

# విమానం మైలేజీ ఎంత ఇస్తుందో తెలుసా..? ఒక్కసారి ట్యాంక్ ఫుల్ చేస్తే..

మనం బైక్‌కో, కార్‌కో పెట్రోల్ పోయించాలంటే లీటర్ల లెక్క చూస్తాం.. కానీ ఆకాశంలో వేగంగా దూసుకుపోయే విమానాల కథ వేరు.. ఒక పెద్ద విమానం ట్యాంక్ ఫుల్ చేయాలంటే వేల లీటర్లు కాదు, ఏకంగా లక్షల లీటర్ల ఇంధనం కావాలి. అసలు విమానాల్లో వాడే ఇంధనం ఏంటి? ఎంత మైలేజ్ ఇస్తుంది అనేది తెలుసుకుందాం.. సాధారణంగా ఒక కారు ట్యాంక్ సామర్థ్యం 30 నుండి 50 లీటర్లు ఉంటుంది. కానీ ఆకాశంలో వేగంగా దూసుకుపోయే విమానాల ఇంధన ట్యాంకుల గురించి ఎప్పుడైనా ఆలోచించారా? ఒక పెద్ద విమానం ఒకేసారి వందలాది కార్లకు సరిపడా ఇంధనాన్ని తన ట్యాంక్‌లో నింపుకోగలదు. విమానం పరిమాణం, అది ప్రయాణించే దూరాన్ని బట్టి ఇంధన సామర్థ్యం మారుతుంటుంది. బోయింగ్ 737, ఎయిర్‌బస్ ూ320 విమానాల్లో సుమారు 23,000 నుండి 27,000 లీటర్ల ఇంధనం పడుతుంది. బోయింగ్ 777 సామర్థ్యం ఏకంగా 1,80,000 లీటర్ల వరకు ఉంటుంది. ప్రపంచంలోనే అతిపెద్ద విమానమైన ఎయిర్‌బస్ ూ380లో ట్యాంక్ నింపడానికి 3,20,000 లీటర్ల ఇంధనం అవసరం.



**విమానాల్లో వాడేది పెట్రోలా డీజిలా?**

చాలామంది విమానాలు పెట్రోల్ లేదా డీజిల్‌తో నడుస్తాయని అనుకుంటారు. కానీ అది నిజం కాదు. పెద్ద జెట్ విమానాలు జెట్-ఏ, లేదా జెట్-ఏ-1 రకానికి చెందిన ఇంధనాన్ని ఉపయోగిస్తాయి. ఇది అత్యంత శుద్ధి చేయబడిన స్వచ్ఛమైన కిరోసిన్. విమానాలు చాలా ఎత్తులో ప్రయాణిస్తున్నప్పుడు ఉష్ణోగ్రతలు -40ీజ కంటే తక్కువకు పడిపోతాయి. అటువంటి స్థితిలో ఇంధనం గడ్డకట్టకుండా ఉండటానికి ప్రత్యేక రసాయనాలను ఇందులో కలుపుతారు. చిన్న పిస్టన్ ఇంజిన్ విమానాలు మాత్రం ఏవ్‌గాస్ అనే పెట్రోల్ లాంటి ఇంధనాన్ని వాడుతాయి.

**గంటకు ఎన్ని వేల లీటర్ల ఖర్చు..?**

ఒక పెద్ద విమానం గాలిలో ఎగురుతున్నప్పుడు గంటకు 5,000 నుండి 12,000 లీటర్ల ఇంధనాన్ని ఖర్చు చేస్తుంది. అంటే సెకన్ల వ్యవధిలోనే లీటర్ల కొద్దీ ఇంధనం కాలిపోతుంది. అందుకే విమానయాన సంస్థలకు ఇంధన ఖర్చే అతిపెద్ద భారం.

**భవిష్యత్తులో విమాన ప్రయాణం భారం కానుందా?**

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న యుద్ధ వాతావరణం, ముఖ్యంగా ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతల వల్ల చమురు సరఫరాకు అంతరాయం కలిగే అవకాశం ఉంది. దీనివల్ల జెట్ ఇంధనం ధరలు భారీగా పెరిగే ప్రమాదం ఉంది. దీనికి ప్రత్యామ్నాయంగా విమానయాన సంస్థలు మొక్కలు లేదా వ్యర్థాల నుండి తయారు చేసే సుస్థిర విమానయాన ఇంధనం (ూాఖీ) వైపు మొగ్గు చూపుతున్నాయి. అయితే ఇది ప్రస్తుతం చాలా ఖరీదైనది కావడంతో భవిష్యత్తులో విమాన టికెట్ల ధరలు సామాన్యులకు మరింత భారమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.

# డొనాల్డ్ ట్రంప్ ఒక్క వార్నింగ్‌తో కుప్పకూలిన భారత మార్కెట్లు! అసలు ఏం జరిగిందంటే?




భారత స్టాక్ మార్కెట్ చరిత్రలో గురువారం ఒక బ్లాక్ డేగా మిగిలిపోయింది. కొత్త ఆర్థిక సంవత్సరం ఉత్సాహంగా ప్రారంభమవుతుందని భావించిన ఇన్వెస్టర్లకు మార్కెట్ కోలుకోలేని షాక్ ఇచ్చింది. ట్రేడింగ్ ప్రారంభమైన కొద్ది సేపటికే మార్కెట్లు భారీ పతనాన్ని మూటగట్టుకున్నాయి. కేవలం 5 సెకన్ల వ్యవధిలోనే ఇన్వెస్టర్ల సంపద దాదాపు 9 లక్షల కోట్ల రూపాయల మేర ఆవిరైపోవడం గమనార్హం. దీనికి ప్రధాన కారణం అంతర్జాతీయంగా తలెత్తిన భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలేనని విశ్లేషకులు చెబుతున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై చేసిన దూకుడు వ్యాఖ్యలు ప్రపంచ మార్కెట్లను వణికించాయి. ఈ ప్రభావం భారతీయ స్టాక్ మార్కెట్ సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీలపై తీవ్రంగా పడింది. ఉదయం లాభాలతో ప్రారంభమైన గిఫ్ట్ నిఫ్టీ ఒక్కసారిగా 300 పాయింట్లకు పైగా పడిపోవడం ఇన్వెస్టర్లలో భయాందోళనలను పెంచింది. అసలు మార్కెట్ ఎందుకు పడిపోయింది? క్రూడాయిల్ ధరలు ఎలా మారుతున్నాయి ఇన్వెస్టర్లు ఇప్పుడు ఏం చేయాలి? వంటి పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం.

**డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికతో మారిన సీన్..**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై కఠిన వైఖరిని అవలంబిస్తూ చేసిన ప్రకటన మార్కెట్లను కుదిపేసింది. "ఇరాన్‌పై దాడులు కొనసాగుతాయి, అవసరమైతే ఇంధన రంగాన్ని కూడా లక్ష్యంగా చేసుకుంటాం" అని ట్రంప్ హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలతో ఆసియా మార్కెట్లు తమ గరిష్ట స్థాయిల నుండి ఒక్కసారిగా పడిపోయాయి. మధ్యప్రాచ్యంలో యుద్ధ మేఘాలు కమ్ముకోవడంతో గ్లోబల్ ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను వెనక్కి తీసుకునేందుకు మొగ్గు చూపుతున్నారు.

**సెగ పెడుతున్న ముడి చమురు ధరలు**

మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు పెరగడంతో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు (జతీబంవ ాఱశ్రీ) ధరలు అకస్మాత్తుగా 4 శాతానికి పైగా పెరిగాయి. గతంలో 100 డాలర్ల లోపు ఉన్న బ్రెంట్ క్రూడ్ ధర ఇప్పుడు బ్యారెల్‌కు 106 డాలర్లకు చేరుకుంది. ముడి చమురు ధరలు పెరగడం భారతదేశం వంటి దిగుమతి చేసుకునే దేశాలకు పెద్ద దెబ్బ. దీనివల్ల ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం ఉండటంతో రూపాయి విలువపై కూడా ఒత్తిడి పెరిగింది. డాలర్ సూచీ 100 మార్కుకు సమీపంలో ఉండటం భారత కరెన్సీకి ఆందోళన కలిగించే అంశం.

**ఆటో రంగం నుంచి సానుకూల సంకేతాలు**

మార్కెట్ ఇంత అస్థిరంగా ఉన్నప్పటికీ, ఆటోమొబైల్ రంగం మాత్రం కొంత ఆశాజనకమైన పనితీరును కనబరిచింది. మార్చి నెల సేల్స్ డేటాలో హీరో మోటోకార్ప్ అమ్మకాలు 9 శాతం పెరిగి 6 లక్షల యూనిట్లకు చేరగా, ఎగుమతులు ఏకంగా 15 శాతం వృద్ధి చెందాయి. అలాగే టీవీఎస్ మోటార్స్ 25 శాతం వృద్ధిని నమోదు చేసింది. అయితే, మార్కెట్ మొత్తం పతనంలో ఈ సానుకూలత కొట్టుకుపోయింది.

**ఇన్వెస్టర్లు ఏం చేయాలి?**

ప్రస్తుత పరిస్థితులపై జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ నిపుణుడు వినోద్ నాయర్ స్పందిస్తూ.. మార్కెట్ అనిశ్చితిగా ఉందని హెచ్చరించారు. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల వల్ల మార్కెట్ ఎప్పుడైనా దిశ మార్చుకోవచ్చు. ఈ సమయంలో అనవసరమైన రిస్క్ తీసుకోవద్దని, ప్రపంచ పరిణామాలను నిశితంగా గమనిస్తూ తదుపరి అడుగులు వేయాలని సూచించారు. ముఖ్యంగా రియల్ ఎస్టేట్, బ్యాంకింగ్ స్టాక్స్‌లో కదలికలు ఉన్నప్పటికీ, భారీ పెట్టుబడులు పెట్టేముందు నిపుణుల సలహా తీసుకోవడం అవసరమని పేర్కొన్నారు. ఇది కేవలం సమాచారం మాత్రమే. సంస్థ దీనికి బాధ్యత వహించదు. మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. స్టాక్ మార్కెట్ మరియు ఆర్థిక పరమైన విషయాలలో ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు తప్పనిసరిగా సర్టిఫైడ్ ఆర్థిక నిపుణులను సంప్రదించాలి.

# ఫోన్‌పే వాడుతున్నారా..? బీఅలర్ట్.. ఇలాంటోడు షాపునకు వచ్చాడో గల్లాపెట్టి గల్లంతే..

ఫేక్ ఫోన్‌పే ట్రాన్సాక్షన్‌తో దుకాణదారుని మోసం చేసిన ఘటన సంచలంగా మారింది. సాధారణ కస్టమర్‌లా వచ్చి, మొబైల్ స్క్రీన్‌లో పేమెంట్ అయ్యిందని చూపించిన కేటుగాడు వేల రూపాయల సరుకుతో పరారైన ఘటన కృష్ణాజిల్లా కంకిపాడులో వెలుగుచూసింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఫేక్ ఫోన్‌పే ట్రాన్సాక్షన్‌తో దుకాణదారుని మోసం చేసిన ఘటన సంచలంగా మారింది. సాధారణ కస్టమర్‌లా వచ్చి, మొబైల్ స్క్రీన్‌లో పేమెంట్ అయ్యిందని చూపించిన కేటుగాడు వేల రూపాయల సరుకుతో పరారైన ఘటన కృష్ణాజిల్లా కంకిపాడులో వెలుగుచూసింది. కంకిపాడు రైతుబజార్ సమీపంలోని అమీర్ కిరాణా షాప్‌లో ఈ మోసం చోటుచేసుకుంది. బుధవారం రాత్రి సమయంలో బైక్‌పై వచ్చిన ఓ కేటుగాడు. ప్రీమియం క్వాలిటీ బియ్యం బస్తాలు కావాలని యజమానిని అడిగాడు. మొదట సాధారణ కస్టమర్‌లా ప్రవర్తిస్తూ ధరలపై బేరసారాలు జరిపి, యజమానిలో నమ్మకం కలిగించాడు. మార్కెట్ రేట్లపై అవగాహన ఉన్నట్టుగా మాట్లాడడంతో ఎలాంటి అనుమానం రాలేదు. కొంతసేపటి చర్చల తర్వాత మూడు బియ్యం బస్తాలను కొనుగోలు చేయడానికి ఒప్పందం కుదిరింది. అనంతరం డబ్బులు ఫోన్‌పే ద్వారా చెల్లిస్తానని చెప్పిన ఆ కేటుగాడు.. యజమాని మొబైల్ నెంబర్ తీసుకుని కొద్ది క్షణాల్లోనే ట్రాన్సాక్షన్ పూర్తయిందని చూపిస్తూ తన మొబైల్‌లో ఒక స్క్రీన్ ప్రదర్శించాడు. పేమెంట్ సక్సెస్ అని కనిపించిన ఆ స్క్రీన్‌ను నిజమని నమ్మిన యజమాని ఎలాంటి ధృవీకరణ చేయకుండా సరుకును అప్పగించాడు. అయితే సరుకును ఇచ్చిన కొద్దిసేపటికే యజమాని తన బ్యాంక్ అకౌంట్ చెక్ చేయగా.. డబ్బులు జమ కాలేదని తెలిసి షాక్‌కు గురయ్యాడు. అప్పటికే ఆ యువకుడు సరుకుతో అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ ఘటనలో సుమారు పదివేల రూపాయలకు పైగా నష్టం జరిగినట్లు తెలుస్తోంది. దుకాణంలో అమర్చిన సీసీ కెమెరాల్లో కేటుగాడి కదలికలు స్పష్టంగా రికార్డ్ అయ్యాయి. దుకాణంలోకి రావడం నుంచి బియ్యం బస్తాలను తీసుకెళ్లే వరకు ప్రతి కదలిక కూడా ఫుటేజ్‌లో కనిపిస్తోంది. ముఖ్యంగా మొబైల్ స్క్రీన్ చూపించిన తీరు, అతని ప్రవర్తనను పరిశీలించినప్పుడు ఇది ముందుగానే పక్కా ప్రణాళికతో చేసిన మోసమని అనిపిస్తోంది. బాధిత దుకాణ యజమాని పోలీసులను ఆశ్రయించగా, కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వీటి విలువ రూ. 10వేలు ఉంటుందని పోలీసులు తెలిపారు.




**వీడియో చూడండి..**

సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితుడిని గుర్తించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఇదే తరహాలో మరికొన్ని ప్రాంతాల్లో కూడా మోసాలు జరిగాయా అన్న కోణంలో విచారణ సాగుతోంది. రోజంతా కష్టపడి సంపాదించే చిన్న వ్యాపారులకు ఇలాంటి మోసాలు గట్టి దెబ్బగా మారుతున్నాయి. కేవలం ఒక స్క్రీన్‌ను నమ్మడం వల్లనే భారీ నష్టాలు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంది. పేమెంట్ చేశానన్నాడు.. స్క్రీన్ చూపించాడు.. నమ్మి సరుకు ఇచ్చాం.. అంటూ బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. డిజిటల్ పేమెంట్స్ విస్తరిస్తున్న నేపథ్యంలో వ్యాపారులు మరింత అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. కేవలం స్క్రీన్‌షాట్‌లు లేదా మెసేజ్‌లను నమ్మకుండా, డబ్బులు నిజంగా బ్యాంక్ ఖాతాలో జమ అయ్యాయో లేదో నిర్ధారించుకోవాలని హెచ్చరిస్తున్నారు.

# రాకా టైటిల్ బ్యాక్ స్టోరీ.. బన్నీ, అట్లీ ప్లాన్ అదుర్స్!




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుట్టిన రోజు సందర్భంగా విడుదల చేసిన -రాకా- టైటిల్, బన్నీ ఫస్ట్ లుక్ పోస్టర్ అందరిని షాక్‌కు గురి చేసింది. అట్లీ దర్శకత్వంలో అల్లు అర్జున్ ఓ భారీ పాన్ వరల్డ్ మూవీకి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ అత్యంత భారీ స్థాయిలో ఈ మూవీని నిర్మిస్తున్నారు. హాలీవుడ్ సినిమాలకు ఏ మాత్రం తీసిపోని స్థాయిలో దీన్ని తెరకెక్కిస్తున్నారు. హాలీవుడ్ సినిమలకు వీఎఫ్ ఎక్స్ అందించిన పలు సంస్థలు దీనికి వర్క్ చేస్తున్నాయి. అనౌన్స్ మెంట్ వీడియోలోనే ఈ మూవీని హాలీవుడ్ సూపర్ హీరో సినిమాలకు ధీటుగా నిర్మించబోతున్నామని, వీఎఫ్ ఎక్స్ స్టూడియోలని విజిట్ చేసిన వీడియోలని రిలీజ్ చేసిన అట్లీ, బన్నీ ఈ మూవీ కోసం భారీ ప్లాన్‌నే రెడీ చేసినట్టుగా ఫస్ట్‌లుక్ పోస్టర్, టైటిల్‌తో స్పష్టమవుతోంది. బన్నీ పుట్టిన రోజు సందర్భంగా టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్‌ని విడుదల చేసి షాక్ ఇచ్చారు. బన్నీ ఇంతకు ముందు ఎప్పుడూ కనిపించని, అసలే ట్రై చేస్తాడని కూడా ఊహించి గుండు గెటప్‌లో ఓల్ఫ్ హ్యాండ్‌తో కనిపించడంతో ఫ్యాన్స్, సినీ లవర్స్ ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. దీంతో ఫస్ట్ లుక్ టైటిల్ పోస్టర్ క్షణాల్లో నెట్టింట వైరల్‌గా మారి ట్రెండ్ అవుతూ టైటిల్, ఫస్ట్ లుక్‌లపై ఆసక్తికరమైన చర్చకు తెరలేపింది. రాకా టైటిల్ బ్యాక్ స్టోరీ ఏంటీ? ఫస్ట్ లుక్ వెనకున్న ఆసక్తికరమైన కథేంటీ? ఇంతకీ -రాకా- అంటే అర్థమేంటీ? అని నెటిజన్‌లు, అభిమానులు నెట్టింట సెర్చ్ చేయడం మొదలుపెట్టారు. పోస్టర్‌కు -ఇది ఆరంభం మాత్రమే- అని జోడించడంతో అందరిలోనూ మరింత ఆసక్తి పెరిగింది. దీంతో -రాకా- టైటిల్, బన్నీ ఫస్ట్‌లుక్ వెనకున్న ఆసక్తికరమైన స్టోరీ ఏంటని, రాకా టైటిల్‌కున్న అర్థమేంటని వెతుకుతున్నారు. ఇంటర్నెట్‌లో దీని గురించి తెలుసుకోవాలని సెర్చ్ చేస్తున్నారు. అయితే ఈ వెతుకులాటలో ఒక్కొక్కరు ఒక్కో విధంగా స్పందిస్తూ తమకు నచ్చిన థియరీని వైరల్ చేసేస్తున్నారు. తెలుగు, సంస్కృతంలో -రాకా- అంటే పున్నమి చంద్రుడు..పౌర్ణమి అని అర్థం. అంటే ఒక విధంగా చెప్పాలంటే ట్విలైట్ అని అర్థం. అంతే కాకుండా ప్రత్యేకంగా పౌర్ణమి రోజుకు ఆదిదేవతగా సూచిస్తుంది. పురాణ గ్రంథాలతో రాకాదేవి పౌర్ణమికి ఆదిదేవత. రామాయణానికి కూడా దగ్గరి సంబంధం ఉంది. రాకా విశ్వరవ మహర్షి భార్యలలో ఒకరిగా పేర్కొనబడింది. రాకా శక్తికి ప్రతీక... విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం -రాకా- అంటే పౌర్ణమి యోధుడు అని అర్థం. అంతే కాకుండా పౌర్ణమి రాత్రులలో శక్తివంతమైన మృగం అని అర్థం. ఫస్ట్ లుక్‌లో తోడేలు చేయి కనిపించడంతో శక్తివంతమైన, అతిబలమైన మృగం అని అర్థంగా చెబుతున్నారు. అంతే కాకుండా కొన్ని సందర్భాలలో -రాకా- అనే పదానికి క్రూరమైన వ్యక్తిగా అభివర్ణిస్తారట. ఫస్ట్‌లుక్‌ని బట్టి సినిమాలో బన్నీ క్యారెక్టర్ అత్యంత క్రూరంగా, భయంకరంగా ఉంటుందని తెలుస్తోంది. ఞాశ్రీంశీ =ఖుఱ - బాబి, చిరు మరో సారి మ్యాజిక్ చేయడం పక్కా? ది ట్విలైట్ సాగా: ఎక్లిప్స్... హాలీవుడ్ మూవీ ట్విలైట్ ఎక్లిప్స్‌లో హీరో, విలన్ పౌర్ణమి వేళ తోడేళ్లుగా మారి భీకర యుద్ధం చేస్తుంటారు. తమకు నచ్చిన వారిని కాపాడే క్రమంలో తోడేళ్లుగా మారుతుంటారు. బన్నీ -రాకా- ఫస్ట్ లుక్ చూస్తుంటే ఆ సినిమాని గుర్తు చేస్తోందనే కామెంట్‌లు కూడా వనిపిస్తున్నాయి. హాలీవుడ్‌లో సిరీస్‌లుగా రూపొందిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టడమే కాకుండా ఇందులో నటించిన క్రిస్టన్ స్టీవర్ట్, రాబర్ట్ పాటిన్సన్, టైలర్ లౌంటర్‌లకు మంచి పాపులారిటీని తెచ్చి పెట్టింది. భేడియా ఛాయలు... వరుణ్ ధావన్ హీరోగా నటించిన కామెడీ హారర్ ఫాంటసీ మూవీ -భేడియా-. ఇందులో వరుణ్ ధావన్ తోడేలుగా మారి భీభత్సం సృష్టించడం తెలిసిందే. -రాకా- ఫస్ట్ లుక్‌ని చూసిన వారంతా వరుణ్ ధావన్ -భేడియా- తరహాలో బన్నీ ఫాంటసీ థ్రిల్లర్ మూవీ చేస్తున్నాడా? అనే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా బన్నీ ఫస్ట్ లుక్ చాలా ప్రశ్నలని లేవెనెత్తుతోందని, అట్లీ బన్నీతో కలిసి ఏదో గట్టిగానే ప్లాన్ చేస్తున్నాడని మరి కొంత మంది అంటున్నారు. ఇదిలా ఉంటే ఇందులో బన్నీ ద్విపాత్రాభినయం చేస్తున్నాడని, అందులో ఒక క్యారెక్ట్ లుక్ ఇదని, ఇది విలన్ రోల్ అని, హీరో లుక్ త్వరలో రిలీజ్ చేస్తారని వార్తలు వినిపిస్తున్నాయి. ఇలా -రాకా- టైటిల్, ఫస్ట్ లుక్‌పై భిన్నమైన కథనాలు, విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఇవన్నింటిలో ఏది నిజం అన్నది తెలియాలంటే మేకర్స్ క్లారిటీ ఇవ్వాల్సిందే.





# టాప్ లేపుతున్న 'చిరుత' పిల్ల.. నేహా శర్మ గ్లామర్ విందు!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సరసన -చిరుత- చిత్రంతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి తెలుగు ప్రేక్షకుల మనసు దోచుకున్న భామ నేహా శర్మ. ప్రస్తుతం ఈ -చిరుత- పిల్ల సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. తాజాగా ప్రసిద్ధ ఫ్యాషన్ మ్యాగజైన్ -గ్రాజియా- కవర్ పేజీ కోసం శర్మా గాళ్ చేసిన ఫోటోషూట్ నెట్టింట మంటలు పుట్టిస్తోంది. బ్లాక్ థీమ్డ్ డిజైనర్ డ్రెస్సులో నేహా తన అందచందాలను ఆరబోస్తూ ఇంటర్నెట్ షేక్ చేస్తోంది. ఈ కవ్విస్తున్న తీరు చూస్తుంటే శర్మ గాళ్ గ్లామర్ డోస్ గతంలో కంటే ఇప్పుడు పీక్స్‌కు చేరుకుందని అర్థమవుతోంది. ఞాశ్రీంశీ =ఖుఱ - సమంత ఒక్కరోజు కూడా వదిలి ఉండలేదట! ఞాఎజవతీఱంవఎవత్ నేహా శర్మ తన సోషల్ మీడియా ఖాతాల్లో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటూ అభిమానులకు టచ్‌లో ఉంటుంది. అయితే ఇటీవలి కాలంలో వరుస ఫోటోషూట్లతో విపరీతంగా చెలరేగిపోతోంది. ముఖ్యంగా బ్యాక్‌లెస్ ఫోటోలు, చిట్టి పొట్టి నిక్కర్లు, బికినీ వీడియోలతో కుర్రకారుకు నిద్ర లేకుండా చేస్తోంది. గ్రాజియా కవర్ పేజీపై ఆమె కనబరిచిన ముగ్ధమనోహర రూపం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ ఫోటోషూట్‌లో నేహా ఎంతో ఆత్మవిశ్వాసంతో, మునుపెన్నడూ లేని విధంగా తన బోల్డ్ లుక్స్‌తో కట్టిపడేస్తోంది. తాజా గ్రాజియా ఫోటోషూట్ కోసం నేహా శర్మ ఎంచుకున్న బ్లాక్ అవుట్‌ఫిట్ ఆమె అందాన్ని మరింత రెట్టింపు చేసింది. మేకప్ ఆర్టిస్ట్ ప్రియాంక చౌరాసియా.. హెయిర్ స్టైలిస్ట్ కింబర్లీ చు ఆమెను దేవకన్యలా తీర్చిదిద్దగా.. ఫోటోగ్రాఫర్ ఇషాన్ జాకా తన కెమెరాలో ఆ అందాలను అద్భుతంగా బంధించారు. ఈ ఫోటోలు చూసిన నెటిజన్లు నేహా శర్మ అసలు అదుపు తప్పింది! అంటూ క్రేజీ కామెంట్లతో సోషల్ మీడియాను హోరెత్తిస్తున్నారు. చిరుత బ్యూటీ అందం -అభినయం రెండూ ఈ ఫోటోషూట్‌లో స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇక నేహా శర్మ కెరీర్ విషయానికి వస్తే.. 2026లో కొన్ని ముఖ్యమైన ప్రాజెక్టులతో బిజీగా ఉంది. ఇప్పటికే డిజిటల్ ప్లాట్‌ఫామ్స్‌పై ఇల్లీగల్, 36 డేస్ వంటి వెబ్ సిరీస్‌లతో తన సత్తా చాటిన నేహా.. 2026లో మరిన్ని భారీ ప్రాజెక్టులతో అలరించే వీలుందని తెలుస్తోంది. ముఖ్యంగా పంజాబీలో జస్సీ గిల్‌తో కలిసి సంజోగ్ అనే చిత్రంలో నటిస్తోంది. హిందీలో కూడా కొన్ని ప్రతిష్టాత్మక చిత్రాలతో పాటు.. ఓటీటీలో మరిన్ని క్రైమ్ థ్రిల్లర్ వెబ్ సిరీస్‌లు చేయడానికి సిద్ధమవుతోంది. సినిమాలతో పాటు వెబ్ సిరీస్‌లలో కూడా తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకోవాలని నేహా భావిస్తోంది. వైవిధ్యమైన పాత్రలు చేస్తూనే.. గ్లామర్ పరంగా తన ఫ్యాన్ బేస్‌ను మరింత పెంచుకుంటోంది. ఏది ఏమైనా తన గ్లామరస్ పోస్టులు, అద్భుతమైన నటనతో నేహా శర్మ 2026లో కూడా ట్రెండింగ్ సెలబ్రిటీగా కొనసాగుతుందనడంలో సందేహం లేదు.

# 'ఫౌజీ' వేగం పెంచిన టీమ్.. ఒకేసారి రెండు షూటింగ్స్

రెబల్ స్టార్ ప్రభాస్ ఫ్యాన్స్‌కు బ్యాక్ టు బ్యాక్ ట్రీట్ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారు. హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'ఫౌజీ' షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. 2026 ఆగస్టులో సినిమాను విడుదల చేయాలనే పట్టుదలతో ఉన్న చిత్ర యూనిట్, పని భారాన్ని తగ్గించుకోవడానికి ఏకంగా రెండు యూనిట్లతో షూటింగ్ నిర్వహిస్తోంది. ఒకవైపు ఎమోషనల్ సీన్లు, మరోవైపు భారీ యాక్షన్ ఎపిసోడ్స్ చిత్రీకరిస్తూ మేకర్స్ అందరినీ సర్ప్రైజ్ చేస్తున్నారు. ఆ విశేషాలు చూద్దాం.. డబుల్ స్పీడ్‌లో షూటింగ్ హంగామా: 'ఫౌజీ' సినిమాను అనుకున్న సమయానికి అంటే 2026 ఆగస్టు నాటికి థియేటర్లలోకి తీసుకురావాలని చిత్రబృందం శతవిధాలా ప్రయత్నిస్తోంది. ఇందుకోసం దర్శకుడు హను రాఘవపూడి ఒక మాస్టర్ ప్లాన్ వేశారు. సెకండ్ యూనిట్‌ను కూడా రంగంలోకి దించి ఒకేసారి రెండు పనులు పూర్తి చేస్తున్నారు. ఒక యూనిట్‌లో ప్రధాన తారాగణంపై హను కీలకమైన సన్నివేశాలను తెరకెక్కిస్తుంటే, మరో యూనిట్ ఆధ్వర్యంలో భారీ యాక్షన్ ఎపిసోడ్స్‌ను షూట్ చేస్తున్నారు. ఇలా సమాంతరంగా షూటింగ్ జరపడం వల్ల సమయం ఆదా అవ్వడమే కాకుండా, అవుట్‌పుట్ కూడా క్వాలిటీగా వస్తుందని టీమ్ భావిస్తోంది. పీరియాడిక్ డ్రామాలో భారీ తారాగణం: ఈ సినిమా 1940ల కాలం నాటి పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది. 'సీతా రామం' వంటి క్లాసిక్ హిట్ తర్వాత హను రాఘవపూడి చేస్తున్న సినిమా కావడంతో అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ మూవీతో ఇమాన్వీ ఇస్మాయిల్ అనే పాపులర్ కొరియోగ్రాఫర్‌ను హీరోయిన్‌గా టాలీవుడ్‌కి పరిచయం చేస్తున్నారు. అలాగే బాలీవుడ్ దిగ్గజ నటులు మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్ వంటి వారు కీలక పాత్రల్లో నటిస్తుండటం సినిమాకు మరింత వెయిట్ ఇచ్చింది. ఇక ప్రభాస్ మునుపెన్నడూ లేని విధంగా ఒక పవర్‌ఫుల్ అండ్ ఎమోషనల్ పాత్రలో కనిపించ్‌బోతున్నారు. సెంటిమెంట్ కాంబో.. మ్యూజికల్ మ్యాజిక్: గతంలో హను రాఘవపూడికి 'సీతా రామం' వంటి మ్యూజికల్ హిట్ అందించిన విశాల్ చంద్రశేఖర్ ఈ సినిమాకు కూడా సంగీతం అందిస్తున్నారు. వీరిద్దరి కాంబినేషన్ అనగానే ఇప్పటికే ఆడియన్స్‌లో మంచి క్రేజ్ ఉంది. ఇక 1940ల బ్యాక్‌డ్రాప్ కావడంతో ఆ కాలం నాటి ఫీల్‌ను తీసుకురావడానికి విశాల్ అద్భుతమైన ట్యూన్స్ రెడీ చేస్తున్నట్లు సమాచారం. 'రాజా సాబ్' సినిమాతో సంక్రాంతికి సందడి చేయనున్న ప్రభాస్, అదే ఏడాది ఆగస్టులో 'ఫౌజీ'తో బాక్సాఫీస్ వద్ద రికార్డులు తిరగరాయడం ఖాయమని ఫ్యాన్స్ నమ్మకంగా ఉన్నారు. ప్రభాస్ ఫ్యాన్స్‌కు పూనకాలే: ప్రస్తుతం షూటింగ్ ముగింపు దశకు చేరుకోవడంతో సినిమా ప్రమోషన్స్ మరియు ఇతర పనులపై టీమ్ దృష్టి సారించింది. భారీ బడ్జెట్‌తో, ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మిస్తున్న ఈ పీరియాడిక్ డ్రామా ప్రభాస్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచిపోతుందని తెలుస్తోంది. ఇక ఒకేసారి రెండు యూనిట్లు పని చేస్తున్నాయంటేనే సినిమా రేంజ్ ఏంటో అర్థం చేసుకోవచ్చు.




# ఆయిషా శర్మ గ్లామర్ డోస్.. కుర్రాళ్లకు ఫుల్ ట్రీట్!

బాలీవుడ్ భామ నేహా శర్మ సోదరిగా పరిచయమైన అయిషా శర్మ, ఇప్పుడు తనకంటూ ఒక ప్రత్యేక ఇమేజ్‌ను సొంతం చేసుకుంది. కేవలం మ్యూజిక్ వీడియోలకే పరిమితం కాకుండా, సోషల్ మీడియాలో తన గ్లామర్ పవర్ చూపిస్తూ ఫాలోయింగ్‌ను విపరీతంగా పెంచుకుంటోంది. తాజాగా వెకేషన్‌లో ఆమె దిగిన హాట్ ఫోటోలు నెట్టింట సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాయి. వేసవి తాపాన్ని మరింత పెంచేలా ఆయిషా చేసిన ఈ గ్లామర్ షో ఇప్పుడు కుర్రాళ్లకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది.వెకేషన్ ఫోటోలతో సెగలు పుట్టిస్తోంది: ఆయిషా శర్మ సోషల్ మీడియాలో ఎంత యాక్టివ్‌గా ఉంటుందో మనందరికీ తెలిసిందే. తాజాగా ఆమె తన వెకేషన్ నుంచి కొన్ని ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. ఈ ఫోటోల్లో ఆయిషా మోనోకినీ ధరించి తన అందాలను ఆరబోస్తూ కనిపించింది. సముద్రపు ఒడ్డున ప్రకృతిని ఆస్వాదిస్తూనే, తన హాట్ లుక్స్‌తో ఇంటర్నెట్‌లో సెగలు పుట్టిస్తోంది. ఈ వేసవి కాలంలో ఆమె షేర్ చేసిన ఈ ఫోటోలు చూస్తుంటే కుర్రాళ్లకు చెమటలు పట్టడం ఖాయం అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో పెరిగిన క్రేజ్: కెరీర్ ప్రారంభంలో నేహా శర్మ సోదరిగానే అందరికీ తెలిసినా, ఇప్పుడు ఆయిషా తనకంటూ ఒక సొంత ఫ్యాన్ బేస్‌ను క్రియేట్ చేసుకుంది. సినిమాల్లో అవకాశాల కోసం ప్రయత్నిస్తూనే, నిత్యం ఫిట్‌నెస్ మరియు గ్లామర్ ఫోటోషూట్‌లతో వార్తల్లో నిలుస్తోంది. ఆయిషాకు ఫిట్‌నెస్ అంటే చాలా ప్రాణం, అందుకే ఆమె బాడీ ఎప్పుడూ పర్‌ఫెక్ట్ షేప్‌లో ఉంటుంది.







ఆ పర్‌ఫెక్ట్ ఫిగర్‌తో ఆమె చేసే గ్లామర్ అటాక్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. మ్యూజిక్ వీడియోల నుంచి సినిమాల వరకు: ఆయిషా శర్మ కేవలం ఫోటోలకే పరిమితం కాకుండా పలు మ్యూజిక్ వీడియోల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. అలాగే కొన్ని బాలీవుడ్ చిత్రాల్లో కూడా మెరిసింది. సినిమాల పరంగా బిజీగా ఉంటూనే, తన ఫాలోవర్లను అలరించడంలో ఎప్పుడూ ముందుంటుంది. ఇక ఆయిషా స్టైల్ మరియు ఆమె డ్రెస్సింగ్ సెన్స్ చాలా డిఫరెంట్‌గా ఉంటాయి. అందుకే ఆమె ఏ ఫోటో పెట్టినా అది క్షణాల్లో వైరల్ అయిపోతుంది. తాజాగా షేర్ చేసిన మోనోకినీ ఫోటోలు కూడా అదే రేంజ్‌లో దూసుకుపోతున్నాయి. ఫ్యాన్స్ కు ఫుల్ విందు: ఆయిషా శర్మ షేర్ చేసిన ఈ లేటెస్ట్ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. గ్లామర్ డోస్ పెంచి కుర్రాళ్లకు ఫుల్ ట్రీట్ ఇచ్చిందని చెప్పవచ్చు. భవిష్యత్తులో మరిన్ని క్రేజీ ప్రాజెక్టులతో ఆమె వెండితెరపై మెరవాలని అభిమానులు కోరుకుంటున్నారు. గ్లామర్ మరియు టాలెంట్ ఉన్న ఈ బ్యూటీకి ఏదైనా పెద్ద హిట్ తగిలితే స్టార్ హీరోయిన్ అవ్వడం ఖాయం. అప్పటి వరకు ఆయిషా ఇచ్చే ఈ గ్లామర్ ట్రీట్‌ను ఎంజాయ్ చేయాల్సిందే!

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com